ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 244 పేజీలు : 10+4 వెల : 6.50

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు 7లో

తెలంగాణలో జనసేన 32 చోట్ల బరిలోకి!

## నేడు ఇందూరులో ప్రధాని మోడీ జనగర్జన సభ

### ఏర్పాట్లు పూర్తిచేసిన బిజెపి నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి తెలంగాణలో మరోసారి పర్యటించనున్నారు. నిజామాబాద్ పట్టణంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో ఇందూరు జన గర్జన సభ జరగనుంది. ఈ సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను బిజెపి నేతలు చేపట్టారు. మంగళవారం జరిగే మధ్యాహ్నా 1గంటలకు సభ జరగనుంది. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన సభ జరగనుంది.

ఈ సభకు ఎంపి డా.లక్ష్మణ్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌తో పాటు బిజెపికి సంబందించిన ముఖ్యనేతలు పాల్గొంటారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం ఇప్పటికే లక్షల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గిరిజన విద్యార్థులకు ములుగులో గిరిజన యూనివర్సిటీని ప్రజాగర్జన సభలో నప్రకటించారన్నారు. అదేవిధంగ పసుపుబోర్డు ఏర్పాటుతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బిజెపి నేతలు ఎన్ని అవాకులు, చవాకులు చేసినా ప్రజలు నమ్మరని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా కార్యక్రమాలు ఉంటాయన్నారు. మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఉటాయని ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. ఇందూరులో భారీ ఎత్తున బహిరంగ సభ ఉంటుందన్నారు.


గాంధీ జయంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్ముని సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# ఉద్యోగులకు పిఆర్‌సి

## చైర్మన్‌గా ఎన్ శివశంకర్

### మధ్యంతర భృతి ప్రకటించిన సర్కార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబర్2:** తెలంగాణలోని ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురును వినిపించింది. ఉద్యోగులకు పేస్కేల్ చెల్లింపు కోసం పే రివిజన్ కమిటీ(పీఆర్సీ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈమేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు కమిటీ చైర్మన్‌గా ఎన్.శివశంకర్(రిటైర్డ్ ఐఎఎస్),సభ్యుడిగా బి.రామయ్య(రిటైర్డ్ ఐఎఎస్) సిఎం కెసిఆర్ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ఆరు నెల్లలోపు నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఉత్తర్వుల్లో సూచించింది. పిఆర్సీకి బాధ్యతలు నిర్వర్తించేందుకు కావాల్సి న నిదులను,సిబ్బందిని సమకూర్చాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పే రివిజన్ కమిటీని ఏర్పాటు చేయ డం, ఐదు శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం శుభ పరిణామమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు పిఆర్సీ నియమించిన సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో హామీ మేరకు మూడో పిఆర్సీ నియమించారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి నిరూపించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పే రివిజన్ కమిటీని(పీఆర్సీ) నియమించాలని నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు టిఎన్జీవోస్ కేంద్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మామిళ్ల రాజేందర్, మారం ≫2

# అవును, కుటుంబ పాలనే



సూర్యాపేటలో సోమవారం జరిగిన సభలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్. సభకు హాజరైన జనం

### తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు కెసిఆర్ కుటుంబమే
### మాది గాంధీ వారసత్వం
### ఓర్వలేక, పిచ్చి మాటలాడుతున్న కాంగ్రెస్, బిజెపిలు
### తెలంగాణను దేశంలో నం.1 చేసిన కెసిఆర్
### సూర్యాపేట సభలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త సూర్యాపేట:** రాష్ట్రంలో జరగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బిజెపిలు ఓర్వలేకపోతున్నారు. నోరుపారేసుకుంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. ఆర దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ దేశానికి ఏమి చేసిందో గుర్తుకు తెచ్చుకోవాలి. పదేండ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి చేసిన అభివృద్ధి ఏమి లేదు. ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్దకాలంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఈర్ష్యపడుతున్నాయి. స్థాయిని మరిచిపోయి అవాక్కులు, చవాక్కులు పేలుతున్నారు. యుద్ధమే నేరుగా చేయాలనే కాని డొంక తిరుగుడు మాటలు మాట్లాడవద్దని రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని స్వాగతించాలని రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల ఆవరణలో సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పదేండ్లలో సూర్యాపేటను అభివృద్ధిలో అగ్రగామిగా ≫2

## అమిత్ షాతో కిషన్‌రెడ్డి అత్యవసర భేటీ

### బిజెపి టిక్కెట్లపై కసరత్తు

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి అత్యవసర భేటి అయ్యారు. సోమవారం ఉదయమే అత్యవసరంగా ఢిల్లీకి వెళ్లిన కిషన్‌రెడ్డి అమిత్ షాతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. బిజెపి అభ్యర్థుల కసరత్తు కోసమే ఢిల్లీ వెళ్లినట్లు తెలిసింది. అయితే ముఖ్యనేతల అభ్యర్థిత్వాన్ని బిజెపి జాతీయ నాయకత్వం ఖరారు చేయనున్నట్లు సమాచారం. ఢిల్లీలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదిన అమిత్ షా తెలంగాణ వస్తున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. అక్టోబరు 5,6వ తేదీల్లో రాష్ట్ర స్థాయి సమావేశాలు జరుగుతాయన్నారు. ఈసమావేశాల్లో జెపి నడ్డా రాబోయే ఎన్నికల కోసం ఎలా వ్యవహరించారలన్న అంశాలపై దిశానిర్దేశనం ≫2

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్



### 'కొవిడ్' వ్యాక్సిన్ల పరిశోధనలో విశిష్ట కృషి చేసిన హంగరీ, అమెరికా సైంటిస్టులకు ప్రపంచ పురస్కారం

**కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌కు నోబెల్**

**స్టాక్‌హోం, అక్టోబరు 2:** వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌ను ఈ యేడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం -2023 వరించింది. న్యూక్లియోసైడ్ బేస్ మాడిఫికేషన్లలో వీరు చేసిన ఆవిష్కరణలు.. కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినందుకు గాను వీరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రకటించారు. ఈ మేరకు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం సోమవారం ప్రకటించింది. హంగేరికి చెందిన కాటలిన్ కరికో.. అమెరికాకు చెందిన డ్రూ వెయిస్‌మన్.. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో కలిసి పరిశోధనలు చేశారు. ఈ క్రమంలోనే ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్లను కణాల్లోకి ≫2

# భరోసా ఇవ్వని ప్రధాని పర్యటన

### మోడీ దేశానికి ప్రధానమంత్రా, ఒక్క గుజరాత్‌కేనా?
### బిఆర్ఎస్‌కు 25 సీట్లు దాటే అవకాశం లేదు
### మీడియాతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎక్కడ బలంగా వుందో అక్కడ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడం ద్వారా బిఆర్ఎస్‌ను బిజెపి గెలించడానికి కుట్ర చేస్తున్నదని అందులో భాగంగా నిన్న పాలమూరుకు మంగళవారం నిజామాబాద్ ప్రధానమంత్రి పర్యటన చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వమే కాళేశ్వరంలో దోపిడిజరిగిందని, మిషన్‌భగీరథలో అక్రమాలచోటుచేసుకున్నాయని,సింగరేణి కొల్లగొట్టారని ≫2

# నల్లగొండలో ఐటి టవర్ ప్రారంభం

### సంవత్సరం లోపల కొత్త వెలుగులు: మంత్రి కెటిఆర్

**నల్లగొండ ప్రభాతవార్త:** అభివృద్ధితో నల్లగొండ రూపు రేఖలు మారాయని, రాష్ట్రంలోని అందమైన ఐటి హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం నల్లగొండలో ఐటి టవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను చూసిన నల్లగొండేనా నిధులిచ్చింది కెసిఆర్ ఐతే కష్టంతో ఎమ్మెల్యే అభివృద్ధి చేశారని అన్నారు. రూ.1350 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కాంగ్రెసోళ్లు దొంగ మాటలు మాట్లాడతారని కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయిందని అన్నారు. ఐటి రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాల విస్తరించాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం సాకారమౌతుంది. నేటి నుండి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐటి సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కంచర్ల భూపాల్‌రెడ్డి 2018లో శాసన సభ్యుడిగా ఎన్నికైన నాటి నుండి నియోజకవర్గం 1500 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఐటి, పురపాలక శాఖ మంత్రి తారకరామారావు మాట్లాడుతూ కెసిఆర్ చొరవతో అభివృద్ధిలో నల్లగొండ ముఖ చిత్రం మారిందని ఆయన అన్నారు. నల్లగొండను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సంవత్సర కాలంలోనే నల్లగొండ కొత్త వెలుగులు నింపారని పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు 60 సంవత్సరాలు వదిలి వెళితే నల్లగొండను కెసిఆర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని చెప్పారు. కాంగ్రెస్ ముసలి నక్కలను ఓట్లు అడిగితే తరిమి కొట్టాలన్నారు. తెలంగాణ రాకుంటే ఈ అభివృద్ధి పనులు జరిగేనా మంచి మనసుతో కెసిఆర్ తెలంగాణ ప్రజలకు మార్గం చూపారని తెలిపారు. సంవత్సర క్రితం నల్లగొండ ఎట్లుండేది ఇప్పుడు ఏ విధంగా ఉందో మీరే చూస్తున్నారు. ఇది నేను చూసిన నల్లగొండేనా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిధులు ఇచ్చింది కెసిఆర్ అయితే ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కష్టపడి అభివృద్ధి పనులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ అందించిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. కోతల రాయుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐటి మంత్రిగా ఉన్నప్పుడు ఏ ఒక్క విద్యార్థికి కూడా ఒక కంప్యూటర్ కూడా కొనివ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో కరెంటు అందడం లేదంటున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 24 గంటల కరెంటుపై అనుమానం ఉంటే బస్సు పెడతాను ఏ ఊరికి పోతావో కరెంటు తీగలు పట్టుకోని చూడు కరెంటు ఉందో లేదో తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు కరెంట్ ఏ విధంగా ఉందో ప్రజలందరికి తెలుసునని ఎద్దేవా చేశారు. పొద్దుగాల ఓ మాట రాత్రి ఓ మాట మాట్లాడే వెంకటరెడ్డి, రేవంత్‌రెడ్డిలు తాగునీరు, 24 గంటల కరెంటు ఇచ్చారా అని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన మహమ్మారి ఫ్లోరోసిస్‌ను రూపుమాపింది కెసిఆర్ అని పార్లమెంట్‌లో మోడీ ప్రస్తావించా లేదా అని గుర్తు చేశారు. భారతదేశంలో 13 లక్షల పెన్షన్లు అందించిన ఒకే ఒక ముఖ్యమంత్రి కెసిఆర్. 73 వేల కోట్ల రూపాయల రైతు బంధు, రెండు దఫాలుగా 35 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని చేస్తే అబద్దాల మోడీ రుణమాఫీ చేయలేదనడం సిగ్గుచేటు అన్నారు. గతంలో గ్యాస్ సిలిండర్ ధర 400 ఉంటే మోడీ ప్రభుత్వ హాయాంలో 1200 రూపాయలు చేరిందని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించి ఎన్నుకోండని అన్నారు. కాంగ్రెస్ వాళ్లను నమ్మితే మూడు గంటల కరెంటు వస్తుందన్నారు. కాంగ్రెస్ అవకాశవాది పార్టీ అని నమ్మొద్దని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు మెడికల్ కాలేజీ కట్టలేదని ప్రశ్నించారు. కెసిఆర్ నాయకత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాలు గెలవడం ఖాయమని అన్నారు. ప్రజా సంక్షేమంలో ప్రతి నిత్యం ఉంటున్నామన్నారు. ఇది కెటిఆర్ విజన్ అద్భుతమైన ప్రణాళికతో మన ముందున్నారన్నారు. ఈ బహిరంగ సభలో జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రనాయక్, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కరరావు, జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు దారుణాలు

## టీచర్ విసిరిన పలక

### చికిత్స పొందుతూ బాలుడి మృతి



**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 2 ప్రభాతవార్త:** రామంతాపూర్‌లోని ఒక ప్రైవేటు స్కూల్‌లో యుకెజి చదువుతున్న విద్యార్థి హోంవర్క్ చేయలేదని టీచర్ పలక విసిరేయడంతో విద్యార్థి తలకు తగిలి మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని పలువురు స్థానికులు స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. అయితే గత కొంత కాలంగా బాలుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని, తాము కొట్టలేదని స్కూల్ నిర్వహకులు పేర్కొంటున్నారు. ≫2



## సూపర్ మార్కెట్లో కరెంట్ షాక్

### నాలుగేళ్ల చిన్నారి మృతి

**హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలో దారుణం వెలుగు చూసింది. జిల్లాలోని నందిపేట పట్టణంలోని ఎన్ మార్ట్ సూపర్ మార్కెట్‌లో నాలుగేళ్ల బాలిక ఫ్రిడ్జ్‌లో వున్న చాక్లెట్ తీసుకునేందుకు డోర్‌ఓపెన్ చేయగా కరెంట్ షాక్‌కుగురై మరణించింది. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నందిపేట పట్టణానికే చెందిన రిషిత అనే బాలిక తన తండ్రితో కలిసి ఈ సూపర్ మార్కెట్‌కు వచ్చింది. అప్పటికే కొన్ని బొమ్మలు తీసుకున్న ఈ పాప పక్కనే వున్న ఫ్రిడ్జ్‌లో చాక్లెట్లు కనిపించడం తో దాని డోర్ ≫2

# నాబార్డు రుణాల్లో 7వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఏ మేరకు రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయో అనే వివరాలను నాబార్డు గణాంకాలు వెల్లడించాయి. ఈ రుణాల్లో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా, తెలంగాణ 7వ స్థానంలో ఉంది. కర్నాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలు టాప్ టెన్ రాష్ట్రాల్లో ఉన్నాయి. దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో 1,51,39,571 ఖాతాల ద్వారా అక్కడి రైతులు 1,71,510.92 కోట్ల రూపాయల చొప్పున రుణాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే 41.72 శాతం మేర అప్పుల భారం ఉందని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా రైతులపై తీసుకున్న అప్పులు జూన్ నెల చివరి నాటికి 1,12,492 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడించింది. మొత్తం 73,68,528 ఖాతాల ద్వారా ఈ రుణాలను తీసుకుని ఇంకా చెల్లించకుండా ఔట్ స్టాండింగ్ రూపంలో ఉన్నట్లు తెలిపింది. మొత్తం అప్పుల్లో 87,759.46 కోట్ల రూపాయలు జాతీయ బ్యాంకుల్లోన ఉంటే, 18,783.01 కోట్ల రూపాయలు ప్రాంతీయ బ్యాంకుల్లో, మిగిలిన 7,949.85 కోట్ల రూపాయలు సహకార బ్యాంకుల్లో ఉన్నట్లు నాబార్డు గణాంకాలు వెల్లడించాయి.

# చంద్రబాబు అరెస్టుపై నిరసన దీక్షలు

### న్యూఢిల్లీలో 'సత్యమేవ జయతే' దీక్ష ప్రారంభించిన లోకేష్ 2లో

## టీచర్ విసిరిన పలక

≫ వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాగరాజు, రాధ దంపతులు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి రామంతాపూర్ వివేక్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరికి కుమారులు ఉన్నారు. వీరిలో హేమంత్ 6 స్థానికంగా ఉన్న వివేక్‌నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో యుకెజి చదువుతున్నాడు. మరో కుమారుడు వారి వద్దే ఉంటున్నారు. అయితే అయితే శనివారం స్కూల్‌కు వచ్చిన హేమంత్ హోంవర్క్ చేయలేదని టీచర్ లావణ్య విద్యార్థిపై కోపంతో పలక విసిరేసినట్లు బంధువులు పేర్కొంటున్నారు. దీంతో బాలుడి తలకు తగిలి అపస్మారకస్థితిలోకి వెళ్లినట్లు తెలిపారు. వెంటనే బంధువులకు సమాచారం అందించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానికులు, విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్ ముందు మృతదేహం ఉంచి ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకుని తల్లిదండ్రులకు నచ్చచెప్పారు. అయితే తాము విద్యార్థిపై దాడి చేయలేదని, గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని ప్రిన్సిపల్ రజని పేర్కొన్నారు. వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారని పోలీసులు తెలిపారు. దీనిపై విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మార్కెట్లో కరెంట్ షాక్

≫ తీయబోగా ఒక్కసారిగా కరెంట్ షాక్ తగలడంతో గిలగిల కొట్టుకుని కింద పడిపోయింది. దీంతో ఆ బాలిక తండ్రి ఒక్కసారిగా షాక్‌కు గురై వెంటనే తేరుకుని, అక్కడి సిబ్బంది సహకారంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ బాలిక చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఇదంతా క్షణాల్లో జరిగిపోయినట్లు అక్కడి సిసి కెమెరాల్లో రికార్డయ్యింది. కాగా ఈ ఘటనపై చిన్నారి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సూపర్ మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తన కుమార్తె చనిపోయిందని, ఇందుకుగానూ వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశాడు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. కాగా బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం తరువాత కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

## ఉద్యోగులకు పిఆర్‌సి

≫ జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్సీ కమిటీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎన్. శివశంకర్, సభ్యుడిగా రిటైర్డ్ ఐఎఎస్ బి. రామయ్యలను నియమించడంతో పాటు ఇంటెరిం రిలీఫ్ ప్రకటించినందుకు రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గతంలో రెండు పిఆర్సీలు ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే ఉందని వారు తెలిపారు. వచ్చే పిఆర్సీలో కూడా ఉద్యోగు అకాంక్షల మేరకు మంచి ఫిట్‌మెంట్‌తో నూతన వేతన సవరణ ఉంటుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులంతా ప్రభుత్వ ఆకాంక్షల మేరకు కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో సిఎం కెసిఆర్‌ను కలిసి మెరుగైన ఇంటరీమ్ రిలీఫ్ విడుదల చేయాలని, ఉద్యోగుల మిగతా సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతామని తెలిపారు. ఆరోగ్యకార్డుల (ఈహెచ్ఎస్) కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, డిఎ తదితర పెండింగ్ సమ్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకే మెరుగైన పిఆర్సీ ప్రకటించి, అన్ని సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్న సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతామన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్ముని సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సోమవారం పార్లమెంటులో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోకసభ స్పీకర్ ఓంబిర్లా, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తదితరులు

# భరోసా ఇవ్వని ప్రధాని పర్యటన

≫ లిక్కర్ స్కాం ప్రస్తావిస్తున్నా ప్రధానమంత్రి ఈ అవినీతిపై చర్యలు తీసుకుంటామని మాటకూడా మాట్లాడలేదని అంటే మీ మధ్య చీకటి ఒప్పందం జరిగి దోపిడి సొమ్మును వాటలేసుకొని పంచుకుంటున్నారని తెలంగాణ ప్రజలకు అర్థమైందని రేవంత్ రెడ్డి బాష్యం చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన తెలంగాణ ప్రజలలో భరోసా నింపలేదని ప్రజలకు నిరాశనే మిగిల్చిందని రేవంత్ అన్నారు. తెలంగాణ పట్ల ఆయన పూర్తిగా వివక్ష చూపుతున్నారని దుయ్యబట్టారు. గుజరాత్‌కు వున్న ప్రత్యేకతలు తెలంగాణకు లేవా అని ఆయన ప్రశ్నించారు.

దేశానికి మోదీ ప్రధానమంత్రా ? ఒక్క గుజరాత్‌కే ప్రధానమంత్రా అనే సందేహం ఆయన వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏదీ కూడా మోదీ ఆచరించలేద ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. పాలమూరు ఎత్తిపోతల పథకంకు జాతీయ హోదా ప్రకటించకుండా పసుపుబోర్డు ఏదో కొత్తగా ఇస్తున్నట్లు ప్రకటించారని విమర్శించారు. యుపిఎ ప్రభుత్వంతో రాజకీయంగా సైద్ధాంతికంగా విభేదాలు వుంటే వుండవచ్చు కానీ ఆ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సైతం ప్రధానమంత్రి అమలు చేయడంలేదని మండిపడ్డారు. తెలంగాణ పై మోదీ అక్కసు పెంచుకున్నారని మోదీ చేసిన మోసానికి కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, డికె అరుణ, జితేందర్‌రెడ్డిలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ పర్యటనతో పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. మోదీ సభ విజయవంత కావడానికి పరోక్షంగా సహకరించిన కెసిఆర్ కూడా దోషి అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ తప్పుపట్టిన మోదీ సభను పాలమూరు జిల్లాలో నిర్వహించినందుకు డికె అరుణ, జితేందర్‌రెడ్డిలు క్షమాపణలు చెప్పాలని రేవంత్ కోరారు. మీ భజన మీరు చేసుకోవడానికి సభ పెట్టుకున్నారని విమర్శించారు. మోదీ వచ్చి వరాలు ఇస్తాడని ఆశించామని, పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామిలపై మోదీ ప్రకటన చేస్తారని అనుకున్నామని కానీ నిరాశను మిగిల్చారని అన్నారు. గిరిజనయూనివర్సిటీ, పసుపు బోర్డు కొత్త అంశాలు కావని ఆయన అన్నారు. తెలంగాణకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వడంలేనిప్రశ్నించారు. ఐటీకారిడార్ పునరుద్ధరణ చేస్తారని భావించాము. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తాడని అనుకున్నాము. బయ్యారం ఉక్కు కర్మాగారం శంకుస్థాపనకు ముహూర్తం ప్రకటిస్తారని అనుకుంటే ప్రజల ఆశలు వమ్ముచేశాడని నిందించారు. తెలంగాణ ఏర్పాటు అవమానించినందుకే వివేక్, విజయశాంతి, రాజగోపాల్‌రెడ్డిలు అందుకే అటువైపు వెళ్ళలేదని రేవంత్ వివరించారు. బిఆర్ఎస్ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌లను బిల్లా రంగాలు గా పోల్చుతూ తీవ్రస్థాయిలో మండి పడ్డారు . బిల్లా రంగాలకు రాజ్యాంగం విలువ తెలియదు. ఇంగిత జ్ఞానంలేని బిల్లా రంగాలు కాంగ్రెస్ పాలితరాష్ట్రాల్లో అమలు చేయని పథకాలు తెలంగాణలో చేయడం సాధ్యమా అని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఇద్దరికి సూటిగా సవాల్ విసురుతున్నా మా పదేళ్ళపాలనపై మీ పదేళ్ళ పాలనపై చర్చకు సిద్ధమా మీరు ఏడ్చి పెడబొబ్బలు పెట్టినా మిమ్మల్ని తెలంగాణ ప్రజలు నమ్మరు. 2004, 2009 కాంగ్రెస్ మ్యానిఫెస్టోలతో నేనువస్తా మీరు 2014, 2018 మ్యానిఫెస్టోలతో మీరు వస్తారా రెండు ప్రభుత్వాల హాయాంలో జరిగిన చర్చను పెడుదాం సిద్ధమేనా అని రేవంత్ సవాల్ విసిరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సంక్షేమ పథకాలు చేసింది కాంగ్రెస్‌పార్టీఅని ఆయన గుర్తు చేశారు.

వైఎస్ఆర్ దేశంలో ఏకాంగ్రెస్ పార్టీ పాలితరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేశారని ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫి, ఫీజురీయంబర్స్‌మెంట్ మైనార్టీ రిజర్వేషన్ అమలు చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌లో బహునాయకత్వం వుంటే తప్పేమిటి? బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పిస్తే తప్పేమింటి? రాజస్థాన్ చత్తీస్‌ఘడ్, కర్నాటకలో సిఎంలు మారినారా మాట ఇస్తే అమలు చేసే పార్టీ కాంగ్రెస్. కర్నాటక ప్రభుత్వ వసూళ్ళపై అనుమానం వుంటే విచారణకు సిద్ధం మీ వసూళ్ళపై విచారణకు సిద్ధమా అని కెటిఆర్‌ను అడిగారు. ఎన్టీఆర్‌పేరుతో ఓట్లను దండుకోవడానికి బిఆర్ఎస్ దిగజారుతోంది. ఎన్టీఆర్ పేరుతో తన పేరును పోల్చుకోవడం బాధకరం బిఆర్ఎస్‌లో ఎవరు ఆయనతో సరికారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం పనైపోయింది. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 25 సీట్లు దాటే అవకాశం కూడా లేదని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వేవ్ ఆపడం ఎవరి తరం కాదు అందుకే కెసిఆర్ ఉచిత సిలెండర్లు, సన్నబియ్యం రైతులకు పెన్షన్ వంటిహామిలు ఇచ్చేందుకు సిద్ధమైనారని విమర్శించారు. బిఆర్ఎస్ ఇచ్చిన బిసి సీట్లకంటే ఎక్కువ ఇస్తామని ఆయన తెలిపారు.

# చంద్రబాబు అరెస్టుపై నిరసన దీక్షలు

**న్యూఢిల్లీలో 'సత్యమేవ జయతే' దీక్ష ప్రారంభించిన లోకేష్**

సంఘీభావం ప్రకటించిన నేతలు

**రాజమండ్రిలో భువనేశ్వరి.. హైదరాబాద్‌లో బాలకృష్ణ సతీమణి**

వైఎస్సార్సీ ఎంపి రఘురామ కృష్ణంరాజు

సంఘీభావం.. దీక్షలో పాల్గొన్న ముఖ్యనేతలు



రాజమహేంద్రవరంలో సోమవారం జరిగిన దీక్షలో నారా భువనేశ్వరి

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు నిరాహార దీక్షలు నిర్వహించారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలోను, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, కుమార్తె నిష్క, నందమూరి జయశ్రీ, సుధ శిల్ప, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు నిరాహార దీక్ష చేపట్టారు. తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు.. న్యూఢిల్లీలోని లోధి రోడ్డులో ఏర్పాటుచేసిన శిబిరం వద్ద సోమవారం ఉదయం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన లోకేష్ సత్యమేవ జయతే' పేరుతో దీక్ష ప్రారంభించారు.. ఏపి నుంచి తరలివచ్చి నాయకులు, కార్యకర్తలు సేవ్ డెమొక్రసీ, సేవ్‌ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలతోహోరెత్తించారు. లోకేష్ చేపట్టిన దీక్షకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మేధావుల సంఘం నాయకుడు చలసాని శ్రీనివాస్, పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సిపి నాయకుడు డివై దాస్, వివిధ రంగాల ప్రముఖులు సంఘీభావం తెలిపారు.. ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు, యువత పెద్దఎత్తున నిరశన దీక్షలో పాల్గొనానరు.. హిందూ, ముస్లిం, సంఘాల పెద్దలు, ఢిల్లీ తెలుగు పాస్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దీక్షా శిబిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సంఘీభావం తెలిపార. లోకేష్‌కు మద్దతుగా దీక్షలో ఎంపిలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్‌నాయుడు, రఘురామకృష్ణరాజు, మాజీఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు, మాజీ మంత్రి కొండ్రు మురళీ, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పార్టీ ముఖ్యనేతలు దామచర్ల సత్య, ముళ్లపూడి బాపిరాజు, దూండీ రాజేష్, భూమా జగత్ విఖ్యాతరెడ్డి, కురుబ సవిత, బ్రహ్మం చౌదరి, మన్నె శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఎంపి రఘురామకృష్ణంరాజు లోకేష్ నిరాహారదీక్షకు మద్దతు పలికారు. న్యూఢిల్లీలో నిరాహారదీక్షను విరమించిన తరువాత నారాలోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపినందుకు చంద్రబాబునాయుడిని అన్యాయంగా జగన్‌మోహన్‌రెడ్డి అరెస్ట్ చేసి జైలుకు పంపించారని అన్నారు. ఏమీ లేని కేసులో చంద్రబాబుపై దొంగకేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. అరెస్ట్ నిరసనగా మోతమోగిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ సానుభూతిపరులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ భువనేశ్వరి ఇచ్చిన పిలుపుమేరకు దీక్షలు చేశామని, దీనికి రెండు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో దీక్షా శిబిరాలు విజయవంతంగా జరిగాయని అన్నారు. తనపై మూడు కేసులు నమోదు చేశారని, కొందరు వైసీపీ మంత్రులు తనను జైలుకు పంపిస్తామని చెబుతున్నారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టినా తగేది లేదని, పోరాటం సాగిస్తామని ఆయన అన్నారు.

# అవును, కుటుంబ పాలనే

≫ నిలిపిన మంత్రి జగదీష్‌రెడ్డిని 50 వేల ఓట్ల మెజార్టీతో తిరగి గెలిపించాలని ఆయన కోరారు. ప్రత్యర్థి పార్టీలు దమ్ముంటే ధైర్యంగా ఎదుర్కోవాలే తప్ప శిఖండి రాజకీయాలు చేయవద్దన్నారు. జగదీష్‌రెడ్డి మొదటి నుంచి తెలంగాణ ఉద్యమంలో సిఎం కెసిఆర్‌తో కలిసి సైనికుడిలా పనిచేశారని ఆయన పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో జగదీష్‌రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదని ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కోమటిరెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో వచ్చి పోటీ చేయాలని సవాల్ విసిరారు.

విద్యుత్ సమస్యను తీర్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్యుత్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కరెంటు తీగలు పట్టుకుంటే కరెంట్ ఏందో కాంగ్రెస్‌వాళ్లకు తెలుస్తుందన్నారు. వారెంటీ లేని కాంగ్రెస్ గ్యారంటీలు ప్రకటించడాన్ని ఎవరు నమ్మవద్దని ఆయన సూచించారు. ఏండ్ల తరబడి ఏమి చేయకుండా తిరగి ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.

ప్రధానమంత్రి అన్నట్లుగానే బిఆర్ఎస్‌ది కుటుంబపాలనేనని వారసత్వ రాజకీయమని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజానీకం కెసిఆర్ కుటుంబమేనన్నారు. తమది మహాత్మగాంధీ వారసత్వమన్నారు. 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్‌పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన నాయకుడు కాంగ్రెస్ పార్టీని నడిపిస్తూ సీట్లు అమ్ముకుంటూన్నాడని అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని కూడా అమ్ముకుంటాడని మంత్రి ఎద్దేవా చేశారు.

తమది వసుధైక కుటుంబమన్నారు. కాకతీయుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నామని పేర్కొంటూ కాళోజీ నారాయణరావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరంభీం, సర్వాయ్ పాపన్న, జాతిపిత మహాత్మాగాంధీ వారసత్వమన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో అమరులైన, తుదిదశ పోరాటంలో అమరులైన వారి వారసత్వంగా పరిపాలన కొనసాగిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముసలినక్క కాంగ్రెస్‌ను రానున్న ఎన్నికల్లో ఖతం పట్టించాలన్నారు. గొర్రెల మందకు తోడేళ్ల కాపలా అన్నట్లు కాంగ్రెస్ నాయకుల పరిస్థితి ఉందన్నారు.

సూర్యాపేటలో పుల్లారెడ్డి చెర్వును ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి కెటిఆర్ హామీనిచ్చారు. అదే విధంగా కృష్ణా థియేటర్ వద్ద నుండి రహదారి వెడల్పుకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు ఇదే జూనియర్ కలశాల వేదికగా సూర్యాపేట ప్రజలకిచ్చిన హామీలన్ని నెరవేర్చినట్లు తెలిపారు. దశాబ్దాలుగా వేదిస్తున్న సాగుతాగు నీటి సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలినపంచామన్నారు. ఎవరు ఊహించని విధంగా ఐటి హబ్‌ను ప్రారంభించుకున్నామన్నారు. కెసిఆర్ దార్శినికత, కెటిఆర్‌కు విదేశాల్లో ఉన్న పలుకుబడే ఐటి హబ్ రావడానికి కారణమన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో 7500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. సూర్యాపేటలో ఐటి హబ్ ప్రారంభంతో 15 కంపెనీలు ముందుకొచ్చి మొదటి విడతగా 200 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

పార్టీకి, సిఎం కెసిఆర్‌కు అండగా ఉండి జరుగుతున్న అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ వద్ద నుంచి సభావ వేదిక వరకు భారీ ర్యాలీ చేపట్టారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. కెటిఆర్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణమ్మ, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, శానంపుడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, పార్టీ ప్రజాప్రతినిధులు, ఎంఎల్‌సిలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర భేటీ

≫ చేస్తారన్నారు. అదేవిధంగా అక్టోబరు రెండోవారంలో అసెంబ్లీకి సంబంధించిన అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. తెలంగాణకు గిరిజన విశ్వవిద్యాలయం, పసుపుబోర్డులనునప్రధాని ప్రకటించారన్నారు. పసుపు బోర్డు కోసం ఎన్నో ఏళ్లుగా రైతులు డిమాండ్ చేస్తున్నారన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా పాలమూరు బహిరంగ సభ జరిగిందన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడి మరోసారిమళ్లీ వస్తున్నారన్నారు.



అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంలో సోమవారం భక్తులు ఉపయోగించిన పాత్రలను శుభ్రం చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## స్వర్ణదేవాలయంలో పాత్రలను శుభ్రం చేసిన రాహుల్‌గాంధీ

**అమృత్‌సర్, అక్టోబర్ 2:** సిక్కుల పవిత్ర క్షేత్రమైన పంజాబ్ అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడ అకల్ టక్త్‌ను సందర్శించారు. అనంతరం సేవలో పాల్గొని భక్తులు ఉపయోగించిన గిన్నెలను శుభ్రం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చవితి ఉ.6.12, కృత్తిక సా.6.03,
వ.ఉ.6.13-7.48, దు.ఉ.8.21-9.09,
2) రా.10.44-11.32
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. ప్రయాణాలు సానుకూల పడతాయి.

**వృషభం :** మీ వ్యూహాలు ఫలిస్తాయి. ఎవరినీ లెక్క చేయకుండా మొండి వైఖరిని అవలంభిస్తారు.

**మిథునం :** గృహావసర ఖర్చులు అధికంగా ఉంటాయి. మీకు దక్కిన అధికారపత్రం ద్వారా లాభపడతారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**సింహం :** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. విదేశీ అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య :** మీ పై వచ్చిన నిందల బరువును దించుకోగలుగుతారు. ధనాదాయ మార్గాలు కలిసివస్తాయి.

**తుల :** సంఘంలో మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

**వృశ్చికం :** మనస్సును కదిల్చి వేసే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమను కలిగి ఉంటారు. వస్తులాభం.

**మకరం :** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మీనం :** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. పొదుపు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

≫ పంపినప్పుడు.. అవి ప్రతిచర్యను అడ్డుకోవడంతోపాటు, శరీరంలోని ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతాయని వీరు తమ పరిశోధనలో గుర్తించారు. దీనిపై 2005లో వీరు ఓ సిద్ధాంత పత్రాన్ని కూడా ప్రచురించారు. అప్పట్లో అది అంతగా గుర్తింపు పొందనప్పటికీ.. కొవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సిన్ల అభివృద్ధిలో వీరి పరిశోధనలు కీలక పాత్ర పోషించాయి. వీరి పరిశోధనల కారణంగానే 2020 చివరలో రెండు ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్లకు వైరస్ వ్యాప్తిని నిరోధించడమేకాక.. కోట్లాది మంది ప్రాణాలను కాపాడగలిగాయి అని నోబెల్ బృందం వెల్లడించింది.

వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం వారంపాటు కొనసాగనుంది. మంగళవారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు. శుక్రవారం నాడు 2023 శాంతి బహుమతి, ఈ నెల 9న అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కార గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

**పెరిగిన నగదు బహుమతి..**

నోబెల్ పురస్కారాల గ్రహీతలకు ఇచ్చే నగదు బహుమతిని ఈ యేడాది కొంత పెంచారు. గతేడాది గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ల నగదు అందజేయగా.. ఈసారి దాన్ని 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లకు పెంచారు. స్వీడిష్ కరెన్సీ విలువ పడిపోతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ పురస్కారాలను ఏ యేడాది డిసెంబరు 10న గ్రహీతలకు అందజేయనున్నారు.

స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరిట ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు.



ప్రసంగిస్తున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

# రాష్ట్రంలో బిజెపిదే అధికారం

## పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు చేసినా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. ఆదివారం బిజెపి నగర పార్టీ కార్యాలయంలో జరిగిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర సహ ఇంచార్జ్ అరవింద్ మీనన్‌తో కలిసి పాల్గొని తరుణ్ చుగ్ ప్రసంగించారు. రాష్ట్రంలో బిజెపి అధికారం దిశగా ముందుకు సాగుతుంటే కొన్ని పార్టీలు తమ ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో కలిసికట్టుగా ఎన్నికలు అయ్యేంతవరకు ఉంటే అధికారం బిజెపిదేనని అన్నారు. అరవింద్ మీనన్ మాట్లాడుతూ బూత్‌స్థాయి నుంచి బిజెపి పటిష్టంగా ఉందని, అందుకే రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపిదే అధికారం అని స్పష్టం చేశారు.

కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పరిపాలన కొనసాగుతోందని, అందుకే కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో మాజీ మంత్రులు మర్రి శశిధర్‌రెడ్డి, సి.కృష్ణాయాదవ్, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, జిల్లా ఇంచార్జ్ నాగూరావు నామాజీ, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖరరెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ దేవకీ వాసుదేవరావు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జ్ అంజన్‌కుమార్, నాయకులు బండ కార్తీక్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, దీపక్‌రెడ్డి, కృష్ణగౌడ్, నందకిషోర్‌యాదవ్, సందీప్‌సాయి, ప్రకాశ్‌సింగ్, అనంతలక్ష్మి, వినోద్‌యాదవ్, వనంరమేశ్, చిట్టి శ్రీధర్, అజయ్, శ్యామ్‌రాజ్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# జాతిపితకు గవర్నర్ తమిళిసై ఘన నివాళులు

- జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు మహమూద్‌అలీ, సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్ (మెహిదీపట్నం), అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో ఘనంగా జరిగాయి. జయంతి వేడుకలను పురస్కరించుకొని గవర్నర్ తమిళిసై, మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యులు కె. కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బాపూఘాట్‌కు చేరుకొని ఆయన సమాది వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి సంవత్సరం గాంధీజి జయంతి వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ మొదట నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు సమాది వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించే ఆనవాయితి ఉంది. కానీ ఈ సారి మాత్రం మొదట మంత్రులు, ప్రజా ప్రతినిధులు వేసిన తరువాత రాష్ట్ర గవర్నర్ పూలమాలలు వేశారు. అనంతరం ఆడిటోరియంలో సర్వమత ప్రార్థనలు గావించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, డీజీపీ అంజనీకుమార్, సీఎస్ శాంతి కుమారి, జిహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, టూరిజం శాఖ ఎండీ మనోహర్ రావు, బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల క్రిష్ణలు జయంతి వేడుకల్లో పాల్గొని బాపూజీకి నివాళులర్పించారు. కార్యక్రమానికి భారీగా పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు సౌత్, వెస్ట్ జోన్ డీసీపీ కిరణ్ కారే తెలిపారు.



మహాత్ముడి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై

# దళిత కుటుంబాలకు లబ్ధి.. పౌరులకు మెరుగైన సేవలు

- సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందజేసిన మంత్రి కెటిఆర్
- ఒక్కో వాహనంపై రూ.90 వేలకుపై ఆదాయం
- అద్దె, నిర్వహణ ఖర్చులు చెల్లింపు



**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** పలు దళిత కుటుంబాలకు లబ్ది చేకూర్చడంతో పాటు నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుధ్య సేవలు అందించడానికి ఈ మురుగు వ్యర్థాల రవాణ(సిల్ట్ కార్టింగ్) వాహనాలు అందబాదులోకి తీసుకుని వచ్చామని మంత్రి కె.తారకరామారావు అన్నారు. సోమవారం హుస్సేన్‌సాగర్ తీరంలో డా.బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన సిల్ట్ కార్టింగ్ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిగా పాల్గొని లబ్దిదారులకు వాటిని అందించారు. గాంధీ జయంతి సందర్భంగా బాపూజీ, రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మహాత్ముడు చూపిన బాటలో కుల, మతాలకు అతీతంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. తరువాత రాష్ట్రంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. జలమండలి పరిధిలో పనిచేసేందుకు 162 సిల్ట్‌కార్ట్ వాహనాలను దళితులకు అందించామన్నారు. దీని వల్ల దాదాపు 500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందన్నారు. నతః ప్రతి వాహనానికి వాటర్ బోర్డే పని కల్పిస్తుందన్నారు. డ్రైవర్, నిర్వహణ, సిబ్బంది ఖర్చులను సైతం జలమండలి చెల్లిస్తుందన్నారు.

జలమండలి ఎండి దానకిషోర్ మాట్లాడుతూ జలమండలి కోసం 162 సిల్ట్ కార్టింగ్ వాహనాలు కావాలని మంత్రి కెటిఆర్ ప్రతిపాదించినప్పుడు వాటిని దళితబంధు కింద అందించాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాల ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులే డ్రైవర్, సిబ్బంది అయితే ఖర్చులు పోనే రూ.97వేలు ఆదాయం వస్తుందన్నారు. కాగా హైదరాబాద్ జిల్లాకు చెందిన 88వాహనాలు మంగళవారం నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్, డిప్యూటీ మేయర్ శ్రీలత, కార్పొరేటర్, జలమండలి ఈడి ఎం.సత్యనారాయణలు పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లాలో 88 వాహనాలు, రంగారెడ్డిలో జిల్లాలో 35, మేడ్చల్- మల్కాజిగిరి 37, సంగారెడ్డి జిల్లాలో రెండ వాహనాలు అందుబాటులోకి రానున్నాయి. వాహనానికి రూ.1.20లక్షలు, అద్దె చార్జీలు రూ.23,150, డ్రైవర్ చార్జీలు రూ.27090, కార్మికులు ఇద్దరికి రూ.46,680, డీజిల్ ఖర్చు రోజుకు 8 లీటర్లు రూ.21840, లూబ్రికెంట్ రూ.1000, ఇన్సురెన్సు రూ.2,500, ఇతర ఖర్చులు రూ.740, మొత్తం రూ.1.20లక్షలు, 162 వాహనాలకు నెలకు రూ.1.944కోట్లు ఖర్చు కాగా సంవత్సరానికి రూ.23.33కోట్లు ఖర్చు కానున్నాయి.

# కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మంద కృష్ణమాదిగ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** కేంద్రహోంమంత్రి అమిత్ షాతో ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ భేటి అయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితో కలిసి అమిత్ షాను కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలంటూ అమిత్ షాకు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలం పాటు సాగుతున్న పోరాటానికి న్యాయపరమైన ముగింపు ఇవ్వాలని కోరారు. పార్లమెంటులో త్వరగా బిల్లు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. మందకృష్ణ విజ్ఞప్తికి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. భాగస్వామ్య పక్షాలందరితో చర్చించి త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటామని అమిత్ షా హామి ఇచ్చారు. 7వ తేది నుంచి అలంపూర్ నుంచి తెలంగాణలో పాదయాత్ర చేస్తున్నట్లు మందకృష్ణ మాదిగ వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీకి మేడ్చల్-మల్కాజిగిరి డిసిసి చీఫ్ నందికంటి రాజీనామా

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ సోమవారం రాజీనామాచేశారు. పార్టీకి రాజీనామా చేస్తూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖను పంపారు. భారత రాష్ట్రసమితి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో ఢిల్లీలో చేరినారు. నందికంటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్ పూచి నాదని రాహుల్‌గాంధీ కూడా హామి ఇచ్చారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధిగా పనిచేసినా గుర్తింపు వుండదని మనోవేదనతో శ్రీధర్ రాజీనామా చేశారని తెలుస్తున్నది. కాంగ్రెస్‌లో బిసి వర్గానికి న్యాయం జరుగదని కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నాని ఆయన రాజీనామాలేఖలో వెల్లడించారు. మల్కాజిగిరి టికెట్టు తనకే వస్తుందని గత ఐదేళ్ళుగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ వచ్చారు.

# ఎన్ఐఎ దాడులను తక్షణమే నిలిపివేయాలి

- పౌర హక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్ఐఎ పౌర హక్కుల, ప్రజా సంఘాల నేతల ఇళ్ళపై సోమవారం దాడులు చేయడాన్ని తెలంగాణ పౌర హక్కుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఎన్ఐఎ దాడులు, ఉపా కేసులు 2016 నుంచి దేశవ్యాప్తంగా మేధావులు, హక్కుల సంఘాల నేతలపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తూ తీవ్ర నిర్బంధాలకు 'భావ ప్రకటనా స్వేచ్ఛా' హక్కును కే ంద్రం అణిచివేస్తున్నదని సంఘం నేతలు ఆరోపించారు. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, నాయకుడు దశరథ్ తదితరులు మాట్లాడుతూ ఈ దాడులు వెనుక ప్రధాని నరే ంద్రమోదీ, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, జగన్‌రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని తప్పుడు ఆరోపణలతో, తప్పుడు కేసులు నమోదు చేస్తూ అణిచివేతను ప్రయోగిస్తున్నదని వారు ధ్వజమెత్తారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కోద్ది అదికార పార్టీలు అప్రజాస్వామికతలను, తప్పులను ఎత్తి చూపుతారని, దీన్ని తట్టుకోలేక ముందస్తుగా 60 మంది ప్రజా సంఘాల నేతలు ఇళ్ళపై దాడులను ఎన్ఐఎ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతన్నదని, ఇళ్ళలో ఉన్నవారిని ఇళ్ళలోనే నిర్బంధించి, బయట వారిని ఇళ్ళలోకి రానీవ్వకుండా అడ్డుకుంటున్నదని ఆరోపించారు. ఉపా, ఎన్ఐఎ వ్యవస్థలను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిర్బంధంలోఉ ఉన్నవారిని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 60 మందిని పోలీసులు ఇళ్లలో నిర్బంధించారని ఆరోపించారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

# అర్వింద్ ఓడిపోతారనే భయంతోనే పసుపు బోర్డు ప్రకటన

## రాష్ట్రఎన్నికల ప్రచారకమిటీ ఛైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలు ప్రకటించాక ప్రజల్లో కాంగ్రెస్ హస్యంపై విశ్వాసం పెరగిందని తెలంగాణ ఎన్నికల ప్రచారకమిటీ ఛైర్మన్ మధుయాష్కీ అన్నారు.సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పోటీ బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే ముఖాముః వుంటుందని అన్నారు. బిఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పని ఖతమైందని వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు పసుపు బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు.

# మహాత్ముడి ఐకమత్యం సమనత్వానికి ఆదర్శం

## కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ 154వ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం కమిసనరన రోనాల్డ్ రోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహాత్మగాంధీ ఐక మత్యం, సమానత్వం నేటి సమాజానికి అందరికి ఆదర్శమన్నారు. జాతిపతి సూచించిన అహింస, ఐక్యత, శాంతియుత మార్గం ప్రపంచ వ్యాప్తంగా నేటి సమాజానికి ప్రభావితం చేశారన్నారు. మహాత్మగాంధీ సూచించిన స్వచ్ఛత ద్వారా స్వచ్ఛతాహి ఈ సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చామన్నారు. పరిసరాలు, పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ అదనపు కమిషనర్ యాదగిరిరావు, శ్రీవాస్తవ, అకౌంట్స్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంటమాలజిస్టు రాంబాబు, సిపిఆర్ఓ ముర్తుజా అలీ, ఎఎంసి వెంకటరమణ, సురేష్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 14న సడక్ బంద్

## టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఉద్యోగ నియామకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తెలంగాణ జన సమితి పోరాటాలకు సిద్ధమవుతున్నది. టీఎస్‌పీఎస్సీ ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షను హైకోర్టు రద్దు చేయడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని ఆ పార్టీ ఆరోపిస్తున్నది. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్‌పీఎస్సీ తీరును నిరసిస్తూ ఈనెల 14న రాష్ట్రవ్యాప్తంగా సడక్ బంద్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నట్టు టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు ఈ బంద్‌లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, టీజేఎస్ నిర్వహించ తలపెట్టిన సడక్ బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది.

# స్పౌజ్ బాధితులకు న్యాయం చేయాలి

## మౌనదీక్ష చేస్తున్న వారి అరెస్టును ఖండిస్తున్నా :ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని స్పౌజ్ బాధితులకు న్యాయం చేయాలని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం 317 జీవోతో నష్టపోయిన వారు పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు మౌనదీక్ష చేస్తున్న వారిని ప్రభుత్వం కర్కషంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. వారిని అరెస్టు చేయడం కాదని.. వారి సమస్యను సత్వరమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి డిమాండ్ చేశారు. 2021 జనవరిలో ఆగమేఘాల మీద తెలంగాణ ప్రభుత్వం 317 జీవోను అమలు చేసిందని గుర్తు చేశారు. ఆ జీవో మూలంగా చాలా మంది ఉపాధ్యాయులు వారి స్థానికతను కోల్పోయి వివిధ జిల్లాలకు కేటాయింపు చేశారని గుర్తు చేశారు. జిల్లాల కేటాయింపులో భాగంగా భార్యా భర్తలు ఉద్యోగులుగా ఉన్నవారు ఒకరు ఒక జిల్లాకు కేటాయించబడగా.. మరొకరు మరొక జిల్లాకు కేటాయించబడ్డారని ఏవీఎన్ రెడ్డి తెలిపారు. దీంతో వారు కుటుంబాలకు దూరం కావల్సి వచ్చిందని ఆందోళన వ్యక్తంచేశారు. 13 జిల్లాల్లో వివిధ కారణాల చేత నిలిచిపోయిన భార్యాభర్తల కేటాయింపును అమలు చేసి ఒకే జిల్లాకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వరికి తెగుళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం వరికి తెగులు సోకాయి. పంట చేతికి వస్తుందని గంపెడాశలు పెట్టుకున్న అన్నదాతకు తెగులు వ్యాపించడం అనిశపాతమైంది. వాతావరణ మార్పులు, ఉక్కపోత పరిస్థితుల్లో చిరు పొట్ట దశ, ఈనే దశకు వచ్చిన వరి పంటపై తెగులు వ్యాప్తి అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ప్రస్తుతం అధిక శాతం వరి చేలు చిరుపొట్ట దశ, ఈనే దశలో ఉన్నాయి. వరి పంటను మొగి పురుగు, ఆకు ముడత, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నాయని రైతులు చెబుతున్నారు. చిరు పొట్ట దశలో తెగళ్ల ప్రభావంతో ధాన్యం గింజలు తప్పలుగా మారతాయని ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా దిగుబడి దారుణంగా పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.



చంద్రబాబు దీక్షకు మద్దతుగా నిరాహారదీక్ష చేస్తున్న కుమార్‌చౌదరియాదవ్

# చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలంటూ నిరాహారదీక్ష

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** రాజమండ్రి సెంట్రల్ జైలు నిరాహార దీక్ష చేస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ అధ్యక్షుడు కుమార్‌చౌదరి యాదవ్ సోమవారం హైదరాబాద్ నగరంలో నిరాహారదీక్ష చేపట్టారు. హిమాయత్‌నగర్‌లోని శ్రీటవర్స్‌లో గల పార్టీ కార్యాలయంలో చౌదరితోపాటు ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, నరేందర్‌నాథ్ నాయుడు, ప్రధాన కార్యదర్శులు మారమోని శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్‌చౌదరియాదవ్ మాట్లాడుతూ ఎపి సిఎం జగన్‌రెడ్డి అక్రమంగా, అన్యాయంగా, దారుణంగా చంద్రబాబుపైన కేసులు పెట్టి జైలులో పెట్టించారని ఆరోపించారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల రూపాయలు ఆర్థిక నేరానికి పాల్పడి, 42 వేల కోట్లు రూపాయలు అటాచ్‌మెంట్ చేసి 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్‌రెడ్డి, ఎలాంటి పాపం ఎరుగని చంద్రబాబుపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అథోగతిపాలు చేసిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. చంద్రబాబుకు దేశవ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు ఉన్నారని, వెంటనే విడుదల చేయకపోతే హైదరాబాద్ నగరాన్ని స్తంభింపజేస్తామని చెప్పారు. చంద్రబాబుకు ప్రజలంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు హైదరాబాద్ నగరం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి చంద్రబాబే కారణమని ఆయన స్పష్టం చేశారు.

# మావోయిస్టు కార్యకలాపాలపై కేంద్రం ఉక్కుపాదం

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ కార్యకలాపాలపై కఠినంగా వుంటామని ప్రకటించిన కేంద్రం అందుకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో వరుసగా దాడులు నిర్వహిస్తూ హడలెత్తిస్తోంది. మావోయిస్టు పార్టీకి సానుభూతిపరులుగా వున్న వారు, మాజీ నక్సలైట్లు, పౌర హక్కుల సంఘాల నేతలు, మహిళా సంఘాల నేతల ఇళ్లపై ఉగ్రవాద, తీవ్రవాద హింసలకు సంబంధించిన కేసులను విచారించే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోదాలు చేస్తూ, అనుమానితుల ను అరెస్టు చేసే పరంపర ఇటీవల కాలంలో బాగా పెరిగింది.

## వరుస సోదాలు, అరెస్టులతో హడలెత్తిస్తున్న ఎన్ఐఎ

తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా, బిహార్, బెంగాల్, మధ్యప్రదేశ్, కర్నాటకలలో ఎన్ఐఎ గడచిన ఏడాది కాలంలో పదిసార్లకు పైగా సోదాలు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కొన్నిచోట్ల మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు, మాజీ నక్సలైట్లు, పౌర హక్కుల సంఘాలు, మహిళా సంఘాలకు చెందిన నేతలను ఎన్ఐఎ అధికారులు తీవ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న ఆరోపణలపై అరెస్టు చేయడం విశేషం.

మావోయిస్టు పార్టీపై చాలాకాలం క్రితమే నిషేధం విధించిన కేంద్రం ప్రతీయేటా దానిని పొడిగిస్తూ వస్తుండడం తెలిసిందే. దేశ వ్యాప్తంగా మావోయిస్టు పార్టీపై వున్న నిషేధం అన్ని రాష్ట్రాలలోనూ అమలవుతోంది. గతంలో కొన్ని రాష్ట్రాలు మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని కొంతకాలం పాటు అమలు చేయక పోవడం గమనార్హ. అయి తే రెండున్న దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీపై నిషేధం కఠినంగా అమలవుతోంది. మావోయిస్టు పార్టీతో పాటు దాని అనుబంధ సంఘాలపైనా నిషేధం అమల్లో వుం ది. నిషేధం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు ఎక్కువగా వుండే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిషాలోని కొంత భాగంలో పారామిలటరీ బలగాలు నిరంతరం పహారా కాస్తున్నాయి. ఇదే సమయంలో ఆ పార్టీకి చెందిన అనేక మందిని వరుసగా అరెస్టు చేయడం లేదా లొంగిపోయేలా చేయడంలోనూ కేంద్రం అనుసరిస్తున్న వ్యూ హం మంచి ఫలితాలనే ఇస్తున్నాయి. దీంతో పాటు కొన్నిచోట్ల జరుగుతున్న ఎదురు కాల్పుల్లో కొందరు మావోయిస్టు పార్టీ నేతలు మరణిస్తుండడం కూడా ఆ పార్టీని తీవ్రంగా కలచివేస్తోంది. మావోయిస్టు పార్టీపై కఠినంగా వ్యవహరించే విషయంలో ఆయా రాష్ట్రాలకు కేంద్రం తనవంతు సహాయం చేస్తున్నా కొన్నిచోట్ల ఆ పార్టీకి ఇప్పటికీ నిధులు అందుతుండడంపై కేంద్రం తీవ్రంగా పరగణించసాగింది. ఇదివరకటిలా మావోయిస్టు పార్టీకి భారీగా నిధులు అందకున్నా వున్నంతలో దండిగానే నిధులు అందు తున్నాయని కేంద్ర నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కొత్త భర్తీలు లేకుండా చేయాలని కేంద్ర ం వేసిన ఎత్తుగడలు మంచి ఫలితాలు ఇస్తున్నా కొన్నిచోట్ల కొంతమేరకు చేరికలు జరుగుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. దీంతో మావోయిస్టు పార్టీకి నిధుల చేరవే తతో పాటు కొత్త భర్తీలపై మరింత కఠినంగా వుండాలని కేంద్రం నిర్ణయించి ఎన్ఐఎను రంగంలో దించింది. మావోయిస్టు పార్టీకి నిధుల చేరడం వెనుక కొందరు హక్కు ల సంఘాల నేతలతో పాటు మహిళా సంఘాల నేతలు, మాజీ నక్సలైట్లు, ఆ పార్టీ సానుభూతిపరులు, ఇంకొందరు న్యాయవాదులు వున్నట్లు ఎన్ఐఎకు కేంద్ర నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా ఏడాది కాలంగా ఎన్ఐఎ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇంకొన్ని రాష్ట్రాలలో వరుసగా హక్కుల సంఘాల నేతలతో పాటు మహిళా సంఘాల నేతలు, మాజీ నక్సలైట్లు, ఆ పార్టీ సానుభూతిపరులు, న్యాయవాదుల ఇళ్లలో సోదాలు నిర్వహించసాగింది. ఈ క్రమంలో కొందరి ఇ ళ్లలో మావోయిస్టు పార్టీకి సంబంధించిన పత్రాలు, సాహిత్యం, ఇంకొంత సామాగ్రిని ఎన్ఐఎ అధికారులు జప్తు చేశారు. ఏడాదిన్నర క్రితం ఎపిలో ఓ నర్సు కనిపించకు ండా పోతే ఆమె కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ బిడ్డను మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు బలవంతంగా నక్సలైట్‌గా మార్చారని చెప్పడంతో దీ నిపై రంగంలో దిగిన ఎన్ఐఎ అధికారులు ఇది నిజమని తేల్చి దీనికి కారకులుగా కొందరు మావోయిస్టు సానుభూతిపరులను అరెస్టు చేసింది. దీనికి సంబంధించిన కే సు విచారణలో వుంది. దీని తరువాత కూడా పలుమార్లు మావోయిస్టు పార్టీ సానుభూతిపరుల ఇళ్లపై ఎన్ఐఎ అధికారుల దాడులు కొనసాగాయి. తాజాగా సోమవారం నాడు తెలుగు రాష్ట్రాల్లో ఏకంగా 60 చోట్ల దాడులు జరిగాయి. తాజా దాడులు నిధుల చేరవేత విషయంలోనే జరిగిందని ఎన్ఐఎ అధికారులు చెబుతున్నా, మావోయి స్టు పార్టీలో కొత్త భర్తీలను నిలువరించేందుకు కూడా వుందని తెలుస్తోంది. మొత్తం మీద మావోయిస్టు పార్టీపై నిషేధం విధించి ఉక్కుపాదం మోపుతున్న కేంద్రం ఎన్ఐ ఎ సహకారంతో దాడుల పరంపర చేయిస్తూ హడలెత్తిస్తోంది.

వార్త

ఎన్నడూ ప్రేమించని వ్యక్తి ఎన్నడూ జీవించనట్లే లెక్క.

-జాన్‌గే

# వాయిదా పద్దుల్లోకి 'జమిలి'

ఒకే దేశం ఒకే ఎన్నిక ఈ నినాదం సుమారుగా గడచిన నాలుగైదేళ్లుగా నలుగుతోంది. ప్రధానిగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా ఈ ప్రతిపాదనలు మారుమోగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ వ్యయం దుబారా కావడం అరికట్టడంతోపాటు దేశంలో నిరంతర ఎన్నికల ప్రక్రియకు తెరదించాలన్నది మంచి ఉద్దేశ్యమే. అమలు కార్యాచరణ మాత్రం సవాళ్లతో కూడుకున్నదే. విడతల వారీగా ఎన్నికలు నిర్వహిస్తుండటంవల్ల బోలెడంత ప్రజాధనం దుబారా అయిపోతున్న దన్నది అధికార పార్టీ ఆవేదన. అంతేకాదు ఓటింగ్ మెషిన్ల వినియోగం, బ్యాలట్‌పత్రాల రవాణా, సిబ్బంది అసలు విధులు పక్కనపెట్టిఎన్నికల విధుల్లో నిమగ్నంకావడం వంటివి ఇప్పటివరకూ రాష్ట్రాల్లో ఎన్నికల తంతు కొనసాగుతూ వచ్చింది. ఇకపై ఇలాంటి దుబారా,సమయంవృధా వంటి వాటికి తెరదించేక్రమంలో ఎన్డీయేప్రభుత్వం జమిలి ఎన్నికల ప్రతిపాదననుతెచ్చింది. జమిలిపై ముసాయిదా రూపకల్పనకు అన్నిరంగాల నుంచి అభిప్రాయసేకరణ జరిపి తుది నివేదికను అందించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన కమిటీఏర్పాటయింది. ఈ కమిటీ ముందు న్యాయశాఖకార్యదర్శి, లాకమిషన్‌ఛైర్మన్‌లు ఇప్పటికే తమతమ సిఫారసులను అందచేసారు. అయినప్పటికీ కూడా రాజ్యాంగ సవరణ అవసరం కావడంతో ఈ జమిలి ప్రస్తావన పక్కకుపోయింది. పైగా ఇందుకోసం రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని కొన్నింటికి కుదించాల్సి వస్తుంది. మరికొన్నింటికి పొడిగించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ కొనసాగించేందుకు కొంతకాలం రాష్ట్రపతిపాలన, లేదా ఆపద్ధర్మ ప్రభుత్వాలు అనివార్యం అవుతాయి. ఇపుడు లోక్‌సభతోపాటే రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాలిటీలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలనేది ప్రస్తుత పాలకుల ప్రధాన నిర్ణయం. ఇందుకోసం అనేక రకాలుగా ఏకాభిప్రాయ సాధనకు కృషిచేసినా ప్రతిపక్షాలు ససేమిరా అంటున్నాయి. ముందు ఇవిఎంల స్థానంలో బ్యాలట్ పత్రాలను తీసుకురండి అన్న నినాదాన్ని లేవనెత్తాయి. ఇప్పటికిప్పుడు సాధ్యపడదని, 2029నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని అత్యున్నత న్యాయ సంస్థ లాకమిషన్ తనసిఫారసులు అందించింది. ఇందుకు సంబంధించి రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సి ఉంటుందని, ఆ బిల్లులను ఆమోదింపచేసుకోవడం ద్వారా చట్టరూపంలోకి మార్చుకోవాల్సి ఉంటుంది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాలు విపక్షాల పాలనలోఉన్నాయి. మరికొన్ని రాష్ట్రాలు మిత్రపక్షాల పాలనలోఉన్నాయి. ఇంకొన్నింట బిజెపిమద్దతుతో గెలిచిన రాష్ట్రాలున్నాయి. దేశంలోనిమొత్తం అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం ఈ సమయంలో కష్టం అని లాకమిషన్ నివేదించింది అక్షర సత్యమే. ఇటీవలే కొన్నిఅసెంబ్లీలకు ఎన్నికలు కూడా ముగిసాయి. 2024లో లోక్‌సభతోపాటే ఎన్నికలు నిర్వహిస్తే ఈ అసెంబ్లీలు కూడా రద్దయిపోతాయి. అందువల్ల ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకతకూడా వస్తుంది. అందువల్లనే ముందు జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు తెరపైకివచ్చాయి. వీటన్నింటినేపథ్యంలో ఇపుడు లాకమిషన్ చేసే సిఫారసులే కీలకంగా నిలుస్తున్నాయి. పదవీకాలం కుదించడం,పొడిగించడం వంటివాటికి కూడా రాజ్యాంగసవరణ అవసరం అవుతుంది. అలాగే ఏకకాలంలో క్షేత్రస్థాయివరకూ ఎన్నికలునిర్వహించడం కష్టం అవుతుందని, పార్లమెంటు, అసెంబ్లీలకుఒకపర్యాయం, రెండోవిడతగా మున్సిపాలిటీలుపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించుకోవచ్చునిచెపుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఉపయోగపడేవిధంగా ఉమ్మడి ఓటర్లజాబితాను నిర్ధారించేందుకు లాప్యానెల్ ఒకయంత్రాంగాన్ని రూపొందిస్తున్నట్లు ఇపుడు ఎన్నికలసంఘం రాష్ట్రఎన్నికల కమిషన్‌లు నిర్వహిస్తున్న దాదాపు ఒకే విధమైన కసరత్తు కోసం వ్యయాన్ని, మానవవనరులు ఉపయోగించడాన్ని కూడా తగ్గించేందుకు వీలుగా లాకమిషన్ కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2029నుంచి మాత్రమే అన్నిఎన్నికలను ఒకేసారి నిర్వహించే విధంగా సిఫారసు చేస్తుందని సమాచారం. లోక్‌సభ,అసెంబ్లీ, మున్సిపాలిటీ,పంచాయతీ, సహకార సొసైటీలు, నీటిసంఘాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఐదేళ్లకాలవ్యవధిలో నిరంతరం ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఈనిరంతర ఎన్నికల వ్యవస్థనునిర్మూలించి కేవలం రెండేరెండు అంచెల్లో ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు ప్రభుత్వం సిద్ధ పడుతోంది. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానికసంస్థల ఎన్నికలు అంటే పంచాయతీ, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లు కలిసిఎలా నిర్వహించవచ్చో సిఫారసుచేయాల్సిన బాధ్యత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి ఉంది. కోవింద్ ప్యానెల్ యొక్క నిబంధనలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రాష్ట్ర ఎన్నికలతోపాటు స్థానికసంస్థల ఎన్నికలను కూడా చేర్చడానికి లాకమిషన్ పరిధిని కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. మూడంచెల ఎన్నికలను ఏడాదిలో రెండుదశల్లో నిర్వహించాలి. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా రెండోదశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడమే సముచితమని చెపుతున్నారు. వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇదే ఆచరణాత్మక విధానంగా చెపుతున్నారు. 2018 ఆగస్టులో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలోఎన్నికలు నిర్వహించాలన్న మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను గత లాకమిషన్ ఆమోదించింది. ఎన్నికల ప్యానెల్ తన ముసాయిదా నివేదికలో ప్రస్తుత రాజ్యాంగపరిధిలో ఈ కసరత్తుచేయలేమని తేల్చేసింది. ఐదేళ్లలోపు ఈ జమిలి ఎన్నికల నిర్వహణ కష్టసాధ్యమేనని కూడా తెగేసి చెప్పడంతో జమిలి ఇపుడు వాయిదాల పర్వంలోకి వెళ్లిపోయిందని చెప్పక తప్పదు.

భగవంతునికి మనమేమి సమర్పింపలేం. సర్వం మనకాయన ప్రసాదించాడు.



స్వామి వివేకానంద

ఏదో ఒకటి చెప్పటానికిగాను ప్రబోధం చేయవద్దు. ఏదైనా ముఖ్యంగా చెప్పవలసింది ఉంటేనే బోధించు.



రిచర్డ్ వాట్లీ

## ప్రజావాక్కు



### మణిపూర్‌ను పట్టించుకోరా?

గత ఐదు మాసాలుగా మణిపూర్‌లో హింస జరుగుతూనే ఉంది. కూకీలు, నాగాలు, మైతీస్ మధ్య హింస చెలరేగుతూనే ఉంది. ప్రత్యేకంగా కూకీలు, నాగాలకు చెందిన అనేకులు తమ గృహాలను కోల్పోయి, పక్కరాష్ట్రాల్లో తలదాచుకుంటున్నారు. మరికొంత మంది ప్రభుత్వం కల్పించిన తాత్కాలిక రిలీఫ్ క్యాంప్‌లో జీవిస్తున్నారు. మహిళలు, చిన్నపిల్లలు ఆహారం, పాలు దొరకక అల్లాడిపోతున్నారు. సరైన సదుపాయాలు లేక మణిపూర్ ప్రజలు గత ఐదుమాసాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైంది. మహిళలపై సాయుధదళాలు, కామాంధులు లైంగిక హింసలకు పాల్పడడం సిగ్గుచేటు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకుని, మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

- వాణి, హైదరాబాద్

### మహిళా పోలీసు అధికారుల కొరత

తెలంగాణరాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో మహిళా కానిస్టేబుళ్ల అధికారిణుల కొరత ఉంటోంది. అందువల్ల స్టేషన్‌కి వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఇంటిచుట్టుపక్కల నివాసంఉంటోన్నవారితోగాని,ఇతర వ్యక్తులతోగాని ఏవైనాగొడవలు జరిగినపుడు కొంతమంది అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తూ తిడుతుంటారు. అప్పుడు వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదుచేస్తారు. అయితే గొడవ జరిగిన సందర్భంలో అనుచితంగా మాట్లాడిన మాటలను మగ పోలీస్ అధికారులతో చెప్పడానికి మహిళలు ఇబ్బందిపడుతుంటారు. కావున స్టేషన్‌లలో మహిళాకానిస్టేబుల్ అధికారులను నియమిస్తేబాగుంటుంది. మగపోలీసుఅధికారులు ఆడవారిని ముట్టుకోవడం, వారిపై చేయిజేసుకునే అధికారంలేదు. కావున ఈ నియమాన్ని పోలీస్‌అధికారులందరూ గుర్తుంచుకోవాలి.

- ఎన్.శ్వేతారెడ్డి, హైదరాబాద్

### మణిపూర్‌ను పట్టించుకోరా?

రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్నది. ఇందుకు ఎవరినో నిందించడం కాదుకాని, దీన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపైఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పలురకాల వస్తువుల అవసరం పెరిగింది. వీటిని తయారుచేయాలంటే పరిశ్రమలఅవసరం కూడా ఉంది. దీంతో పరిశ్రమలు పెరిగిపోతున్నాయి. పరిశ్రమలలో నెలకొన్న వ్యర్థాలను బయటికి వదలడం వల్ల నీటికాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్నది.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### అవగాహన కల్పించాలి

ప్రజల చేతప్రజల కొరకు ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారు. కానీ ప్రస్తుతం ఈ విధానం కాలక్రమేణా క్రమంగా కనుమరుగవుతూ వస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ పార్టీలన్నీ ఒకరితో మరొకరు పోటీపడి సంక్షేమ పథకాలు, ఉచిత హామీలు అని మేనిఫెస్టోలో ప్రకటించి గెలిచాక వాటిని తీర్చడానికి ప్రభుత్వ రాబడిని ఖర్చు చేస్తున్నాయి. కొన్నిసార్లు ప్రభుత్వంలోని ఖజానా సరిపోక వివిధ బ్యాంకుల నుంచి వేలకోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి ఖర్చు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల క్రమంగా రాష్ట్రం అప్పుల పాలవుతోంది. వీటిని తీర్చడానికి మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రలందరి మీద వివిధ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో టాక్స్‌లను విధిస్తోంది. ఇలా చేయడం వల్ల ఆర్థిక భారం మొత్తం చివరకు ప్రజలు మీదే పడుతోంది.

- కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### మహిళలపై పెరుగుతున్న హింస

ఇటీవల కాలంలో భారతదేశంలో మహిళలపై లైంగిక దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పట్టపగలే ఒంటరిగా మహిళలు రోడ్డుపై నడవడం కాదు ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య జీవిస్తున్న బాలికలకు, మహిళలకు కూడా భద్రత లేదు. రౌడీమూకలు ఇండ్లలోకి జొరబడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఇటీవల మధ్య ప్రదేశ్‌లో 12 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ బాలిక తీవ్రమైన అనారోగ్యంతో సాయం కోసం ఇంటింటికి వెళ్లి కోరినా, ఎవరూ సాయం చేసేందుకు ముందుకు రాలేదు. మానవత్వం ఎంతగా మసకబారిపోతున్నదో దీనిబట్టి అర్థం చేసుకోవచ్చు.

- రూతు, నంద్యాల

### డెంగ్యూతో జాగ్రత్త

తెలుగురాష్ట్రాల్లో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా పిల్లలు,మహిళలు ఈవ్యాధి బారినపడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండని కారణంగా ఈ వ్యాధికి గురవుతున్న సంఖ్య పెరుగుతున్నది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నది. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నవారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికపుడు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. వైద్యులు సూచించిన మందులనే వేసుకోవాలి. అంతేకాక ప్రత్యేకంగా గర్భిణులు ఏరకమైన జ్వరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సీజన్ మారినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం వర్షాకాలం పోయి, శీతాకాలం ప్రారంభం అయ్యింది. ఈ సీజన్‌లో చంటిపిల్లల్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. వృద్ధులు, పిల్లలు చలిబారిన పడకుండా చూసుకోవాలి.

- పి.శామ్యూల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్ల తక్షణ అమలుకు పరిష్కార మార్గాలు

ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుప గుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు.



బండారు రామ్మోహన్‌రావు

మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల ముందుకు వచ్చిన ప్రతిసారి అందరూ మహిళా రిజర్వేషన్ అనే అద్దంలో తమ మొహం చూసుకుందామని అనుకుంటున్నారు. అలాగే ఆ క్రెడిట్ తమఖాతాలో వేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అనే పిల్లి మెడలో ఎవరూ గంట కట్టడం లేదు. మొత్తానికి ఎన్డీయే ప్రభుత్వం పిల్లి మెడలో గంట కట్టింది. ప్రస్తుతం చట్టసభల్లో కేవలం ఎస్సీ, ఎస్టీ వారి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గం డిలిమిటేషన్ జరిగిన ప్రతిసారి దేశంలో ఎస్సీ, ఎస్టీ జనాభా పెరిగినప్పుడల్లా దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇక గత మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ల బిల్లుచర్చకు వచ్చినప్పుడల్లా సమాజంలోని మిగతా అన్నివర్గాల రిజర్వేషన్లు అప్పుడే జ్ఞాపకం వస్తాయి. ఇది కావాలని అధికార ప్రతిపక్షాల పార్టీలు చేసే కుట్ర. అలాంటి ఎదుటి వారి మీద నెపం మోపి వాళ్లు వద్దంటున్నారని తప్పించుకోవడానికి సాకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా తప్పించుకుంటున్నారు. మొత్తానికి మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయసభలో పాస్ అయినా కూడా అమలు కావడానికి మరొక దశాబ్దకాలం పట్టేటట్లు ఉంది. అలా కాకుండా వెంటనే జనాభా లెక్కలు పూర్తి చేసి డిలిమిటేషన్ కూడా చేయడానికి రేపటి 2024 ఎన్నికల్లో అమలు చేయడానికి సమయం సరిపోదు. ఇక ప్రస్తుతం ప్రభుత్వం చెప్పే ప్రాసెస్ చూస్తే 2029 ఎన్నికలలో కూడా మహిళా రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం లేదు. దానికి మరో ఐదేళ్లు ఆగాలి. అంటే 2034 వరకు ఆగాల్సిందే. అంటే మనం ఎక్కాల్సిన మహిళా రిజర్వేషన్ అనే రైలు జీవిత కాలం లేటు అన్నట్లుగా మహిళా రిజర్వేషన్ల అమలుకు మరొక దశాబ్దకాలం పట్టేటట్లుగా ఉంది. డిలిమిటేషన్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకొని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రతిపక్షాలు కూడా ఆడుతున్న నాటకం బట్టబయలు చేయాలి. అదేమిటంటే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 సీట్లను 153కి పెంచాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 సీట్లను 225కి పెంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. కానీ దానికి కూడా డిలిమిటేషన్ ప్రక్రియ 2026 దాకా మొదలు పెట్టే అవకాశం లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సాకుగా చూపిస్తుంది. కానీ మనసుంటే మార్గం ఉంటుందని అవసరమైతే ఇవన్నీ అడ్డంకులు కావని మనకి జమ్మూకాశ్మీర్‌లో డిలిమిటేషన్ ప్రక్రియ మొదలు పెట్టి పూర్తి చేసింది కూడా జమ్మూకాశ్మీర్ అడ్డంరాని డిలిమిటేషన్ ప్రక్రియ తెలుగు రాష్ట్రాలకు అలాగే ప్రస్తుత మహిళా బిల్లుకు ఎందుకు అడ్డం వస్తుంది. ఒకే దేశం ఒకేచట్టం కదా మరి ఈ ప్రశ్న ప్రతిపక్షాలు కూడా వేయడం లేదు. అందుకే మహిళా రిజర్వేషన్ అమలు ప్రక్రియ ఎంత దూరం పోతే అంత మంచిది అని అన్ని సాంప్రదాయ పార్టీలు మహిళలను మోసం చేస్తున్నాయి. అందుకే దశాబ్ద కాలం పట్టినా సరే ప్రస్తుతం ఈ మహిళా బిల్లు పాస్ అయింది కదా అని ఎప్పుడో పెట్టే బిరియాని కోసం ఈ రోజు నుండి మహిళా ఆశావహ అభ్యర్థులు పస్తులు ఉండాల్సిందేనా. అలాకాకుండా ఇప్పటికిప్పుడు ఏమైనా పరిష్కార మార్గం ఉందా అని ఆలోచించాలి. మొదటిది జమ్మూకాశ్మీర్‌లో ఎలా ఈ డిలిమిటేషన్ అనే వైతరణి నదిని ఎలా దాటారు దాని ప్రకారం ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. ప్రస్తుతం 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. కనుక వాటి ప్రకారం దేశంలో ఇప్పుడున్న సీట్ల సంఖ్యలతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయవచ్చు. ఇప్పటికే తెలంగాణ మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మరికొందరు మహిళల కోసం అవసరమైతే మా సీట్లనే త్యాగం చేస్తామని ఘనంగా ప్రకటిస్తున్నారు. వారు ప్రకటించినట్లుగానే 33 శాతం మహిళలకు లాటరీ ద్వారా గాని లేక ఆయా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్యను బట్టి నిర్ణయించవచ్చు. మహిళా ఓటర్ల సంఖ్యలో దేశంలోని ఏ నియోజకవర్గం తీసుకున్నా కూడా పురుషుల ఓట్లకు మహిళల ఓట్ల సంఖ్యకు వ్యత్యాసం అరశాతం లేక ఒక్క శాతం కంటే ఎక్కువ తేడా ఉండదు. కనుక ఇప్పుడు ఈ లెక్కల గొడవ ఎందుకు అనుకుంటే ఒకవేళ లెక్కలు తీసినా కూడా ఎవరైనా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం ఉంటుంది. కనుక ప్రస్తుతం పంచాయతీరాజ్ వ్యవస్థలో చేస్తున్నట్లు లాటరీ పద్ధతిలో అవుతే దీన్ని ఎవరు కాదనరు. అలాగే రొటేషన్‌సిస్టం కూడా పెట్టుకోవచ్చు. అప్పుడు మంత్రుల మాటలకు విలువ ఉంటుంది. ఎవరి సీటుపోయినా వారు బాధపడాల్సిన అవసరం ఉండదు. ఇక ఇలా కాకుండా ఈరాజ్యాంగ సవరణ ద్వారా ఇది అమలు అయినప్పుడు అమలు అవుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుపగుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేని సాంప్రదాయ రాజకీయ పక్షాలు ముఖ్యంగా అధికారంలో ఉన్న పక్షాలు రాజ్యాంగ సవరణకు వస్తున్నఅడ్డంకులను ఒక అవకాశంగా వాడుకుంటున్నాయి. ఆర్పి యాక్ట్‌లో చిన్నసవరణ చేసి ప్రతి పార్టీ 33 శాతంగాని లేక అంతకంటే మించికూడా నిర్ణయించిన మేరకు రిజర్వేషన్లు మహిళలకు ఇవ్వకపోతే వారి పార్టీ గుర్తింపురద్దు చేస్తామనే ఒక కండిషన్ పెడితే సరిపోతుంది. అన్ని పార్టీలు తప్పక మహిళలకు నిర్ణయించిన శాతం మేరకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదన తెచ్చినప్పుడల్లా కొందరు ఇందులో వాదన కూడా ఎందుకు తెస్తారు ఆడవాళ్లు మగవాళ్లతో పోటీ చేసే గెలవగలుగుతారా అనే ప్రశ్న మనముందు ఉంచుతారు. ప్రస్తుతం ఎలాంటి మహిళా రిజర్వేషన్లు లేకుండానే ప్రస్తుత పార్లమెంటులో 82 మంది మహిళలు ఉన్నారు. వారందరూ మహిళల మీద మహిళలే పోటీ చేసి గెలిచిన వారు కాదు కదా. చాలా మంది పురుషులతో పోటీ పడి గెలిచినవారున్నారు. కానీ వారిలో కొందరు రాజకీయ కటుంబ వారసులుగా వచ్చినవారు ఉంటారు. ఉదాహరణకు సుప్రియ సులే, కళిమొని, కల్వకుంట్ల కవిత, ఇలా ఒక 20, 30 మంది పేర్లను మనం చెప్పగలుగుతాం కానీ మిగతావారు ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి రానివారు కూడా చాలా మంది పురుషులతో పోరాడి వివిధ రాష్ట్రాల శాసనసభలకు పార్లమెంటుకు గెలిచి వచ్చినవారే. మరి ఇలా ఎందుకు ప్రయత్నం చేయకూడదంటే మహిళా రిజర్వేషన్ల చిక్కుముడి ఎన్నిరోజులు వీడకపోతే పురుషాధిక్య సమాజంలో వారికి అంత మంచిది కనుక ఇలా సులభమైన పరిష్కారాలవైపు చూడరు. ముహూర్తం ఆసన్నమైన భావాలు ముందుకు వస్తే ఎలాంటి అవరోధాలు అడ్డంకులుగా మారకుండా ఉంటాయనడానికి నేటి మహిళా బిల్లు గురించి సన్నాయినొక్కులు నొక్కుతూనే తప్పనిసరి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి అని రాజకీయ పార్టీలకు అనివార్యమైంది. దీన్ని మనం అర్థం చేసుకోవాలి. ఇప్పటికే ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నీ మహిళల పేరు మీదుగానే ఇవ్వడానికి ప్రధాన కారణం మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికే అని వేరేగా చెప్పనవసరం లేదు. మరొకసారి మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికి అన్ని రాజకీయ పక్షాలు తప్పనిసరిగా ఇప్పుడు వచ్చిన మహిళా బిల్లును ఆహ్వానించారు. దానికి అనుగుణంగా అనుకూలంగా ఓటు వేశారు. ఈ విజయాన్ని గమనిస్తే మనకు అర్థం అవుతుంది. మహిళలు అలాగే మహిళా అభ్యున్నతి కోరుకునే పురుషులు కూడా రాజకీయ పార్టీల మీద ఒత్తిడి పెడితే తప్పక ఆకాశంలో సగం అవకాశాల్లో సగం మహిళలకు దక్కుతాయని పార్లమెంటులో పాసైనా ఇప్పటి మహిళా బిల్లు ఒక ఉదాహరణ మాత్రమే. ఎలాగూ మహిళా రిజర్వేషన్ల బిల్లు పాస్ అయింది. కనుక అందులో పేర్కొన్నట్లుగానే 33 శాతం రిజర్వేషన్లు ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు ఇస్తే సరిపోతుంది. ఇలా మరో 10, 15 ఏళ్ల తర్వాత అమలు కావలసిన రిజర్వేషన్లు రేపు 2024 ఎన్నికలకే అమలు చేయవచ్చును. రాజకీయ పక్షాలు ఆవైపుగా ఆలోచించాలి.

# వాస్తవికతకు దూరమవుతున్న కెనడా

కనుమ ఎల్లారెడ్డి

కెనడా కళ్ళు ఉండి చూడలేని కబోధి అని తెలుస్తోంది. నిజ్జార్ హత్య ఉదంతం రెండు దేశాల మధ్య చిచ్చు పెడుతోంది. భారత్ శాంతి కాముక దేశం అని పేరు. ఎట్టి పరిస్థితులలోనూ భారత్ ఉగ్రవాదచర్యలను ప్రోత్సహించదు. ఈ విషయం కెనడాకు చెప్పినా, కెనడా అపరిపక్వతగా వ్యవహరిస్తోంది. వాస్తవాలు అంగీకరించడం లేదు, తెలుసుకోవాలన్న స్థితి కూడా కెనడాకు లేదు. నిజ్జార్ భారతీయుడు అనే ఒక నెపం తప్ప మరేమి లేదు. కెనడాలో సిక్కు మతస్తులు ఎక్కువ. వారి మద్దతు కెనడా ప్రభుత్వానికి అత్యవసరం. అది గ్రహించే కెనడా సిక్కులకు మద్దతు పలుకుతోంది. పదే, పదే నిజ్జార్ హత్య వెనుకల భారత్ ఏజెంట్లు వున్నారని ట్రూడో అంటున్నారు. దానికి భారత విదేశాంగ మంత్రి యస్.జైశంకర్ నిజ్జార్ హత్య కంటే కెనడా ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఇది కెనడాకు మంచిది కాదని హితబోధ చేశారు. అయినా కెనడా, భారత్ హస్తం ఉందని పదే పదే చెబుతుండటంతో జైశంకర్ తీవ్రంగా ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న జైశంకర్, భారత్ ఎప్పుడూ ఉగ్రవాదం ప్రోత్సహించదని, మేం వాస్తవాలు చెబుతున్నాం అని గట్టిగా చెప్పారు. కెనడా చాలా అపరిపక్వంగా మాట్లాడుతోందని నిజా నిజాలు చూడటం లేదని చెప్పారు. నిజ్జార్ హత్య వెనకాల భారత్ హస్తమే ఉంటే మేం ఉపేక్షించడం. అందుకు తగిన చర్యలు తీసుకునేవాళ్లం. అతని ఆటలు భారత్‌లో సాగకే కెనడాకు పారిపోయి తన ప్రాబల్యం చూపిస్తూ ఒకపక్క ట్రూడో ప్రభుత్వానికి అండగా ఉంటూ తన విధానాన్ని వ్యాపింపచేశాడు. ఇంకా ఎందరో భారత్‌లో పలు నేరాలుచేసి కెనడాలోఉన్నారు. వారిని తమకు అప్పగించాలని భారత్ చేసిన విజ్ఞప్తి కెనడాపట్టించుకోలేదు. నిజ్జార్ హత్యపై ఎటువంటి వాస్తవాలు చూపకుండా అనేక నిందలు వేస్తోంది. ఇది భారత్ చాలాతీవ్రంగా పరిగణిస్తోంది. కెనడాప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇందుకుకారణం. భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ అబద్ధాలు చెప్పదు. నిజ్జార్‌హత్య ఆధారాలు అడుగుతుంటే నీళ్లు నములుతోంది.అక్కడే దానివైఫల్యం కనపడుతోంది. ఇందుకు భారత్‌ను వేలెత్తిచూపడం దాని అపరిపక్వత వైఖరే కారణం. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా, అగ్రదేశానికి మా జవాబు చెప్పాం. దీనిపై తేల్చుకోవాల్సింది ఇక కెనడాయే. భారత్ ఎవరి చట్రంలోలేదు. నిజాలు వెల్లడిచేయడమే భారత్‌కుతెలుసు. మేం నాలుగు గోడల మధ్య లేం. నిజాలు చెప్పటమే మాకు తెలుసు. ఈ విషయం కెనడా గ్రహిస్తే మంచిది. మేం మరీ మరీ చెబుతున్నాం. నిజ్జార్ హత్యతో మాకు ఎటువంటి సంబంధం లేదు.

# అప్పులు-రాజధానిపై 'కాగ్' చెప్పిందేమిటి!

బొల్లిముంత సాంబశివరావు

రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, రాజధాని ఏర్పాటు పైన వైసిపి, టిడిపి పార్టీల మధ్య తీవ్ర వాదోపవాదాలు, విమర్శలు నిరంతరం కొనసాగుతున్నాయి. అప్పులు మీ పాలనలో ఎక్కువ అంటే, మీ పాలనలోనే ఎక్కువ అంటూ విమర్శించుకుంటున్నారు. రాజధాని ప్రకటనలో చంద్రబాబు లాభీ ఆర్థిక ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని వైసిపి, రాజధాని మార్పు విషయంలో వైసిపి లాభి ప్రయోజనాలు ఉన్నాయని టిడిపిలు వాదులాడుకుంటున్నాయి. ఈ విమర్శల, ప్రతి విమర్శల నేపథ్యంలో కాగ్ నివేదిక వీటిపై నిగ్గు తేల్చిన విషయాలు ఏమిటన్నది చూద్దాం! ఎపి ఆర్థిక స్థితిగతులపై 31-3-22న కంట్రోలర్ అండ్ ఆడిటర్ (కాగ్) సమర్పించింది. ఇందులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, రెవిన్యూ, రవాణా, రాజధాని తదితర అంశాలను ప్రస్తావించింది. 2021-22 సంత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు, 3,72,503 కోట్లుగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. ఇందులో 99% మేర రుణాలు 13.99% వడ్డీతో తీసుకున్నవని చెప్పింది. 2018 నుండి 2022 వరకు అంతర్గత రుణాలు77.54% పెరిగాయని నివేదిక వెల్లడించింది. గడిచిన ఐదుసంవత్సరాల్లో తలసరి రుణం 61% పెరిగిందని, బడ్జెటేతర రుణాలు కూడా కలుపుకుంటే తలసరి రుణభారం 92,796 రూపాయలుగా పేర్కొంది. వచ్చే ఏడేళ్లలో 1,29,817 కోట్ల రుణాల్ని తీర్చాల్సి ఉందని కాగ్ వివరించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రెవిన్యూ ఖర్చులు 4.25% పెరిగాయి. మొత్తం అప్పుల్లో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన అప్పులను కూడా నివేదిక ప్రస్తావించింది. 2014-15 నుంచి 2019 ఫిబ్రవరి వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పులు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత అప్పుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌ది 97,123.93 కోట్లుగా ప్రస్తావించింది. 2014-15లో కొత్తగా చేసిన అప్పు 21,481 కోట్లు కాగా, పాత అప్పుల చెల్లింపు 9,099 కోట్లు, నికర అప్పు 1,48,743 కోట్లు. 2015-16లో కొత్త అప్పులు 77,265 కోట్లు ఉంటే తీర్చిన అప్పు 50,859 కోట్లు, నికర అప్పు 1,73,854 కోట్లు. 2016-17లో చేసిన అప్పు 93,619 కోట్లు అయితే తీర్చిన అప్పు 61,963 కోట్లు కాగా నికర అప్పు 2,01,314 కోట్లు, 2017-18లో చేసిన కొత్త అప్పు 1,33,687 కోట్లు, తీర్చిన అప్పు 1,08,853 కోట్లు. నికర అప్పు 2,23,706 కోట్లు. 2018-19లో చేసిన అప్పు 1,36,084 కోట్లు, పాత అప్పుల తీర్చినది 97,940 కోట్లు. నికర అప్పు2,37,510 కోట్లు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులు ఇలా ఉన్నాయి. 2019-20లో కొత్తగా చేసిన 1,57,859 కోట్లు కాగా, పాత అప్పులు తీర్చింది 1,13,197 కోట్లు. పాత అప్పుతో కలిపి నికర అప్పు 3,01,802కోట్లు. అది 2020-21లో 3,60,333 కోట్లకు, 2021-22కి 3,98,903కోట్లకు నికర అప్పు చేరుకుంది. 2023 నాటికి రాష్ట్రం మొత్తం అప్పు 4,42 లక్షల కోట్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇందులో చంద్రబాబు ప్రభుత్వం చేసిన 2,37,510 కోట్లు కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసింది 2 లక్షల 5 వేల కోట్లు. టిడిపి వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులు ఇంకా ఎక్కువగా చెబుతున్నది. టిడిపి, వైసిపి చేసిన అప్పులు అత్యధిక మొత్తం వడ్డీల చెల్లింపులకే వినియోగించటం గమనించాల్సిన అంశం. వడ్డీలభారం ఏవిధంగా ఉంది వెల్లడౌతోంది. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు జమ చేసిందని చెబుతున్నారు. పరిమితికి మించి అప్పులు ఉండటంవలన రాష్ట్రం అప్పుల పాలైందని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని తన నివేదికలో కాగ్ పొందుపర్చింది. ఇందుకు కారణం సంక్షేమ పథకాలుగా పేర్కొంటూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి 7 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన మొత్తం రాబడులు 1,25,111 కోట్లు కాగా, అందులో సగం సంక్షేమ పథకాలకు ఉపయోగించారని, మిగతా సగం పాతఅప్పుల మీద వడ్డీలు చెల్లించటానికి, సబ్సిడి బిల్లులు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు వినియోగించారని, కేవలం 8,739కోట్లు మాత్రమే పెట్టుబడి వ్యయం చేశారని పేర్కొంది. సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రం అప్పుల పాలైందని కాగ్ చెప్పటం సరైన విశ్లేషణ కాదు. బడా పెట్టుబడిదారులకు ఇస్తున్న లక్షల కోట్ల రాయితీలను గమనిస్తే, సంక్షేమ పథకాలకు ఇచ్చేది చాలా తక్కువ. ప్రజల చేతుల్లో డబ్బులు అందటం వలన మార్కెట్‌లో ప్రజల కొనుగోలుశక్తి పెరిగిన రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. అందువల్ల సంక్షేమ పథకాలు రాష్ట్ర అప్పులకు కారణం కాదు. సంక్షేమ పథకాల అవసరం లేకుండా ప్రజల ఆర్థిక పరిస్థితి పెరిగే విధంగా భూసంస్కరణలు అమలు జరపకపోవటం, ఉపాధి అవకాశాలు కల్పించకపోవటం, పారిశ్రామిక విస్తరణకుచర్యలు తీసుకోకపోవటం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, పరిశ్రమాధిపతులకు రాయితీలు కారణంగా రాష్ట్రం అప్పుల పాలైంది. గత టిటిపిప్రభుత్వం, నేటి వైసిపి ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలే. రెండు ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలు కాపాడేవే. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వీరి ప్రయోజనాల కోసం ఉపయోగించటం వల్లే రాష్ట్రం అప్పుల పాలైంది. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అప్పులపై అప్పులు చేస్తూ ప్రజలపై రుణభారం మోపుతున్నాయి. ప్రజలుఉద్యమాల్లోకి రాకుండా తమ చుట్టూ తిప్పుకునేందుకే సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నాయి. అమరావతి రాజధాని గురించి కూడా తన నివేదికలో కాగ్ పేర్కొన్నది. అమరావతిరాజధాని అనేది రాష్ట్రంపై అంతులేని ఆర్థిక భారాన్నిమోపుతుందని కాగ్ నివేదిక హెచ్చరికచేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తక్షణం, బహిష్యత్తులోనూ మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని నివేదిక స్పష్టంచేసింది. గ్రీన్ ఫీల్డ్ రాజధాని పేరుతో నిపుణుల కమిటీసిఫార్సులకు విరుద్ధంగా ప్రభుత్వభూములు విస్తారంగా ఉండే భూముల ప్రాంతాన్ని వదిలి వేసి బయట వ్యక్తుల నుంచి చాలా ఎక్కువ భూములను పూలింగ్ పేరుతో సేకరించిందని స్పష్టంచేసింది. రాజధాని విషయంలో టిడిపి ప్రభుత్వం అనుసరించిన విధానాలను, భూసేకరణను కాగ్ తీవ్రంగాతప్పుపట్టింది. తగిన విధానం లేకుండా నామినేషన్లపై మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ ఎంపిక, ఆర్థిక ప్రణాళికలేకుండా సిఆర్‌డిఏ 33,476కోట్ల ప్యాకేజీ ఒప్పందాలను తప్పుపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా జలవనరుల పరిధిలో అనధికారిక గ్రీవెన్స్ సెల్ నిర్మాణం చేపట్టి పనులను 2017 నుంచి 2019 వరకు ప్రారంభించలేదని వెల్లడించింది. కాంట్రాక్ట్ పనుల్లో 1,282.83 కోట్లు అడ్డగోలుగా అడ్వాన్స్‌లు ఇచ్చిందని నామినేషన్లపై కన్సల్టెన్సీలకు, కన్సల్టెట్లకు ధారపోసింది. 28.96 కోట్లుగా నివేదిక వెల్లడించింది. అంతే కాకుండా లోపభూయిష్టంగా డిపిఆర్ ఉన్నాయని, కేంద్రం వివరణ కోరినా స్పందించలేదని, అమరావతిలో పేదలకు, రైతులకు కౌలు చెల్లింపుల్లోనూ అక్రమాలు జరిగాయని నివేదిక వెల్లడించింది.

'కాగ్' నివేదిక రాజధానిగా అమరావతిని ప్రకటించటాన్ని తప్పుపట్టింది. శివరామకృష్ణ కమిషన్ సిఫార్సులకు, నిపుణుల సూచనలకు భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సరికాదని, ఆ నిర్ణయంలో స్వార్థపర ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంది. 'కాగ్' నివేదికను వైసిపి, టిడిపి పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న భాగాలను తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల గురించి కాగ్ పేర్కొన్న దాన్ని తీసుకుని తన రాజకీయ ప్రయోజనం కోసం వైసిపి ప్రభుత్వంపై టిడిపి విమర్శలకు ఉపయోగించుకుంటున్నది. రాజధాని విషయంపై టిడిపిపై విమర్శ కోసం కాగ్ పేర్కొన్న దాన్ని వైసిపి ఉపయోగిస్తున్నది. ఈ రెండు పార్టీలు కాగ్ నివేదికను తమ రాజకీయ ప్రయోజనాల కోణంలోనే చూస్తున్నాయి తప్ప అప్పులు, రాజధాని విషయంలో తమ తప్పుడు విధానాలను అంగీకరించే స్థితిలో లేవు.

## రాజస్థాన్, కేరళ, గుజరాత్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్‌లలో మహిళల ఆయుర్దాయం ఎక్కువ!

**న్యూఢిల్లీ, అక్టోబరు2:** సాధారణంగా పురుషులతో పోలిస్తే మహిళల ఆయుర్దాయం మెజారిటీ కేసుల్లో కొంచెం తక్కువగా ఉంటుంది. కానీ, మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో మహిళల ఆయుర్దాయం పురుషులతో పోలిస్తే ఎక్కువగా ఉంటున్నట్లు యూఎన్‌పిఎ ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 తెలిపింది. ప్రస్తుత వృద్ధాప్య జనాభా, వృద్ధుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఈ నివేదిక దృష్టి సారించింది. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లో 60 యేళ్ల మహిళల ఆయుర్దాయం అక్కడి నుంచి 20 ఏళ్లుగా ఉంటోంది. 60 ఏళ్ల వ్యక్తి మరో 18.3 ఏళ్లు సగటున జీవించవచ్చు. విడిగా మహిళల్లో అయితే 19 ఏళ్లు ఉంటే, పురుషుల్లో ఇది 17.5 ఏళ్లుగానే ఉంది అని ఈ నివేదిక తెలిపింది. ఇక ఇక్కడ చెప్పుకున్న రాష్ట్రాల్లో అయితే 60 ఏళ్ల మహిళలు, ఇంకా 20 ఏళ్లకు పైనే జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. 2050 నాటికి మనదేశంలో వృద్ధాప్య జనాభా రెట్టింపై, మొత్తం జనాభాలో 20 శాతానికి చేరుకుంటుందని ఈ నివేదిక అంచనావేసింది. 2022 నాటికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు 14.9 కోట్ల మంది ఉన్నారు. దేశ జనాభాలో ఇది 10.5 శాతానికి సమానం. 2050 నాటికి వీరి సంఖ్య 20.8 శాతానికి చేరుకుంటుంది. అంటే సంఖ్యా పరంగా 34.7 కోట్ల మంది వృద్ధ జనాభా పెరుగుతుందన్న మాట.



గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా



సోమవారం జమ్మూలో స్కూలు పిల్లలు మహాత్మాగాంధీకి నివాళులర్పించిన దృశ్యం

## ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని హరించివేస్తున్న ట్రూడో

### 'స్పేస్ ఎక్స్' సిఇఒ ఎలాన్ మస్క్ విమర్శ

**ఒట్టావా, అక్టోబరు 2:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు , సిఇఒ ఎలాన్ మస్క్ విరుచుకుపడ్డారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. ఆన్‌లైన్ స్ట్రీమింగ్ కంపెనీలు ఖచ్చితంగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని ఇటీవల ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీన్ని ప్రముఖ జర్నలిస్ట్ గ్లెన్ గ్రీన్‌వాల్డ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి స్పందిస్తూ మస్క్‌పై వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అత్యంత అణచివేతతో కూడిన



ఆన్‌లైన్ సెన్సార్‌షిప్ నిబంధనలు కెనడాలో ఉన్నాయని గ్లెన్ తన పోస్టులో రాసుకొచ్చారు. పాడ్‌కాస్ట్‌లను అందించే స్ట్రీమింగ్ సంస్థలపై నియంత్రణ కోసం ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా కంపెనీలు ప్రభుత్వం వద్ద అధికారికంగా నమోదు చేసుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. దీనిపై మస్క్ స్పందిస్తూ కెనడాలో వాక్ స్వేచ్ఛను అణచివేసేందుకు ట్రూడో ప్రయత్నిస్తున్నారు. సిగ్గుచేటు అని రాసుకొచ్చారు. ఇలా వాక్ స్వేచ్ఛపై ట్రూడో ప్రభుత్వం దాడి చేస్తోందంటూ గతంలోనూ విమర్శలున్నాయి. కొవిడ్ వ్యాక్సిన్లను తప్పనిసరి చేస్తూ 2022 ఫిబ్రవరిలో కెనడా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆదేశాలను అక్కడి ట్రక్కు డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వీరిని అణచివేసేందుకు కెనడా చరిత్రలోనే ట్రూడో తొలిసారి ఎమర్జెన్సీ అధికారాలను అమలు చేశారు. మరోవైపు భారత్, కెనడా మధ్య దౌత్యసంబంధాలు రోజురోజుకీ దిగజారుతున్న విషయం తెలిసిందే. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల హస్తం ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలు ఇరు దేశాల మధ్య నిప్పు రాజేశాయి. వీటిని తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని బలంగా డిమాండ్ చేస్తోంది.

ఈ క్రమంలో భారత్ ఇప్పటికే ఆ దేశవాసులకు వీసా సేవలను నిలిపివేసింది. మరోవైపు భారత్‌లోని కెనడా సీనియర్ దౌత్యాధికారిని తిప్పి పంపింది. ఇక్కడ కెనడా దౌత్య సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవాలని సూచించింది.

## కొంపముంచిన గూగుల్ మ్యాప్ ఇద్దరు డాక్టర్లు మృతి

**తిరువంతపురం, అక్టోబరు 2:** కేరళలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్‌ను అనుసరిస్తున్న కారు ఎడమవైపుకు వెళ్లాల్సి ఉండగా పొరపాటున నేరుగా వెళ్లడంతో కారు పెరియార్



నదిలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డాక్టర్లు మృతి చెందగా మరో ముగ్గురు మాత్రం సురక్షితంగా బయటపడ్డారని పోలీసులు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు డాక్టర్లతో పాటు మరో ముగ్గురు కలిసి హోరువానలో కారులో వెళుతున్నారు. వీరు కొచ్చిన్ నుంచి కొండగల్లూర్ గూగుల్ మ్యాప్ ఆధారంగా తిరిగి వెళుతుండగా వర్షం మరింత జోరుగా కురిసింది. మధ్యలో వారు ఎడమవైపు వెళ్లాలని మ్యాప్ సూచించగా వారు పొరపాటున నేరుగా వెళ్లిపోయారు. ఎదురుగా మొత్తం నీరు కనిపిస్తున్నప్పటికీ అక్కడ రోడ్డు నీటిలో మునిగి ఉంటుందని భావించి కారును అలాగే ముందుకు పోనిచ్చారు. కారు నీటిలోకి వెళ్లిన క్షణాల వ్యవధిలోనే ఒదులోకి జారుకుని పూర్తిగా మునిగిపోయింది. కారు మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు ఫోన్ చేయగా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వారిలో ముగ్గురు మాత్రం చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారని, వారిని స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. మిగిలిన ఇద్దరు మాత్రం ఆ నీటిలో గల్లంతయ్యారన్నారు. గజ ఈతగాళ్లు రంగంలోకి దిగి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా వారిద్దరు అప్పటికే మృతిచెందడంతో మృతదేహాలను మాత్రం వెలికితీశారు. మృతులు అద్వైత్ (29), అజ్మల్ (29) ఇద్దరూ కొచ్చిన్‌లో ఒకే ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.

## మహాత్మునికి దేశ ప్రజల నివాళులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా యావద్దేశం ఆయనను స్మరించుకుంటోంది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తదితరులు సోమవారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీ స్మారకస్థలి వద్ద అంజలి ఘటించారు. భారతీయులతోపాటు పలువురు విదేశీ నేతలు, ప్రతినిధులు కూడా మహాత్ముడి సేవలను గుర్తుచేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ సిద్ధాంతాలు కేవలం ఆలోచనల్లో నుంచి వచ్చినవి కాదని, నిరంతర అభ్యాస ఫలితాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రకారం.. జీవితానికి ఉపయోగపడని తత్వం.. 'ధూళి వంటి నిర్జీవమైనదే'. మహాత్ముడి మాటలు, చేతలు, ఆలోచనల్లో ఐకమత్యమే స్ఫురించేదని, అందుకే ప్రస్తుతానికి కూడా ఆయన ఆలోచనలు మనకు ఉపయోగపడుతున్నాయని ముర్ము అన్నారు.

### జాతిపిత బోధనలు.. మన మార్గాన్ని వెలిగించాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాళులర్పిస్తూ.. గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా, ఆయన బోధనలు మన మార్గాన్ని ఎల్లప్పుడూ ప్రకాశింపజేస్తూనే ఉంటాయని అన్నారు. యావత్ ప్రపంచంపై ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. ఐకమత్య స్ఫూర్తి, దయ వంటి సుగుణాలను మరింతగా వ్యాప్తి చేసేలా ఆయన ప్రేరేపించారని అన్నారు. మహాత్ముడి కలలను సాకారం చేసేందుకు మనమంతా కృషి చేద్దాం.. గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ మన మధ్య ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పెంచుకుందామని, అలాగే యువతరం స్వప్నాలను నెరవేరుద్దామని ప్రధాని అన్నారు. సత్యం, అహింస, సామరస్యంతో భారత్‌ను ఏకం చేసే మార్గాన్ని మహాత్ముడు మనకు చూపించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బాపు జయంతి సందర్భంగా ఆయన శతకోటి వందనాలంటూ ఆయన నివాళులర్పించారు. చిరస్థాయిగా నిలిచిన మహాత్మాగాంధీ జీవితం మనలను కదిలిస్తుందని భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి గాంధీజీకి నివాళులర్పించారు.ఆయన అహింసా సందేశం.. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, న్యాయం కోసం ఓ ఆశాజ్యోతిని గాంధీజీ వెలిగించారన్నారు. మార్టిన్ లూథర్‌కింగ్, అమెరికా పౌర హక్కుల ఉద్యమంపై గాంధీజీ పెనుప్రభావం చూపించారని, ఆయన ఆదర్శాలకు ఎంతశక్తిఉందో చెప్పేందుకు ఇదే నిదర్శనమన్నారు.

## ఢిల్లీ పోలీసుల అదుపులో కరుడుగట్టిన ఐసిస్ ఉగ్రవాది

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కీలక ముందడుగు వేశారు. కరుడుగట్టిన ఐఎస్ఐఎస్ ఉగ్రవాది షానవాజ్ అలియాస్ షఫీ ఉజామా(32)ను అరెస్టు చేశారు. అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా



జాతీయ దర్యాప్తు సంస్థ లోగడే ప్రకటించింది. అతడి తలపై రూ.3 లక్షల రివార్డు ఉంది. పుణె ఐసిస్ మాడ్యూల్ కేసులో ఎన్ఐఏ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నాడు. పుణె పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడి కోసం ఎప్పటి నుంచో వేట కొనసాగుతోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరిని కూడా ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసుటు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన షఫీ ఉజామా వృత్తిరీత్యా ఇంజనీర్, పుణె కేసులో పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడు ఢిల్లీలో తలదాచుకుంటున్నాడు. విదేశాల్లోని వారి ఆదేశాలకు అనుగుణంగా ఉత్తరాదిన ఉగ్రదాడులకు పన్నాగం పన్నినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఐఇడిల తయారీలో వినియోగించే పేలుడు పదార్థాలను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. షఫీ ఉజామా, మరో ఇద్దరిని పుణె మాడ్యూల్ కేసులో కొత్రూడ్ పోలీసులు జులై 18న అరెస్ట్ చేశారు. పోలీసు వాహనం నుంచి షఫీ కిందకు దూకేసి తప్పించుకోగా, ఇన్నాళ్లకు మళ్లీ చిక్కాడు.

## నేడు సిద్దిపేటలో పట్టాలెక్కనున్న రైలు

### ప్రారంభానికి సర్వం సిద్ధం - రోజుకు రెండు మార్లు రాకపోకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న రైలు కల నేటితో సాకారం కానుంది. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి రైల్వే మార్గంలో భాగంగా సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలు ఈనెల 3న ప్రారంభం కానుంది. రైల్వే ట్రాక్, స్టేషన్ల నిర్మాణం పూర్తి కావడంతో సిద్దిపేటకు పుష్-పుల్ డీజిల్ రైలు పట్టాలెక్కనుంది. దశాబ్దాల కాలంగా సిద్దిపేటకు రైలు కూత ఎన్నికల నినాదం మిగిలిపోవడంతో బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి రాగానే సిఎం కెసిఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావులు ప్రత్యేక చొరవ ఫలితంగా పనులు ముమ్మరంగా సాగాయి. సుమారు 1160 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే లైన్ పనులు చేపట్టి పూర్తి చేశారు. సిద్దిపేట నుంచి హైదారాబాద్ 116 కిలో మీటర్ల మేర రైలు ప్రయాణించనుంది. సిద్దిపేట నుంచి ప్రారంభమయ్యే రైలు దుద్దెడ, లకుడారం, కొడకండ్ల, గజ్వేల్, బేగంపేట, పోచారం, మనోహరాబాద్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, బొల్లారం, మల్కాజిగిరి స్టేషన్ల మీదుగా కాచిగూడకు చేరుకుంటుంది. సిద్దిపేటకు రైలు కూత వస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలును ప్రారంభించడానికి సంబంధితశాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. సిద్దిపేట నుంచి ప్రతి రోజు ఉదయం 6-45 గంటలకు, సాయంత్రం 5-45 గంటలకు బయలు దేరి హైదారాబాద్ వెళ్తుంది. ప్రస్తుతం డీజిల్ రైలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రయాణ సమయం 3 గంటలు పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా సిద్దిపేట నుంచి రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిజామాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు త్వరలోనే రూ.150 కోట్లతో



ఎలక్ట్రిఫికేషన్ పనులు ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర అర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి అయితే సిద్దిపేట నుంచి గంటన్నరలోపే రైలు ప్రయాణంలో హైదారాబాద్‌కు చేరుకుంటారని వివరించారు.

త్వరలో సిద్దిపేట నుంచి బెంగూళురు, తిరుపతికి రైలే నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దశాబ్ధాల కాలంగా ఎన్నికల నినాదాలకే పరిమితమైన సిద్దిపేట రైలు కల నెరవేరడంతో మంత్రి హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు.





## యుఎస్‌లోని డెట్రాయిట్‌లో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూసోమవారం వివిధ దేశాల్లో పార్టీ నాయకులు, చంద్రబాబు అభిమానులు నిరసన దీక్ష చేపట్టారు.. యుఎస్ఎలోని ఫిలాన్‌డెల్ ఫియాలో' నారీ ఫర్‌నారా' కార్యక్రమం చేపట్టారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని చంద్రబాబుకు దీక్షకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. అదేవిధంగా డెట్రాయిట్‌లో తెలుగు శ్రేణులు, తెలుగువారు ప్రదర్శన నిర్వహించి చంద్రబాబు కుటుంబానికి తోడుగా మేం ఉన్నామంటూ నినాదాలు చేశారు. చంద్రబాబుకు వెంటనే విడుదల చేయాలని కోరారు. యుకెలోని బ్రిస్టాల్‌లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన చేశారు. లండన్ పార్లమెంట్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 'సత్యమేవ జయతే' దీక్షను చేపట్టారు.. అక్రమంగా అరెస్టయిన చంద్రబాబు రాజ మహేంద్రవరం జైలులో చేసిన దీక్షకు సంఘీ భావం తెలుపుతున్నామని ప్రకటించారు.. ఈ సందర్భంగా లండన్‌ను ఆందోళన చేసిన తెలుగువారిని కలిసినవారిలో యుకెలో భారత రాయబారి దొరైస్వామి, స్థానిక భారత సంతతి ఎంపి వీరేంద్ర శర్మ తదితరులు ఉన్నారు. జర్మనీ సెంట్రల్ లోకేషన్‌లో ప్రతిభ అనే తెలుగు ఉద్యోగి చంద్రబాబు నాయుడు దౌర్జన్యంగా అన్యాయంగా జైలులో పెట్టారని అన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుకోసం ఉద్యమిస్తాం

### సామాజిక న్యాయ జెఎసి అధ్యక్షుడు ప్రొ.ప్రభంజన్‌యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మెడలు వంచైనా సరే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టేందుకు దేశవ్యాప్తంగా బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సామాజిక న్యాయజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 2023-2024లోపు



శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు రిజర్వేషన్‌లు సాధించాలనే సంకల్పంతో 101 మంది మేధావులు, సామాజిక-రాజకీయ ముఖ్యులతో రౌండ్‌టేబుల్ సమావేశం సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని, అన్ని విశ్వవిద్యాలయాల్లో, జిల్లా ప్రధాన కేంద్రాలలలో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించాలని, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ర్యాలీలు నిర్వహించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు కూడా రిజర్వేషన్‌లను కల్పించాలని, కులగణన వెంటనే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. బీసీ రిజర్వేషన్‌లు సాధించుకునేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని 33 జిల్లాల్లోను డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతామని సమావేశం హెచ్చరించింది. ఈ సమావేశంలో వంగా రాములు గౌడ్, మేకపోతుల నరేందర్‌గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, పిట్ల నాగేశ్‌ముదిరాజ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, వెన్నెపూజ పరుశురాజ్, సోగరా బేగం, దాసోజు లలిత, రోజా నేతా, ఆకుల పద్మ,నాగుల శ్రీనివాస్‌యాదవ్, ఎలిచాల దత్తాత్రేయ, నిమ్మల వీరన్న, బాలాజీ నాయక్, మేడి రమణ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## విమాన ప్రమాదంలో భారతీయ బిలియనీర్ సహా ఆరుగురు దుర్మరణం

**హరారే, అక్టోబరు 2:** జింబ్వాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన బిలియనీర్, ఆయన తనయుడితో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. భారత్‌కు చెందిన హర్పాల్‌సింగ్ రంధావా రియోజిమ్ పేరుతో మైనింగ్ కంపెనీని నిర్వహిస్తున్నారు. అలాగే నికెల్, రాగి తదితర లోహాలను శుద్ధి చేస్తుంటారు. జింబావ్వే రాజధాని హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళుతుండగా ప్రైవేట్ జెట్‌లో వెళుతున్న సమయంలో మషావా ప్రాంతంలో విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఆరుగురు మరణించారు. ఈ ఘటనకు గురైన విమానాన్ని సెసెనా 206గా గుర్తించారు. ఈ సింగిల్ ఇంజిన్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, సాంకేతిక లోపంతో విమానం గాల్లో ఉన్న సమయంలోనే పేలిపోయినట్లు తెలుస్తున్నది. ఈ ఘటనలో హర్పాల్‌తో పాటు ఆయన తనయుడు, మరో



నలుగురు మృతి చెందారని రంధావా స్నేహితుడు, సినీనిర్మాతల హోప్‌వెల్ చినోనో తెలిపారు. అలాగే కంపెనీ సైతం ఓ ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రమాదానికి కారణాలను తెలుసుకుంటున్నట్లు పేర్కొంది.

## దేశంలో కరోనా తాజా కేసులు -36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,874కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,411మంది కోలుకోగా 431మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,616కి చేరగా, 80,22, 919మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,308కి చేరింది.అందులో 68,35, 244మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

## చర్చిపైకప్పు కూలి 10 మంది మృతి - 60 మందికిపైగా గాయాలు



**మెక్సికో, అక్టోబరు 2:** మెక్సికోలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ చర్చి పైకప్పు కూలి పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందది తీవ్రగాయాలపాలయ్యారు. తామౌలిపాస్ రాష్ట్రం సియుడాడ్ మదెరో నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక శాంటాక్రూజ్ చర్చి లో 100 మందికి పైగా స్థానికులు ప్రత్యేక ప్రార్థనలోన్ల పాల్గొన్నారు. ఆ సమయంలో చర్చి పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది అతీవ్రంగా గాయపడ్డారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రంగంలోకి దిగిన సహాయ బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## బీహార్‌లో ఒబిసి, ఇబిసిలే 63 శాతం - కులగణన సర్వేలో వెల్లడి

**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లో కులగణన సర్వే నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిపి రాష్ట్ర జనాభాలో 63 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ రిపోర్టును రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. తాజా నివేదిక ప్రకారం బీహార్ రాష్ట్ర జనాభా దాదాపు 13.07 కోట్లు. వీరిలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతంగా ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారి వాటా 27.13 శాతంగా తేలింది. కులాలవారీగా చూస్తే ఒబిసి వర్గానికి చెందిన యాదవుల జనాభా అత్యధికంగా ఉందని నివేదిక తెలిపింది. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరి వాటా 14.27 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. షెడ్యూల్డ్ కులాల జనాభా 19.7 శాతం. షెడ్యూల్డ్ తెగల జనాభా 1.7 శాతంగా నమోదైంది. జనరల్ కేటగిరీకి చెందిన వారి జనాభా 15.5 శాతంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ గత ఏడాది జూన్‌లో ప్రకటించారు. ఈ యేడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది.



రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పాట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. కులగణన నివేదిక నేపథ్యంలో అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు నితీశ్‌కుమార్ సోమవారం మీడియాతో అన్నారు.

## పాలమూరు ప్రజాగర్జన సభ దిగ్విజయంతో

# వణుకుతున్న కెసిఆర్ ఫ్యామిలీ

### బిజెపి ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలమూరు ప్రజా గర్జనసభ దిగ్విజయం కావడంతో కెసిఆర్ అండ్ ఫ్యామిలీ వణికిపోతున్నారని బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రూ.13500కోట్లతో తెలంగాణలో అభివృద్ధి కారన్యరకమాలు ప్రారంభిస్తే బిఆర్ఎస్ నాయకులు రాజకీయంగా నష్టపోతామనే దురుద్దేశంతో జీర్ణించు కోలేక పోతున్నారన్నారు. తమది కుటుంబ పార్టీయేనని చెప్పుకుంటున్న మంత్రి కెటిఆర్, తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్రంలోని నిరుద్యోగులు, పేద ప్రజలు, మహిలలు తమ కుటుంబ సభ్యులు కాదా అంటూ ప్రశ్నించారు. ప్రపంచంలో జి 20 సమావేశాలు, చంద్రయాన్ 3 విజయవంతం, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ చట్టం తీసుకుని వచ్చిన మోడికి దన్యవాదాలు తెలిపేందుకు మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చిన బ్రహ్మరథం పట్టారన్నారు. మోడీ సభ విజయవంతం కావడంతో కెటిఆర్ మొదటు హరీష్‌రావు, కవిత వరకు కల్వకుంట్ల కుటుంబం మొత్తం బిత్తరపోయిం దన్నారు. తమకాళ్ల కింద భూమి కదిలిపోతున్నట్లు కెసిఆర్ అండ్ ఫ్యామిలీ వణికిపోతున్నారన్నారు. ప్రధానిపై కనీసం గౌరవం లేకుండా సోయితప్పి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసింది మీరే అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కాకుండా సామాన్యులు, బిసి, ఎస్సీ, ఎస్టీ వ్యక్తులు ఎవరు లేరా అన్నారు. యువతతో ఉద్యోయాలు ఇవ్వకుండా, పోడు భూముల పేరుతో అటవీ బిడ్డలపై కేసులు పెడుతున్నారన్నారు. తెలంగాణలో మద్యం ఏరులై పారుతుందన్నారు. మోడి ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లతో తెలంగాణలో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. కుటుంబ, అవినీతి పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్ మేలు చేకూర్చేందుకు పనిచేస్తున్నాయన్నారు. బూటకపు మాటలతోన ప్రజలను మభ్యపెట్టేందుకు రానున్న రోజుల్లో కల్వకుంట్ల ప్రభుత్వం కూలిపోవడం ఖాయం అని, తెలంగాణ కాషాయ జెండా రెపరెపలాడం ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో విస్తృతంగా పర్యటించి, రాష్ట్రాన్ని కాపాడు కుంటా మన్నారు. మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. మంగళవారం జరగనున్న జనగర్జన సభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.



ఉపాధ్యాయ దంపతులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## స్పౌజ్ బదలీల కోసం

# ఉపాధ్యాయ దంపతులు, పిల్లలు మౌనదీక్ష

## అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దంపతులను ఒకే చోటకు బదలీ చేయాలని డిమాండ్ చేస్తూ తమ పిల్లలతో ఉపాధ్యాయులు సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట మౌనదీక్షకు పూనుకున్నారు. తెలంగాణ రాష్ట్ర స్పౌజ్ ఫోరం ఆధ్వర యంలో జరిగిన ఈ మౌన దీక్షకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది ఉపాధ్యాయ దంపతులు, వారి పిల్లలు పాల్గొన్నారు. పిల్లల ప్లకార్డులను చేబూని అమ్మా, నాన్నలను కలపాలని, హెచ్‌ఆర్ఎ అవసరం లేదని కలిపి ఉంచితే చాలని, ఎన్నికల నోటిఫికేషన్ లోపే సమస్యను పరిష్కారించాలని, సిఎం కెసిఆర్ అంకుల్ న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నినదించారు. దీంతో పోలీసులు ఉపాధ్యాయ దంపతులను అరెస్టు చేయడానికి ప్రయత్నించగా పిల్లల ఎడుపులు, అరుపులు వింటూ వారిని చూస్తుంటే చూపరుల హృదయాలు కదిలించాయి. పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు ఉపాధ్యాయ దంపతులతోపాటు పిల్లలను కూడా అరెస్టు చేశారు. పోలీస్ వాహనాల్లోకి ఎక్కించుకుని తీసుకుపోయారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు, ఉపాధ్యాయులకు వాగ్వివాదం జరిగింది. అంతేకాకుండా తొక్కిసలాట జరిగింది. ఈ సందర్భంగా స్పౌజ్ ఫోరం అధ్యక్షుడు వివేక్, కో-కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ గడిచిన 22 నెలలుగా ఉపాధ్యాయ దంపతులు కుటుంబాలకు, పిల్లలకు దూరమై సుదూర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నారని మానసికంగా, శారీరకంగా అలసిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వందల కిలోమీటర్లు ప్రయాణాలు చేయలేక కుటుంబాలను చూసుకోలేక వయోధికమైన తల్లిదండ్రులకు అసరాగ నిలబడలేక, మనసికంగా కృంగి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌజ్ బదిలీలను వెంటనే జరపాలని వారు డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ హాయాంలోనే అన్ని వర్గాల్లో ఆనందం

## కొల్లూర్‌లో మూడో విడత డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ

## పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**రామచంద్రాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో సంతోషంగా ఉన్నారని పశుసంవర్దక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం



డబుల్‌బెడ్ ఇంటి పత్రాలను అందచేస్తున్న పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్ కేసిఆర్ నగర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్‌చెరు, నాంపల్లి, గోషామహల్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన 6067 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు రాండమైజేషన్ పద్దతిలో నిర్వహించిన పంపిణి కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యదవ్, పటాన్‌చెరు, ఖైరతాబాద్ శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, దానం నాగేందర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోస్,లు ముఖ్య అతిథులుగా హాజరై లబ్దిదారులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ డబుల్‌ఇండ్లను కట్టి పేదలకు నయా పైసా తీసుకోకుండా అందచేసిన ఘనత భారత దేశంలో ఒక్క కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. గ్రేటర్ పరిధిలో ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతోనే డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి అందచేశామన్నారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క జిహెచ్ఎంసి పరిధిలో డబుల్ ఇండ్లు ఎక్కడున్నాయని వెటకారంగా మాట్లాడారని, 9600 కోట్ల రూపాయలతో కట్టిన డబుల్ ఇండ్లను మూడు పర్యాయాలు లబ్దిదారులకు ఇండ్లు కేటాయించినా కాంగ్రెస్‌కు కానరావడం లేదా అన్ని ప్రశ్నించారు. కేసిఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**● ములుగులో 200 మంది అధికార పార్టీలోకి..**

**ములుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు సోమవారం బిఆర్ఎస్‌లో చేరారు. ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగు జడ్పీ చైర్మన్, బడే నాగజో ్యతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ల సమక్షంలో సుమారు 200 మంది చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే పొట్లాపూర్ సర్పంచ్ కుమ్మతి లతా అంకిరెడ్డి, ఐదుగురు వార్డు సభ్యులతో పాలు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అనుచరులకు బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ మద్ది రజిత సంపత్, ముఖ్య నాయకులు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నారని, కేసిఆర్ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ, పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఇస్తున్న కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాలు పేదల అభివృద్ధికి తోడ్పాడుతునా ్నయని పేర్కొన్నారు. కేసిఆర్ ములుగు నియోజకవర్గంలో నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపారని, ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని నాగజ్యోతి కోరారు. కాం గ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను తిరుగుతున్నారని వారి మాటలు నమ్మవద్దని ఆమే తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకు తీరుతామని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మద్ది రాజేందర్, కొమురవెల్లి, కోడూరి సతీష్, యువరాజ్, రమేష్, జెట్టి బిక్షపతి, గుండెబోయిన చిన్న రాజన్న, నాగరాజు, రాజన్న, నగరబోయిన సదయ్య, రమేష్, ధర్మారావు, సాంబమూర్తి, అప్పని సంతోష్, కట్టక్క, బత్తుల సుజాత, గండ్రకోట కవిత, పండుగ సంధ్య, సమ్మయ్య, సరిత, వసంత, సరోజన, కళావతి, కావటి రాజేందర్, నూనేటి రమ, కన్నెబోయిన రాజన్న, సారయ్య, గండ్రకోట అశోక్, ఐలయ్య తదితరులు చేరగా, బిజెపి పార్టీ నుండి జగ్గన్నపేట మాజీ సర్పంచ్ జెరిపోతుల బుచ్చయ్యను నాగజ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అలాగే పొట్లాపూర్ గ్రామ



సర్పంచ్ కుమ్మతి లతా అంకిరెడ్డి, 1వ వార్డు సభ్యులు ధనసరి సమ్మక్క, 3వ వార్డు సభ్యులు పాలడుగుల రాకేష్, 4వ వార్డు సభ్యులు లావుడియా యుగెందర్, 5వ వార్డు సభ్యురాలు కన్నెబోయిన సాంబలక్ష్మీ, 6వ వార్డు సభ్యులు పాలడుగు మురళిలు కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు అజ్మీర ధరంసింగ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు ఆదిరెడ్డి, బుల్లెట్ ఓదెలు, బైకాని సాగర్, సానికొమ్ము దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమకారులకు 10 ఎమ్మెల్యే, 2 ఎంపి సీట్లు ఇవ్వాలి

### అన్ని పార్టీలకు తెలంగాణ స్టూడెంట్ జెఎసి డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ సాధన కోసం త్యాగాలు చేసిన విద్యార్థి ఉద్యమకారులకు



విద్యార్థి డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న రుద్రలింగస్వామి, భద్రి, గాదె వెంకట్ తదితరులు

అన్ని రాజకీయ పార్టీలు డిక్లరేషన్ ప్రకటించాలని తెలంగాణ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రుద్ర లింగస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించిన విద్యార్థి ఉద్యమకారులకు ప్రతి రాజకీయ పార్టీ నుంచి 10 ఎమ్మెల్యే టికెట్లు, 2ఎంపి సీట్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాలనలో 2మంత్రి పదవులు,నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా పార్టీ పదవుల్లో రాష్ట్ర ,జిల్లా స్థాయిలో కీలకమైన పదవులు ఇచ్చి రాజకీయంగా యువతను ప్రోత్స హించాలన్నారు. అలాగే అమరవవీరుల కుటుంబాల నుంచి ఒకరికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ కంచర్ల భద్రి, వర్కింగ్ చైర్మన్ గాదె వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్వాయి నగేష్, పాపారావు, అశోక్ నాయక్, మాతంగి ఓదెలు, లెనిన్ రాజ్, నవీన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల ప్రచారానికి

# కెటిఆర్, హరీశ్, కవితలే బ్రాండ్ అంబాసిడర్లు

**అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వారికి సన్మానం చేస్తాం!**

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి మల్లు రవి**

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు బ్రాండ్ అంబా సిదర్ లాగా బిఆర్ఎస్ యువనేతలు కెటిఆర్, కవిత, హరీష్‌రావులు ప్రచారం చేస్తున్నారని మేము చెప్పలేనంతగా ఎక్కువ ప్రచారం చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపి మల్లురవి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధకారంలోకి రాగానే బిఆర్ఎస్ యువత్రయంకు వందరోజుల్లోనే సన్మానం చేస్తామని మల్లు రవి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గ్యారెంటీలపై చర్చజరుగుతుందని అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని ఆయన తెలిపారు. విచిత్రమైన పరిస్థితి ఏమంటే మాకంటే ఈ పథకాలను బిఆర్ఎస్ నేతలు ఎక్కువగా ప్రజల్లోకి తీసుకొని వెళ్ళుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అందుకు ధన్యవాదాలు కూడా తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు దేశంలో ఎక్కడైనా అమలు చేసినామని కర్నాటకలో కూడా అమలు చేశామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కర్నాటకలో హామీల అమలుపై మీకు ఎవరికైనా అనుమానం వుంటే బస్ ఏర్పాటు చేస్తాం వెళ్ళి చూసి రండిఅని బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్,ఐటి మంత్రి కెటిఆర్ టిపిసిసి అధ్యక్షుడిని వాడు వీడు అని నోరు పారేసుకోవడం ఆయన స్థాయికి తగదని రవిహితవు చెప్పారు. టిపిసిసి చీఫ్‌పై ఆరోపణలు అసత్యాలని ఆయన అన్నారు. కెటిఆర్ మాట్లాడే భాష విధానం బాగాలేదు అని ఆయన అన్నారు.

# 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి

### తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికులకు 75శాతం ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో స్థానికులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 75శాతం రిజర్వేషన్లు సాధించుటకు ఈవేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టిన గడ్డపైన




సమావేశంలో మాట్లాడుతున్న మందడి యాదిరెడ్డి, నాగేశ్వర్ తదితరులు

తెలంగాణ బిడ్డలు నిర్లక్ష్యానికి అత్యంత దారుణమైన వివక్షకు గురవుతున్న నేపథ్యంలో 2006లో దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో టిపియుఎస్‌సభ్యులు అత్యంత క్రియాశీలకంగా పాల్గొని పోలీస్ కేసులు ఎదుర్కొని,యాజమన్యాల బెదిరింపులకు తట్టుకుని రాస్తారోకోలు, మూనవహారాలు, ధర్నాలు, సకలజనుల సమ్మె ,మిలియన్‌మార్చ్ వంటి కార్యక్రమాల్లో భాగస్వాములైందన్నారు.

అయితే రాష్ట్ర ఏర్పాటు పూర్తయ్యాక త్యాగాల పునాదులపై నిర్మించబడ్డ స్వతంత్ర్య తెలంగాణ తిరిగి స్వార్థ పరుల చేతికే చిక్కిందని ఇప్పటివరకు ప్రైవేట్ ఉద్యోగులకు సంబంధించిన నిర్ణయాలు ప్రభుత్వమేమీ తీసుకోలేదని కావున రాష్ట్ర ప్రభుత్వానికి అనుబంధంగా కొనసాగిన టిపియూఎస్ మద్దతును విరమించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాగేశ్వర్, సోమ వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, బొమ్మ ప్రవళిక, మహేందర్, సుదీర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములపై దళితులకు పూర్తి హక్కు దఖలు పరచాలి

**కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి నిరాహారదీక్ష**

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** అసైన్డ్ భూములు దళితులకు ప్రభుత్వం ఇచ్చి నవి తిరిగి ప్రభుత్వాలు తీసుకోకుండా పూర్తిగా హక్కు దఖలు పరచడానికి చట్టం చేయాలని కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దళిత భూముల సంరక్షణ కోసం కోదండరెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్ వద్ద గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా ఉపవాస దీక్షను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో దళితులకు ఇచ్చిన భూములు ఇప్పటి ప్రభుత్వం అవసరాల కోసం అంటూ బలవంతంగా లాక్కొని బడా కంపెనీలకు కట్టబెడుతుందని ఆరోపించారు. అజామబాద్ ఏరియాలో భూములు కూడా లాక్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలో తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, అద్దంకి దయాకర్, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు,మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీమంత్రి పుష్పలీల, కాంగ్రెస్ నాయకురాలు వరలక్ష్మీ, ఖైరతాబాద్ డిసిస రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మహాత్మాగాంధీ, శాస్త్రికు ఘననివాళి**

**టిపిసిసి రేవంత్‌రెడ్డి హాజరు**

జాతిపిత మహాత్మాగాంధీ, 154జయంతి, స్వర్గీయ ప్రధానమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రీ 119 జయంతి పురస్కరించుకొని గాంధీభవన్‌లో ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. గాంధీ,శాస్త్రీ చిత్రపటాలకు పూల మాలవేసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు అనేకమంది హాజరై గాంధీకి నివాళ్ళు అర్పించారు.

# అత్యున్నత ప్రమాణాలతో తెలంగాణ విద్యారంగం

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** దేశంలోనే విద్యారంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్న రాష్ట్రం తెలంగాణ అని విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆవరణలో 20 కోట్లతో నిర్మించ తలపెట్టిన బాలికల విద్యార్థుల వసతి గృహ సముదాయ భవనానికి స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎంతో పురాతనమైనదని, ఎంతో మంది ఇక్కడ కోచింగ్ తీసుకుని అత్యున్నత స్థాయికి ఎదగటం మనకెంతో గర్వకారణమని అన్నారు. మన ముఖ్యమంత్రి దృష్టికి ఏ సమస్య తీసుకువెళ్లినా బాగా ఆలోచించి, భవిష్యత్ తరాలకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని, అందులో భాగంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ వసతి గృహ భవన నిర్మాణానికి 20 కోట్లు కేటాయించటం జరిగిందని తెలిపారు. మన ముఖ్యమంత్రి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్యలను పరిష్కరిస్తూ, విద్యారంగాన్ని అభివృద్ధి చేయటం అభినందనీయమని కొనియా డారు. గత తొమ్మిది సంవత్స రాలలో తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో పెను మార్పులు తెచ్చారని గుర్తుచేశారు.

యావత్ దేశం విద్యారంగంలో తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి అహర్నిశలూ కృషి చేస్తూ, అనేక నిధులు కేటాయిస్తున్నారని, అందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. భవన నిర్మాణానికి అదనపు నిధులు అవసరమైతే ప్రభుత్వం తరఫున అందించటానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఇంత మంచి వ్యాయామ కళాశాల ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉండటం, ఈ కళాశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చొరవ తీసుకుని నిధులు కేటాయించటం అభినందనీయమని కొనియాడారు. ఈ కళాశాల నుండి ఎంతో మంది పోలీస్‌లు, పిఈటీలు, స్పోర్ట్స్ మెన్‌లు తయారవటం యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ దేవికారాణి, కమీషనర్ దేవసేన, ఎంఎల్‌సీ రఘోత్తంరెడ్డి, ఆర్‌జేడీ లింగయ్య, వైస్ ఛాన్స్‌లర్ రాథోడ్, ప్రిన్స్‌పాల్ కే.రాంరెడ్డి, బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.




శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

## దేశ స్వాతంత్ర్యానికి గాంధీజీ అందించిన సేవలు అమూల్యం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** మహాత్మాగాంధీ 154వ జయంతి(అక్టోబర్1) సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారికి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యానికి,చేసిన త్యాగాలను సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు.సత్యమేవ జయతే అని విశ్వాసం ప్రేరణగా, దేశ ప్రజలను గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాలు స్ఫూర్తి,తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ,అనంతర స్వరాష్ట్ర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. వ్యవసాయం, సాగునీటి రంగాల అభివృద్ధితో,వృత్తులను చేసే కులవృత్తులతో బలోపేతమైన గ్రామీణ ఆర్థికాభివృద్ధితో,ఆసరాసందుకుంటున్న పేదల,పెద్దల చిరునవ్వులతో... గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతి రూపాలుగా నిలిచాయని సిఎం అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను,కార్యాచరణను జీవన విధానంలో భాగం చేసుకుని స్వీయ నియంత్రణ, అనుసరణలతో ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు.



## 'అరసం' తెలంగాణ కమిటీ కొత్త కార్యవర్గం

### గౌరవ అధ్యక్షుడుగా ఆర్వి రామారావు, అధ్యక్షుడుగా పి.వీరస్వామి ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలోని డాక్టర్ సి.నారాయణరెడ్డి నగర్ ప్రాంగణంలో(తెలంగాణ సారస్వత పరిషత్తులో)రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ అభ్యుధయ రయితల సంఘం(అరసం) రాష్ట్ర మూడవ మహాసభ చివరి రోజు రాష్ట్ర కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ అరసం గౌరవ అధ్యక్షులుగా ఆర్.వి.రామారావు అధ్యక్షులుగా పల్లేరు వీరస్వామి,అధ్యక్షవర్గంగా ఏటుకూరి ప్రసాద్, ఎస్వీ సత్యనారయణ, కందిమళ్ల ప్రతాప్ వేల్పుల నారాయణ, వి.వీరాచారి, కాలువ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రాపోలు సుదర్శన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నిధి బోమ్మగాని నాగబూషణం, బండారు సుజాత శేఖర్,చందనాల సుమిత్ర,గులాబీల మల్లారెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శిగా కెవిఎల్, కార్యదర్శులుగా కమలారెడ్డి, పలేశ్వరం, వెంకటేష్, మద్దిలేటి, కోశాధికారిగా తిరుపాల్ ప్రతినిధులు ఎన్నికయ్యారు. భాషా సంస్కృతిక వ్యవహారాలను అకాడమీలన్నింటిని తెలుగు భాషా కమిషన్ తదితర వాటిని పటిష్టపర్చి అందుకు తగిన నిధులను మంజూరు చేయాలని మహాసభ తీర్మానం చేసింది. రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలను క్రమంగా నిర్వీర్యం చేస్తూ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తూ,పేదలకు విద్యను దూరం చేయడాన్ని తప్పుపట్టింది. తక్షణమే విశ్వ విద్యాలయాలలో ప్రభుత్వ రంగ పాఠశాలలో తగినంత బోధన, బోధనేతర సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.తెలుగు మాధ్యమాన్ని పాఠశాల స్థాయి నుండి నిర్వీర్యం చేయడం బాషకు ద్రోహం చేయడమేనని వ్యాఖ్యానిచ్చింది. ప్రగతిశీల వైపు శాస్త్రీయ చరిత్ర దృక్పథాన్ని పయనించే విద్యావ్యవస్తను నిర్మించాలని తీర్మానం చేశారు. విచ్చలవిడిగా ప్రచారమవుతున్న మూర్ఖత్వ మూడత్వ భావాలు,మహిళలకు అట్టుడుగు వర్గాలను తక్కువ చేయడాన్ని ఖండించింది. వీటిని వెంటనే నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలో కాలువ మల్లయ్య అరసంలో చేరుతున్నట్లు అఃలభారత అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ స్వాగతించారు.ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిసితుల్లో సాహిత్య ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కవులు,రచయితలు సమయం కేటాయించాలన్నారు. భారత దేశ స్వాతంత్ర్య,తెలంగాణ సాయుధ పోరాటంలో పాటనే ప్రధానమని,ఆ తర్వాత నాటకం ప్రధానపాత్రను పోషించిందని,తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆయాచితం శ్రీధర్ అన్నారు.తెలంగాణ సాధనలో తొలి,మలి దశల సాహిత్యం అనే అంశంపై సదస్సు జరిగింది.అరసం రాష్ట్ర కార్యదర్శి కె.వి.ఎల్ సభాధ్యక్షతన జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటం,తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాట,నాటకం, ఆట ప్రధాన పాత్రను పోషించిందన్నారు. నిజాం ప్రభుత్వం, ప్రజల మధ్యనే పోరాటం జరగిందని, దీనిని కొందరు వక్రీకరిస్తున్నారని తెలిపారు. వేముల ప్రభాకర్ సంపాదకత్వంలో ముద్రించిన రాఘవ పట్టణం రామసింహాకవి,ఆత్మకథను ఆయాచితం శ్రీధర్,కాలువ మల్లయ్య సంయుక్తంగా ఆవిష్కరించారు.అరసం రాష్ట్ర కోశాధికారి సోమశిల తిరుపాల్ వచనా సంపుటి తరమెల్లిపోతుంది.అనే పుస్తకాన్ని పెనుగొండ లక్ష్మినారాయణ ఆవిష్కరించారు. ఈ సదస్సులో అతిధులకు ఎం.శంకర్ నారాయణ స్వాగతం పలుకగా అరసం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జి.చంద్రమోహన్‌గౌడ్ వందన సమర్పణ చేశారు.

## అంగన్‌వాడీల సమ్మె కొనసాగిస్తాం

### విరమణ చేసినట్లు ప్రభుత్వం తప్పుడు ప్రచారం

### రేపు చలో హైదరాబాద్‌కు తరలి రండి

### టీచర్ల, హెల్పర్ల యూనియన్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె విరమిస్తున్నట్లుగా వచ్చిన వార్తలను యూనియన్ ఖండించింది. సమ్మె విరమించడానికి అంగన్వాడీలు ఒప్పుకున్నట్లుగా, అంగన్వాడీలపై ప్రభుత్వం వరాల జల్లు కురిపించినట్లుగా మీడియాలో ప్రభుత్వం తప్పుడు వార్తలను ప్రసారం చేయిస్తోందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇలాంటివి నమ్మొద్దని, ఎప్పటిలాగేనే సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు. తమ సమస్యలను చెప్పేందుకు ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును ఆదివారం ఉదయం కలిశామన్నారు. పీఆర్సీ లో చేర్చడం వల్ల అంగన్వాడీలకు లాభం ఏమిటో, ఎంత శాతం మేర జీతాలు పెంచుతారో అనే అంశాలపై మంత్రి స్పష్టమైన హామీ ఏదీ ఇవ్వలేదని వెల్లడించారు. మిగిలిన సమస్యలపై కూడా ఆయన సరైన హామీ ఇవ్వనందున సమ్మె కొనసాగించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ఇదివరకే నిర్ణయించిన ప్రకారం ఈ నెల 4వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## పీర్జాదిగూడలో బాలికపై అత్యాచారం!

**బోడుప్పల్, అక్టోబరు 2, ప్రభాతవార్త :** చాక్లెట్ ఆశ చూపి ఓ యువకుడు(32) బాలిక(7)పై అత్యాచారానికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. గాంధీ జయంతి రోజునే ఈ ఘటన జరుగడం దారుణం. మేడిపల్లి సిఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కోర్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న బాలికకు చాక్లెట్ ఆశ చూపి అదే ప్రాంతంలో జిమ్‌లో పనిచేస్తున్న యువకుడు బాలికను జిమ్‌లోకి తీసుకెళ్లి బలాత్కారానికి పాల్పడ్డాడని ఫిర్యాదు అందినట్లు తెలిపారు. జిమ్‌లో నుండి బాలిక అరుపులు విన్న ఆమె తల్లి, స్థానికులు లోపలికి వెల్లి బాలికను కాపాడి, యువకునికి దేహశుద్ధి చేశారు. అనంతరం మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు అత్యాచారం, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం బాలికను ఆసుపత్రికి తరలించారు.

# గాంధీ విధానాలకు తూట్లు పొడుస్తున్న బిజెపి

### తెలంగాణ ప్రజలు కెసిఆర్‌నే నమ్ముతారు

### గల్లీ స్థాయి వ్యక్తిలా వ్యవహరించిన పిఎం మోడీ

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** గాంధీ విధానాలకు బిజెపి తూట్లు పొడుస్తోందని రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని విమర్శించారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. గాంధీ సిద్ధాంతాలతో తెలంగాణను ముఖ్యమంత్రి కెసిఆర్ సాధిం చారని అన్నారు. మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా నేడు తెలంగాణలో పల్లెలు మారాయని చెప్పారు. తెలంగాణ గాంధీగా సిఎం కెసిఆర్ అభివర్ణించారు. సోమవారం బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.గాంధీ సినిమాను దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యార్థులకు రాష్ట్రంలో ప్రదర్శించి జాతిపిత గురించి మరింతగా తెలిసేలా చేశామన్నారు. గాంధీ స్ఫూర్తి మాదయితే గాడ్సే స్ఫూర్తితో బిజెపి నేతలు వెళుతున్నారని తెలిపారు. నకిలీ గాంధీలు కాంగ్రెస్‌లో ఉన్నారని, నిన్న పిఎం మోడీ అబద్ధాలు అలవోకగా మాట్లాడా రన్నారు. మోడీ వంటి వ్యక్తి గల్లీ నాయకుడి స్థాయిలా వ్యవహరించారని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల ద్వారా ఒక చుక్క నీరు పారలేదని మోడీ నిస్సిగ్గుగా మాట్లాడారని, ఇంత కన్నా అబద్దం మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. మా ప్రాజెక్టుల నుంచి నీళ్ల రాకపోతే ఇన్ని లక్షల టన్నుల ధాన్యం ఎలా పండిందని,వరి విస్తీర్ణంలో రెండో స్థానానికి ధాన్యం ఉత్పత్తిలో మొదటి స్థానానికి నీళ్ల ఇవ్వనిదే చేరామా అని ప్రశ్నించారు. మోడీకి బిజెపి నేతలు తప్పుడు స్క్రిప్ట్ రాసి ఇచ్చారు. కనీసం నిజామాబాద్‌లోనైనా స్క్రిప్ట్ సరి చేసి మాట్లాడండి అని సూచించారు. రైతు ఆత్మహత్యలపై కేంద్ర మంత్రి తోమర్ ఓ మాట చెబితే ప్రధాని మరో మాట చెప్పారు. అందరూ నవ్వుకుంటున్నారని, ప్రధాని నిజామాబాద్‌లోనైనా నిజాలు మాట్లాడాలని పేర్కొన్నారు. మా రైతుబంధుకు మీ కిసాన్ సమ్మాన్ నిధికి పోలిక ఎక్కడ, రైతుబంధు ద్వారా ఇప్పటికే మేము 75వేల కోట్లు రైతుల అక్కౌంట్లలో వేశామని,కేంద్రం వేసింది రూ.10వేల కోట్లు మాత్రమేని తెలిపారు. అవినీతి గురించి మోడీ మాటలు వద్దు దర్యాప్తు సంస్థలు మీ జేబు సంస్థలు... విచారణ చేసుకోండి అని సవాల్ చేశారు. బిజెపి అంటే బిజినెస్ జనతాపార్టీ, పసుపు బోర్డుపై తొమ్మిదేళ్లుగా మొత్తుకుంటే ఇప్పుడు ఎన్నికల ముందు మోడీ ప్రకటన చేశారన్నారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఎప్పుడో ఇవ్వాల్సింది... ఇప్పుడు ప్రకటించారని, గిరిజన విశ్వవిద్యాలయానికి కెసిఆర్ ప్రభుత్వం భూమి ఇవ్వలేదని మోడీ అబద్దాలు మాట్లాడారన్నారు. మోడీ మాట్లాడింది తప్పు అని ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. తెలంగాణ పట్ల బిజెపి ది కపట ప్రేమ, బీఆర్ఎస్‌ది అసలైన ప్రేమ అని, ప్రధాని పదవిలో ఉండి ఇన్ని అబద్దాలు మాట్లాడిన వ్యక్తి మోడీ మాత్రమేనని తెలిపారు. గతంలో బిజెపికి వంద సీట్లలో డిపాజిట్లు పోయాయని ఈసారి కూడా తప్పదన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీపైనా పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలిస్తే కొత్త పథకాలను ఇస్తా నని చెబుతోందని, ముందు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో పథకాలను అమ లు చేయాలని పల్లా సూచించారు. కాంగ్రెస్ ఎన్ని గ్యారెంటీలు ఇచ్చి నా మోడీ ఎన్నిఅబద్ధాలు మాట్లాడినా ప్రజలు కెసిఆర్‌నే నమ్ముతారని ధీమా వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

### మావోయిస్టు పార్టీకి నిధులు చేరవేస్తున్నారనే ఆరోపణలపై హక్కుల నేతల ఇళ్లల్లో తనిఖీలు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ, ఆ పార్టీ నేతలకు నిధుల చేరవేస్తున్నారనే ఆరోపణలపై తెలుగు రాష్ట్రాలలో పౌర హక్కుల సంఘాల నేతలు, న్యాయవాదులు, మహిళా సంఘాల నేతల ఇళ్లపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారులు సోమవారం నాడు 60 చోట్ల సోదాలు నిర్వహించారు. సాయుధ పోలీ సుల పహారా మధ్య ఈ తనిఖీలు జరగడం ఆయా ప్రాంతాలలో కలకలం రేపాయి. ఇంతకు ముందు ఎపిలో ఓ నర్సును మావోయిస్టు పార్టీలో బలవంతంగా చేర్పిం చారనే ఆరోపణలపై ఎన్ఐఎ అధికారులు ఏడాదిన్నర క్రితం పలుమార్లు ఎపి, తెలంగాణలో న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మావోయిస్టు పార్టీ మాజీ స భ్యుల ఇళ్లలో సోదాలు జరపడం తెలిసిందే. ఈ సందర్భంగా కొందరిని ఎన్ఐఎ అధికారులు అప్పట్లో అరెస్టు చేశారు. ఆ ఘటనలు మరువక ముందే సోమవారం నాడు హైదరాబాద్, వరంగల్, నెల్లూరు, తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపురం, రాజమండ్రి సహా మరికొన్ని ప్రాంతాలలో ఉదయం ఆరు గంటల నుంచి ఎన్ఐఎ అ ధికారులు సోదాలు చేబట్టారు. హైదరాబాద్‌లో అమరుల బంధుమిత్రుల సంఘం నేత భవాని, న్యాయవాది సురేష్ ఇళ్లలో నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించారు. వరంగల్ లోని హంటర్ రోడ్డులో చైతన్య మహిళా మండలి సభ్యులు, అనిత, శాంతమ్మ ఇళ్లలో తనిఖీలు చేబట్టారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు వారి ఇళ్ల బయట పహారా కాయగా పరిసర ప్రాంతాలలో ఎవరినీ రానివ్వలేదు. ఇదే సమయంలో ఎన్ఐఎ అధికారులు సోదాల సమయంలో కొన్ని పత్రాలతో పాటు మావోయిస్టు పార్టీకి స ంబంధించిన సాహిత్యం, ఇంకొన్ని పత్రాలను జప్తు చేశారు. ఎపిలోని నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్‌పేటలో హక్కుల సంఘం నాయకుడు ఎల్లంకి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజారావు, తిరుపతిలోని క్రాంతి చైతన్య అనే హక్కుల సంఘం నాయకుడు ఇళ్లలో ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేబట్టారు. తిరుపతిలోని చిల్లకూరు మండలంలో కు ల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఇంట్లో కూడా సోదాలు జరిగాయి. గతంలో బాంబు పేలుళ్ల కేసులో బాలయ్య కుమార్తె పద్మ, అల్లుడు శేఖర్ నిందిలుగా వున్నారు. దీంతో పాటు ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంత మాగులూరులో ఒరు శ్రీనివాసరావు, రాజ మహేంద్రవరంలో బొమ్మెరులో పౌర హక్కుల సంఘం నేత నాజర్, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యా యుడు మిస్కా కృష్ణయ్య ఇంట్లోనూ సోదాలు జరిగాయి. దీంతో పాటు అనంతపురంలో ఉపాధ్యాయుడు శ్రీరాములు ఇంట్లోనూ ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేబట్టా రు. గుంటూరు జిల్లా కొండపాటూరులో తమలపాకుల సుబ్బారావు ఇంట్లోనూ సోదాలు జరిగాయి. సోదాల సందర్భంగా ఎన్ఐఎ అధికారులు న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మహిళా సంఘాల నేతల ఇళ్లలో కొన్ని పత్రాలను జప్తు చేశారు. కొందరి వాంగ్మూలం తీసుకున్నట్లు సమాచారం. వీరంతా మావోయిస్టు పార్టీకి అనేక మార్గాలలో నిధులు చేరవేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులకు పత్రాలు లభించాయని తెలిసింది. దీనిపై విస్తృతంగా విచారించిన తరువాత ఈ తనిఖీలు చేబట్టినట్లు సమాచా రం. కాగా ఈ తనఖీల తరువాత మరోదఫా సోదాలు వుండే వీలుందని తెలుస్తోంది. రెండవ దఫా తనిఖీల తరువాత కొందరిని అరెస్టు చేసే వీలుందని వార్తలు వినవ స్తున్నాయి.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో జనసేన

### 32 స్థానాల్లో పోటీకి సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్దమవుతున్నట్లు జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణలోని 32 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే లక్ష్యంగా మహిళలు,యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు మహేందర్‌రెడ్డి తెలిపారు.పోటీ విషయమై ఐదు రోజుల కిందట తమ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి తొమ్మిదేళ్లలో జనసేన పార్టీ తెలంగాణలో అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ప్రకటించి జనసేన పార్టీ తమ బలాన్ని చాటుకుందుని తెలిపారు. యితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ ఇటీవలే ప్రకటించారు.అయితే తెలంగాణలో మాత్రం ఒంటిరిగానే పోటీ చేస్తామని పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. మూడు నెలల ముందు నుంచే 32 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించి పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న స్థానాలు... జిహెచ్ఎంసీ పరిధిలోని మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి,పటాన్‌చెరు,సనత్‌నగర్,ఉప్పల్ నియోజక వర్గాలతోపాటు నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కొత్తగూడెం, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్, వరంగల్ ఈస్ట్, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లెందు, మధిర నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయనున్నట్లు మహేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి మార్పులంటే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచిస్తారని తెలిపారు. త్వరలోనే తెలంగాణలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ యాత్ర కృష్ణా జిల్లా అవనిగడ్డలో జరుగుతోంది.

# గిరిజనల హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం

### బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్‌నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో మాజీ మంత్రులు అమర్ సింగ్ తిలావత్, రవీంద్రనాయక్‌లతో కలిసి మాట్లాడారు. గిరిజన రిజర్వేషన్లు, గిరిజన బంధుతో పాటు పోడుభూ ముల సమస్య లను పరిష్కరించకుండా, హక్కుల గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. పాలమూరు ప్రజా గర్జన సభ వేదికగా ములుగులో సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ప్రకటించడంపై ప్రధానికి దన్యవాదాలు తెలిపారు. రూ.900కోట్లతో రూపాయలతో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందన్నారు.

## బలపడిన అల్పపీడనం

### తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** వాయువ్య బంగాళాఖాతంలో రెండు రోజుల క్రితం ఏర్పడిన అల్పపీడనం బలపడింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల వరకూ మేఘాలు విస్తరించి ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ అల్పపీడనం ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తోంది. దీని ప్రభావంతో తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అంతేకాకుండా రాష్ట్రంలోని పలు చోట్ల భారీ వర్షాలు సైతం పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. కాగా తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబరులో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని తెలంగాణ ప్రణాళికా విభాగం వెల్లడించింది. ఈ వివరాల ప్రకారం సెప్టెంబరులో సాధారణ వర్ష పాతం 158.8 మిల్లీ మీటర్లు కాగా, 220 మిల్లీ మీటర్ల వర్షపాతం రికా ర్డయింది. ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుండి సెప్టెంబరు నెలాఖరు వరకూ సాధారణం కంటే 15 శాతం అధికంగా వర్షాలు కురిశాయని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు ఈ నెల మూడో వారం తర్వాత వెనక్కివెళ్లే అవకాశం ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పడే వీలుందని తెలిపింది. ఈ ఏడాది రుతువపనాలు రాక ఆలస్యం కాగా, ఉపసంహారణ సైతం జాప్యం అవుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో మెదక్, నిజామాబాద్, వరంగల్, సంగారెడ్డితో సహా 18 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది.

# అదనపు ఆదాయంపై పర్యాటక శాఖ దృష్టి

### పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బడ్జెట్ హోటళ్లు

### గోవా, ఊటీ, కొడైకెనాల్ తరహాలో ఏర్పాటుకు కార్యాచరణ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణలో పర్యాటక శాఖ ద్వారా అదనపు ఆదాయాన్ని రాబట్టాలని ఆ శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) ఆధ్వర్యంలో ప్రముఖ పర్యాటక, ఆధ్మాత్మిక ప్రాంతాలలో బడ్జెట్ హోటళ్లను ఏర్పాటు చేయనుంది. దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలైన గోవా, ఊటీ, కొడైకెనాల్ తరహాలో అన్ని సౌకర్యాలు కలిగిన హోటళ్లను నిర్మించడం ద్వారా శాఖ ఆదాయాన్ని మరింతగా పెంచుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణలోని జిల్లాలన్నింటిలోనూ త్వరలో టీఎస్‌టీడీసీ బడ్జెట్ హోటళ్లు రానున్నాయి. ప్రస్తుతం నాలుగు జిల్లాలలో హరిత గ్రూప్ ఆఫ్ హోటల్స్ అందుబాటులో ఉన్నాయి. ఆయా ప్రాంతాలలో వీటికి పర్యాటకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీంతో పాటే పర్యాటక శాఖకు ఆదాయం కూడా భారీ మొత్తంలో సమకూరుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో రిజర్వాయర్లను, చెరువులను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి రిజర్వాయర్లను ఇప్పటికే పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసింది. ఇక్కడ బోటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులు కుటుంబ సమేతంగా ఈ ప్రాంతాల్లో ఆహ్లాదంగా గడపడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే, సరైన వసతి సౌకర్యాలు లేకపోవడంతో దగ్గరలోని పట్టణాలలోని ప్రైవేట్ లాడ్జిలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేట్ లాడ్జిల నిర్వాహకులు పర్యాటకుల నుంచి భారీ మొత్తంలో అద్దె రూపంలో వసూలు చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పర్యాటలకులకు తక్కువ రేట్లకే మెరుగైన వసతి కల్పించడానికి ప్రతిపాదిన బడ్జెట్ హోటళ్ల కోసం భూమిని కేటాయించాలని కోరుతూ ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాయాలని నిర్ణయించింది. ఆయా జిల్లాల కలెక్టర్లు స్థలం కేటాయించిన వెంటనే బడ్జెట్ హోటళ్ల నిర్మాణాన్ని ప్రారంభిం చనుంది. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రముఖ దర్శనీయ స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడంతో దేశవిదేశాల నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి విదేశీ మారక ద్రవ్యం సైతం భారీగానే సమకూరుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునిపర్యాటకాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయనున్న హోటళ్లలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు తక్కువ ధరలకే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు రానుంది. ప్రైవేట్ హోటళ్లతో పోలిస్తే తక్కువ ధరకే అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలను కల్పించనున్నట్లు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. స్టార్ హోటళ్లలో మాదిరిగానే దేశ విదేశాల నుంచి వచ్చే అతిథులను ఆకర్శించే విధంగా పర్యాటక శాఖ హోటళ్లలో విశాలమైన బార్ లాంజ్‌లు, అధునాత రెస్టారెంట్‌లు అందుబాటులో ఉండనున్నాయి.

## తెలంగాణలో మత్స్య అభివృద్ధి మండళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్య అభివృద్ధి మండళ్లను తెలంగాణ సర్కార్ ఏర్పాటు చేయనుంది. పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసినట్లగానే రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు, మత్స్యకారులకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ఈ ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల విధానానికి శ్రీకారం చుడుతోంది. ప్రధానంగా వరద కాలులను కేంద్రంగా చేసుకుని ఈ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ మత్స్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలి దశలో శ్రీరాంసాగర్, మిడ్ మానేరు వరద కాలువను ఎంపిక చేశారు. ఎప్పుడూ నీటితో కళకళలాడే ఈ కాలువ చేపల పెంపకానికి అనుకూలమని భావిస్తోంది. ఈ ప్రాజెక్టుతో నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని దాదాపు 12 వేల మంది మత్స్య కారులకు ఉపాధి లభించడంతో పాటు, 350 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది విజయవంతం అయిన తదుపరి కాకతీయ కెనాల్‌కు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు.

# ఎన్ని కుట్రలు చేసినా బిఎస్పీ అధికారంలోకి రావడం ఖాయం

### రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

### వచ్చే ఎన్నికల్లో బిసిలకు 60-70 స్థానాలు కేటాయిస్తాం

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 2, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన కొడుకు కెటిఆర్, అల్లుడు హరీశ్‌రావు లతోసహా ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తెలంగాణలో బిఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం రాష్ట్ర కార్యాలయంలో వివిధ నియోజకవర్గాల నుండి బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందిన రెండున్నర వేలకుపైగా నాయకులు, కార్యకర్తలు తమతమ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పీ చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కల్లకుంట్ల కుటుంబపాలనకు చరమగీతంపాడి ఫామ్‌హౌస్‌లకే పరిమితం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంత్రి కెటిఆర్ పర్యటనలో పోలీసులు బిఎస్పీ కార్యకర్తలను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాన్షీరాం స్ఫూర్తితో బిస్పీ తెలంగాణలో అధికారంలోకి రావాలని, పార్టీ శ్రేణులు తదనుగుణంగా నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయడం, బిఆర్ఎస్ దుకాణాన్ని బందుచేసి పార్టీని బొందపెట్టాలని సూచించారు. తెలంగాణలో మనువాద పార్టీలకు స్థానం లేదని, రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా బహుజన వాదాన్ని వినిపించాలని, వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ మద్దతు లేకుండా తెలంగాణలో ఏ పార్టీ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయజాలదని ఆర్ఎస్ జోస్యం చెప్పారు. బిఎస్పీ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా జంగం గోపి, మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా స్వప్న, శ్రీనివాస్‌లను ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నియమించారు.




స్వప్నను పార్టీ మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తున్న డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితరులు

## దసరాకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన దసరాకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. ఇప్పటికే దసరా పండుగకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీఎస్ఆర్టీసీ ప్రకటించింది. దీంతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు వీలుగా నడుపనున్న రైళ్ల వివరాలను ద.మ.రైల్వే వివరాలను వెల్లడించింది. ఈనెల 4 నుంచి నవంబర్ 29 వరకు విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు రాత్రి 7 గంటలకు విశాఖలో బయలుదేరి ఆ తరువాతి రోజు ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 30 వరకు ఇదే రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు నడుస్తుంది. అక్టోబర్ 5 నుంచి డిసెంబర్ 7 వరకు సికింద్రాబాద్ నుంచి దానాపూర్ వరకు ప్రత్యేక రైలు నడవనుంది. అదే రోజు నుంచి డిసెంబర్ 7 వరకు సికింద్రాబాద్ నుంచి బీహార్‌లోని దానాపూర్ వరకు నడువనుంది. అలాగే, మంగళవారం నుంచి డిసెంబర్ 2 వరకు ప్రతీ సోమ, మంగళవారాల్లఓ పాట్న నుంచి సికింద్రాబాద్ వరకు ఒక రైలు, అక్టోబర్ 4 నుంచి డిసెంబర్ 6 వరకు ప్రతి బుధవారం హైదరాబాద్ నుంచి పాట్న వరకు మరో స్పెషల్ ట్రైన్ నడుస్తుంది. అక్టోబర్ 6 నుంచి డిసెంబర్ 8 వరకు ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచి పాట్నా వరకు ప్రత్యేక రైలు నడువనుంది. సికింద్రాబాద్ విశాఖపట్నం రైలు అక్టోబర్ 5 నుంచి నవంబర్ 30 వరకు అందుబాటులో ఉంటుందని ద.మ.రైల్వే అధికారులు పేర్కొన్నారు.



# సంక్రాంతికి 'లాల్ సలామ్'

అగ్ర హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలను నిర్మించటంతోపాటు డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలకు ప్రాధాన్యతనిస్తూరూపొందిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్. ఈ బ్యానర్‌పై ఎన్నో క్రేజీ చిత్రాలనిర్మాణం జరుగుతోంది.. అలాంటి ప్రాజెక్టుల్లో లాల్ సలాం. ఒకటి.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తున్న ఈచిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్టుచేస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఇందులోముంబై డాన్ మెయిద్దీన్ భాయ్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్నారు. రజనీకాంత్ కీలకపాత్రలో నటిస్తున్న ఈచిత్రంలో విష్ణువిశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటించారు.. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుపుకుంటోంది.. ఈసినిమాను 2024 సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్టు లైకా ప్రొడక్షన్స్ ప్రకటించింది. రీసెంట్‌గా జైలర్‌తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న తలైవర్ ఇపుడు లాల్ సలాంతో సంక్రాంతిని అలరించనుండటంతో ఆయన అభిమానులు, సినీ ప్రేక్షకుల అంచనాలు పీక్స్‌కు చేరుకున్నాయి.. లైకా ప్రొడక్షన్స్ అధినేతలు మాట్లాడుతూ, సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారితో మా అనుబంధం కొనసాగుతుండటం మాకెంతోఆనందంగా ఉందన్నారు. అంతేకాదు గర్వంగా కూడ ఉందన్నారు.. రిక్వెస్ట్ మేరకు ఆయన ఈచిత్రంలో ఓ పవర్‌ఫుల్‌పాత్రలోనటించారని తెలిపరు. సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతోందనితెలిపారు.

# శ్రీకాంత్‌చే 'ఏందిరా ఈ పంచాయతీ ట్రైలర్'

భరత్, విషికా లక్ష్మణ్ జంటగా ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్,ఎం. నిర్మించిన చిత్రం ఏందిరా ఈ పంచాయతీ.. ఈమూవీతో గంగాధర టి. దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విలేజ్ లవ్ ఎమోషనల్ డ్రామాగా ఈచిత్రం రాబోతోంది.. ఇందులోసస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్‌ను కూడ చూపించబోతున్నట్టు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది.. తాజాగా హీరోశ్రీకాంత్ చేతులమీదుగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం శ్రీకాంత్ మాట్లాడారు.. ట్రైలర్



బాగుందని, కొత్త టీం ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించిందనానరు. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. ఈచిత్రం పెద్దహిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.. ట్రైలర్‌లో విజువల్స్ ఎంతోసహజంగా ఉన్నాయి.. ఊరి వాతావరణాన్ని, అందాలను చక్కగాచూపించారు. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు.. అక్టోబర్ 6న ఈచిత్రం భారీఎత్తు విడుదల అవుతుందని తెలిపారు.

# రాకేష్ వర్రే 'జితేందర్‌రెడ్డి' ఫస్ట్‌లుక్



బాహుబలి, ఎవ్వరికీ చెప్పొద్దు వంటి సినిమాలతో ప్రేక్షకులకు సుపరిచితులైన రాకేష్ వర్రే.,. ఎపుడూ ప్రయోగాత్మక పాత్రలనే ఎంచుకుంటూ ఉంటారు. కొద్దిరో జులక్రితం జితేందర్‌రెడ్డి అనే పేరుతో హీరోఎవరో తెలియకుండా పోస్టర్లు రిలీజ్ చేశారు. పోస్టర్లు చూడటానికి పవర్‌ఫుల్‌గా ఉన్నప్పటికీ అందులో ఉన్న కథానాయకుడు ఎవరు? అసలు టైటిల్‌లోఉన్న ఈ జితేందర్‌రెడ్డి ఎవరు? అనేది చర్చనీయాంశమైంది.. ఒక వ్యక్తి కొంత మంది జనాల ముందు కూర్చుని ఉన్న పాప మీద చెయ్యివేసి నాయకుడు శైలిలో కన్పిస్తాడు.. కానీ ఆ పోస్టర్‌లో కూడ హీరో ఎవరు అనేది తెలియటం లేదు.. ఇపుడు ఆ సస్పెన్స్‌ను రివీల్ చేస్తూ ఇంకో పోస్టర్‌ను విడుదలచేశారు. జితేందర్‌రెడ్డి పాత్రలో రాకేష్ వర్రే గన్ పట్టుకుని ఎంతో డైనమిక్‌గా నడుచుకుంటూ వస్తున్నట్టు ఉంది.. చూడటానికి యంగ్‌పోలీస్‌గా ఉన్నాడు.. అయితే కథలో, పాత్రలోఉన్న ప్రత్యేకత ఏంటనేది చెప్పలేదు.. పూర్తివివరాలు తెలియాలంటే మరిన్ని అప్‌డేట్స్ కోసం వేయిట్ ఏయాల్సిందే అంటూ పేర్కొన్నారు.

# 'ప్రేమలో..పాపలు బాబులు' పోస్టర్



శ్రీ విజయ మాధవి క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్నచిత్రం 'ప్రేమలో ..పాపలు బాబులు'. అభిదేవ్ హీరోగా నటిసునతన్న ఈ సినిమాను శ్రీరాజ్ బల్లా తెరకెక్కిస్తున్నారు.. విజయ మాధవి బల్లా నిర్మాత.. సోమవారం ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ప్రముఖ నటుడు, నిర్మాత మురళీమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొనారు.. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నిర్మాత లయన్ సాయివెంకట్, నటుడు సమీర్, నిర్మాత విజయ మాధవి, దర్శకుడు శ్రీరాజ్ బలాన, హీరోఅభిదేవ్, సినిమాటోగ్రాఫరన్ వంశీ, ఎంజిఆర్ మ్యూజిక్ డైరెక్టర్స్ రవి బల్లా, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు. బ్యానర్‌లోగోను తుమ్మలపల్లి రామసత్యనారాయణ రిలీజ్ చేశారు.



# కుర్రకారు గుండెల్లో కుంపటి

వెండితెర సీనియర్ బ్యూటీ.. శిల్పాశెట్టి..నటిగా అందరికీ సుపరితమే .,టాలీవుడ్, బాలీవుడ్‌లో ఎన్నో అద్భుతమైన పాత్రల్లో మెప్పించారామె. అంతేకాదుఎక్కడా లేని పాపులారిటీని సొంతంచేసుకుంది సీనియర్ బ్యూటీ..48 ఏళ్ళ వయసులోనూ ఇప్పటి నవతరం నాయికలకు ఏమాత్రం తగ్గకుండా తన సొగసుతో ఇట్టే కట్టిపడేస్తోంది. నటిగానే కాకుండా ఆమె చేసిన వీడియోలు అంతర్జాలంలో వైరల్ అవుతూనే ఉంటాయనే సంగతి విదితమే. ఎప్పటికపుడు అల్ట్రా మోడ్రన్ దుస్తుల్లో మెరుస్తూ కుర్రకారుకు కనువిందుచేస్తోంది.. తాజాగా ఈ భామ మరోఅద్భుతమైన ఫొటోషూట్‌తో దర్శనమిచ్చింది.. సిజ్లింగ్ రెడ్ మినీ డ్రెస్‌లో మైమరపించింది.. కాళ్లకు సొగసైన హైహీల్స్ ధరించి కుర్రకారు గుండెల్లో ఒకింత కుంపటి రాజేసింది..

**రూల్స్ రంజన్.. కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి నటించిన ఈచిత్రం అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ప్రముఖ నిర్మాత ఏంఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళీకృష్ణ వేమూరి నిర్మిస్తున్నారు. సినిమా విడుదల నేపథ్యంలోసోమవారం ఈచిత్రంలోనటించిన నేహాశెట్టి మీడియాతో మాట్లాడారు.**

# రొటీన్ కాదు!



**వరుస విజయాలతో తెలుగులో మీరు ఘనమైన ప్రారంభాన్ని పొందారని భావిస్తున్నారా?**

కచ్చితంగా చెప్పలేదు.. ఇంకా సాధించాల్సింది చాలా ఉందని భావిస్తున్నాను. కానీ చాలా తక్కువ సమయంలో నేను సాధించిన దాని పట్ల చాలా సంతోషంగా కృతజ్ఞతతోఉన్నాను.

**డీజే టిల్లుతో మీ కెరీర్ ఒక్కసారిగా మలుపు తిరిగింది.దాన్ని ఎలా చూస్తున్నారు?**

నా మొదటి సినిమా మెహబూబా విజయం సాధించలేదు.. ఆ తర్వాత నేను యాక్టింగ్ కోర్స్‌కోసం న్యూయార్క్ వెళ్లాను.. నేను ఎన్నో ఆశలతో మళ్లీ ఇండియాకు తిరిగి వచ్చాను.. కానీ కోవిడ్‌లాక్‌డౌన్‌తో మరికొంత కాలం వేచి చూడాల్సి వచినచంది.. అపుడే నాకు డీజే టిల్లులో రాధిక క్యారెక్టర్ ఆఫర్ వచినచంది.. సినిమా థియేటర్లలో విడుదలయ్యాక ప్రేక్షకులు వెంటనే ఆ పాత్రతో కనెక్ట్ అయ్యారు.. వారు ఆదరించిన తీరు ఎంతోసంతోషాన్నిచ్చింది.

**ఈచిత్రంలో మీ పాత్ర గత చిత్రాలకంటే భిన్నంగా ఉంటుందా?**

రూల్స్‌రంజన్‌లో నేను సనపాత్ర పోషించాను. డీజే టిల్లులోరాధికగా సనాది స్వార్థపూర్తి పాత్ర కాదు.. ఆమె తిరుపతికి చెందిన సంతోషకరమైన అమ్మాయి... ఆమె సాహసోపేతమైనది... ప్రపంచాన్ని అన్వేషించాలని కోరుకుంటుంది.. పాత్ర పరంగా సన గ్లామర్‌గా ఉంటుంది.. అందమైన బబ్లీ , పక్కింటి అమ్మాయి తరహా పాత్ర.

**ఈ చిత్రంలో రొమాంటిక్ ట్రాక్ కొత్తగా ఉంటుందా?**

కథ భిన్నంగా ఉంటుంది. అందులో సంఘర్షణ ఉంటుంది. కామెడీ ఉంది.. ఇది రొటీన్ అబ్బాయి., అమ్మాయిల కథకాదు.. ఇది ఆకర్షణీయమైన లవ్ థీమ్‌ను కలిగి ఉంది.. దాన్ని విభిన్నంగా మలిచారు.. నా గత చిత్రాలమాదిరిగా ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నాను.

**కిరణ్ అబ్బవరంతో నటించటం ఎలా ఉంది?**

నటుడిగా కిరణ్ చాలా కూల్.. ఆయన సెట్స్‌లోవినయంగా,కామ్‌గా ఉంటారు. నేను మాత్రం పూర్తి వ్యతిరేకం (నవ్వుతూ). కెమెరా ముందు ఫ్రీగా ఉండాలని సెట్స్‌లోసరదాగా మాట్లాడిస్తాను.. దర్శకుడు, ఇతర నటీనటులతోకూడ అలాగేచేస్తాను.. ఇక వెన్నెల కిశోర్‌గారు సెట్స్‌లో ఉండటం చాలా సరదాగా ఉంటుంది.

**ఈనెల 6న ఈచిత్రం విడుదల కాబోతోందికదా..ఎలా ఫీలవుతున్నారు?**

నాకు హ్యాట్రిక్ అవుతుందా.. అనే కాస్త భయపడుతున్నాను.. కానీ నిస్సందేహంగా చెప్పగలను.. మేమందరం చాలా చక్కగా పనిచసి ఓమంచి ఎంటర్‌టైనర్‌ను రూపొందించాం.. కానీ నాలో కాస్త టెన్షన్ ఉంది.. ఇందులోసన పాత్ర తప్పకుండా అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను.

# శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' ట్రైలర్

కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ హీరోగా పాన్‌ఇండియా యాక్షన్ మూవీగా రాబోతున్న చిత్రం ఘోస్ట్.. దర్శకుడు శ్రీనపి ఈచిత్రాన్ని యాక్షన్ ఫీస్ట్‌గా తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ రాజకీయ నేతలు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అక్టోబర్19న దసరా కానుకగా కన్నడ, తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది.. తాజాగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఈ ట్రైలర్‌ను తన సోషల్‌మీడియా ద్వారా



విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం హై ఓల్టేజ్ యాక్షన్‌తో ఆకట్టుకుంది.. గతంలో ఎన్నడూ చూడని విధంగా యాక్షన్‌తో ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది.. హిందీకి సంబంధించిన హక్కులన్నింటినీ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ జయంతిలాల్ గడ భారీ మొత్తంతో దక్కించుకున్నారు.. అనుపమ్‌ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లోనటించారు.

# యూనివర్సల్ అప్పీల్ కంటెంట్

నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మంత్ ఆఫ్ మధు'.. దర్శకుడు శ్రీకాంత్ నాగోని రచన, దర్శకత్వం వహించారు..యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్‌పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సుమంత్ దామ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అక్టోబర్ 6న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రం యూనివర్సల్‌గా ఉంటుందన్నారు.. ఈ మధ్యకాలంలోచూసిన బెస్ట్‌ట్రైలర్ ఈ చిత్రానిదే అన్నారు. ఈసినిమా చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.. శ్రేయాకు ఆల్‌ది బెస్ట్



అని తెలిపారు. పాటలన్నీ బాగున్నాయని అన్నారు. నవీన్ నటన అద్భుతంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎహీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, ఈచిత్రం చాలా స్పెషల్‌మూవీ అనానరు. ఇలాంటి పాత్రలు, సినిమాలు అరుదుగా వస్తుంటాయనానరు. శ్రీకాంత్‌గారితో వర్క్‌చేయటం ఇది రెండోసారి అని అన్నారు. నేను ఈ పాత్రను చేస్తానని బలంగా నమ్మారన్నారు.. భవిష్యత్తులో మరెన్నో సినిమాలు కలిసిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఎం కీరవాణి, స్వాతిరెడ్డి, శ్రీకాంత్ నాగోతి, నిర్మాత్ యశ్వంత్, శ్రేయా తదితరులు మాట్లాడారు.

# చంద్రబోస్‌కు ఘన సత్కారం

జాతీయ,అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ గేయరచయిత చంద్రబోస్‌ను ప్రముఖ సినీ నటుడు ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. చంద్రబోస్ రచించిన గీతాల గురించి వారేస్వయంగా తన మనసులోనిమాటలను తెలియజేవారు.. ఆ పాటను ప్రముఖ గాయనీగాయకులు ఆలపించారు. సినీ ప్రముఖులు మురళీమోహన్, శ్రీలేఖ,రామజోగయ్యశాస్త్రి, ప్రభు, సురేష్ కొండేటి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ, ఈ వేదికపై ఎన్నోఆడియోలను



విడుదల చేశామని, పాట హీరో, సంగీతమే హీరో, సాహిత్యమే హీరోఅన్నారు. తాను నా మొదటి పాటకు శ్రీలేఖ అద్భుతమైన బాణీ అందించారన్నారు. రామానాయుడుగారుఎంతో ప్రోత్సహించారన్నారు..95లోమొదలైన నా ప్రయాణం 2023 ఆగస్టు వరకు 28 సంవత్సరంలో800 సినిమాల్లో 3600 పైగా పాటలు రాశానన్నారు..నా జీవితానికి పరిపూర్ణత తెచ్చిన సంవత్సరం 2023 అన్నారు. ఈ ఏడాదిలో ఆరుప్రతిష్టాత్మక అవార్డుల వర్షంకురిసిందన్నారు. తెలుగుకు వెయ్యేళ్ల సాహిత్య చరిత్ర ఉందని, రెండువేల సంవత్సరాల భాష చరిత్ర ఉందన్నారు. తెలుగులోనే పుట్టాం.. తెలుగులోనే బతుకుతాం, తెలుగులోనే చనిపోతామన్నారు. ఆర్‌ఆర్‌ఆర్‌లో నాటు నాటు సాంగ్ రాసే అవకాశం ఇచ్చిన రాజమౌళికి కీరవాణిగారికి అందరికీ ధన్యవాదాలు అని అన్నారు.

# 1100 థియేటర్లలో విడుదల చేస్తున్నాం



లెజండరీ శ్రీలంక క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా ఆయన బయోపిక్‌గా 800 అనే చిత్రం రూపొందింది.. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు.. టైటిల్ పాత్రలో మధుర్ మిట్లర్, ఆయన భార్య మదిమరల్ పాత్రలో హీరోయిన్ మహిమ నంబియార్ నటించా రు.. ప్రముఖ నిర్మాత శ్రీదేవిమూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సమర్పణలో ఈనెల 6న '800'చిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, మురళీధరన్ గారి జీవితంలో జరిగినముఖ్యమైన ఘట్టాలతో రూపొందించటం జరిగిందన్నారు. ఒక మనిషి జీవితం ఇలా ఉంటుందా? ఎన్ని అవరోధాలు ఎదుర్కొని ఆయన ఈస్థాయికి చేరుకున్నారా? అని ప్రేక్షకులు ఆశ్చర్యపోయేలా తెరపై అలా సన్నివేశాలు చూస్తూ ఉండేలా ఉంటుందన్నారు. ఇండియాలో ఈచిత్రాన్ని 1100 థియేటర్లలో విడుదల చేస్తున్నామని తెలిపారు. 800 దర్శకుడు శ్రీపతి చేయబోయే తదుపరి చిత్రానిన నేను నిర్మిస్తున్నానని, యశోధ దర్శకులతో కొ సినిమా ఉంటుందన్నారు.

# ఒకే వర్ణంలో ఒకింత అందం..



అందం కోసం ఇండోర్ మొక్కలపైనే కాదు.. వాటిని ఉంచే తొట్టెలపైనా దృష్టిపెట్టాలంటున్నారు నిపుణులు. ఇవన్నీ ఒకే వర్ణంలో ఉంటే ఒకింత అందం పెరుగుతుంది అంటున్నారు.

**పింగాణీలో...** తొట్టెలనిప్పుడు పలు రకాల పదార్థాలతో సృజనాత్మకంగా తయారు చేస్తున్నారు. గదికి తగ్గట్టుగా వాటిని ఎంచుకుంటే ఇంటి అందాన్ని మరింత పెంచుకోవచ్చు. అయితే ఆకారం ఏదైనా భిన్న పరిణామాల్లో ఉన్న రెండు మూడింటిని ఒకే వర్ణంలో ఉన్నవి తెచ్చుకోండి. ఇంటి కళే మారిపోతుంది. పాత జాడీలు ఇంట్లో వృథాగా పడి ఉన్నాయా? వాటినీ బయటికి తీసి మొక్కలతోపాటు పూల కొమ్మలను ఉంచి డైనింగ్ లేదా రీడింగ్ టేబుల్‌పై సర్దితే చాలు. అలనాటి సంప్రదాయానికి కొత్త అందాన్ని అద్దినట్లు అనిపిస్తుంది.

**లోహాలతో...** ఇత్తడి, రాగి, కంచు వంటి లోహాల తొట్టెలు చూడముచ్చటగా ఉంటాయి కదూ! మట్టి తొట్టెతో సహా మొక్కను ఈ లోహ కుండీల్లో సర్దితే సరి. బాల్కనీ కిటికీ వద్ద, ముందు గది సోఫా పక్కగా వీటిని ఉంచితే గదికి కొత్త రూపు ఇచ్చినట్లు అవుతుంది. కొత్తవే కొనక్కర్లేదు. ఇంట్లో వృథాగా పడిఉన్న అలనాటి సంప్రదాయ పాత్రలనూ ఇలా కుండీలా మార్చేయొచ్చు.

**గాజులో..** పగులుతాయేమో అని భయపడతాం కానీ.. గాజు కుండీలూ ఇంటి అందాన్ని పెంచుతాయి. పైగా ఇప్పుడు సెల్ఫ్ వాటరింగ్‌ని ట్రెండ్ కూడా. వీటిలో ఇండోర్ మొక్కలను పెంచి ముందుగది లేదా భోజనబల్లపై అమర్చి చూడండి. లోపల నుంచి మట్టి కుండీలు పైకి పాదర్శకంగా కనిపించినా అదీ అందమే. వీటన్నింటినీ సైజులవారీగా వరసగా ఒకేచోట సర్దితే చాలు. ❑



## చెలి చిట్కా

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.



# కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడుస్తూ..

**సాయం చేయడానికి డబ్బులుంటే సరిపోదు.. స్పందించే గుణమూ ఉండాలని నిరూపిస్తున్నారు గోవిందు థెరిస్సా. వయసు ఏడు పదులు దాటినా.. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడానికి వయోభారాన్ని సైతం లెక్క చేయకుండా శ్రమిస్తున్నారు. స్ఫూర్తిదాయకమైన ఆవిడ ప్రయాణమిది..**



మనిషికి మరణం ఉంటుంది కానీ మానవత్వానికి కాదన్న మదర్ థెరిస్సా మాటలే తనకి స్ఫూర్తి అని చెబుతారు గోవిందు థెరిస్సా. ఆమెది యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ధర్మారం. ఉద్యోగ విరమణ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నా.. సేవా కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఎక్కువగా ఊళ్లోనే గడుపుతుంటారు. ఈ క్రమంలోనే ఆ గ్రామంతో పాటు చుట్టుపక్కల పల్లెల్లోని నిరుపేదల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తుంటారు. చిన్నప్పటి నుంచీ కూడా ఎదుటివారికి కష్టమొస్తే చలించిపోయే తత్వం నాది. అందుకే ఎవరికి ఏ అవసర ముందన్నా వెంటనే అక్కడికి వెళ్లిపోయే దాన్ని. కుటుంబం, పిల్లలు, వృత్తి బాధ్యతల్లో ఏళ్ల సమయం గడిచిపోయింది. ఖాజీపేట సికింద్రాబాద్‌లోని బాలికల పాఠశాలల్లో పనిచేశా. మా ఇద్దరమ్మాయిలూ విదేశాల్లో స్థిరపడ్డారు. మావారు రామూర్తి ఇరవై ఏళ్ల క్రితం మరణించారు. ఆ బాధనూ, ఒంటరితనాన్నీ మర్చిపోవడానికి హైదరాబాద్‌లోని దేశ జనసేనా మండలిలో కొన్నాళ్ళు పనిచేశా. అప్పుడే. నాకొచ్చే జీతాన్నీ, సమయాన్నీ సేవకోసమే అంకితం చేయానలుకున్నా' అంటారామె..

**ఉపకార వేతనాలు ఇస్తూ..** ప్రభుత్వ బడులకు వచ్చేది ఎక్కువగా పేద పిల్లలే. వీరిలో కొందరు కనీస ఖర్చులకూ డబ్బులేక మధ్యలోనే చదువుకి స్వస్తి చెబుతుండటం చూసి బాధనిపించేది. అందుకే, ప్రతిభావంతులైన పేద విద్యార్థినులను గుర్తించి ఉపకార వేతనాలు అందించడం మొదటుపెట్టా అంటారు థెరిస్సా. ఇలా ఇప్పటివరకూ సుమారు 200 మందికిపైగా విద్యార్థులకు చేయూతనిచ్చారు. ఇందుకోసం ఏటా మూడు లక్షల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నారు. అలాగే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాల్లోని మహిళలకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేస్తున్నారు. నిలువ నీడలేక అష్టకష్టాలు పడుతున్న 113 కుటుంబాల ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందించి సాయపడ్డారు.

**వారందరి సాయంతో..** సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన రాగానే నా జీతం. తర్వాత పింఛను డబ్బుల్నీ ఇందుకోసమే ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నా. నా ఆలోచనను పిల్లలకు చెబితే సంతోషించారు. తామూ కొంత సాయం చేస్తామని ముందుకొచ్చారు. నా స్నేహితులు జూలియన్, శాంతిరెడ్డితో పాటు ఇరుగుపొరుగువారూ, బంధువులు అంతా తలా ఓ చేయి వేస్తుంటారు. అని చెబుతారు థెరిస్సా. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలోకి ఆహ్వానించడమే కాదు.. ఈమెను జిల్లా డైరెక్టర్‌గానూ ఎంపిక చేశారు.



**నేత్ర పరీక్షలు...** పేదరికంతో అనారోగ్యాల్ని సైతం పట్టించుకోని వారెందరో పల్లెల్లో కనిపిస్తుంటారు. అలా ఓ ఇద్దరు మహిళలు అవసరమైన డబ్బులు లేవని అత్యవసరం శస్త్రచికిత్సలకు దూరంగా ఉండటం గమనించా. అందుకే కామినేని ఆసుపత్రుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించా. మోత్కూరు, అడ్డగూడురు మండలలాల్లోని సుమారు 30కి పైగా గ్రామాల్లో ఉచిత కంటి శస్త్ర చికిత్సల శిబిరాలు నిర్వహించి 500 మందికి కంటి ఆపరేషన్లు చేయించా. 2 వేల మందికిపైగా కంటి అద్దాలు అందించా. అంటారామె. ధర్మారం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికిరూ.3.50 లక్షలు వెచ్చించి జోరు, మోటార్‌పైపు లైను ఏర్పాటు చేయించారు. ❑


# రుచికి, ఆరోగ్యానికి మేలు..



**దోసకాయ పప్పు. దోసకాయ పచ్చడి, వింటేనే నోరూరుతుంది. అల్లం దట్టించి కూర చేసినా, ఇతర కూరగాయలతో కలిపి వండినా వహ్వా అనిపిస్తుంది. ఏడాది పొడవునా దొరికే దోస రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఇదెంత మేలు చేస్తుందో చూద్దాం..**

- దోసలో విటమిన్లు, ప్రొటీన్లు, పీచరు, మాంగనీస్, ఐరన్ క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియంలు ఉన్నందున మంచి పోషకాహారం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.
- ఇందులో క్యాల్షియం, విటమిన్-కె అధికంగా ఉన్నందున ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. అధిరశాతం నీరు ఉంటుంది. కనుక డీహైడ్రేషన్ సమస్య రాదు.
- యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లెవనాయిడ్స్ యాంటీక్యాన్సర్ గుణాలు ఉన్నందున క్యాన్సర్‌తో సహా అనేక రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మం మీద చేరిన మలినాలు, మృతకణాలు నశించి మెరుపు వస్తుంది.
- రక్తపోటును, బ్లడ్‌సుగర్‌ను నివారిస్తుంది. టాక్సిన్స్‌ను నివారిస్తుంది. పీచు పదార్థం అధి కంగా ఉన్నందున శరీరంలో చేరిన వ్యర్థాలు తొలగుతాయి. కళ్లకు చలవ చేస్తుంది. ❑

# వీకెండ్‌లో స్కిన్ కేర్ ముఖ్యం



**ట్యాన్ తగ్గాలంటే..**

- స్పూను కాఫీ పొడిలో స్పూను తేనె, స్పూను బంగాళదుంప రసం, స్పూను గంధం పొడివేసి చక్కగా కలిపితే డీ ట్యాన్ ప్యాక్ రెడీ. ఈ ప్యాక్‌ను ముఖం, చేతులు, మడపైన పూతలా వేసి పది హేను నిమిషాలు అరనివ్వాలి. తరువాత తడి బట్టతో తుడిచేసి, నీటితో కడిగేయాలి.
- వారానికి రెండు- మూడుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే నలుపుపోయి, చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ప్యాక్ వేసుకునే సమయం లేనప్పుడు..టొమాటో రసాన్ని ముఖానికి రాసుకుంటే ట్యాన్ తగ్గుతుంది.
- నిమ్మరసంలో బంగాళదుంప రసం కలిపి ముఖానికి పెట్టుకున్నా ట్యాన్ పోతుంది.
- ఈ ప్యాక్‌లు వేసుకున్నప్పటికీ రాత్రి పడుకునేముందు చేతులు, కాళ్లకు నైట్‌క్రీమ్ రాసుకుంటే ట్యాన్ తొలగి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.

**హెయిర్ కేర్ ...**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో కొద్దిగా నీళ్ల కలిపి, తలస్నానం చేసిన జుట్టుకు కుదళ్ల నుంచి చివర్ల వరకు పట్టాంచాలి. ఇలా చేయడం వల్ల తలస్నానం చేసిన తరువాత కూడా జుట్టుకు పట్టి ఉండే జిడ్డు వదులు తుంది. వారానికి ఒకసారి ఇలా చేయాలి.

- ఉసిరి పొడిలో నిమ్మరసం వేసి పేస్టులా కలపాలి. ఈ పేస్టుని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి క్యాప్ పెట్టుకోవాలి. గంట తరువాత మైల్డ్ షాంపూతో తల స్నానం చేయాలి.
- . ఈ ప్యాక్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉండి కురులను దృఢంగా మారుస్తుంది. జుట్టురాలడం కూడా తగ్గుతుంది. త్వరగా తెల్లబడదు. ❑



# అరటి కాయ పెరుగు పచ్చడి

**కావలసిన పదార్థాలు :** అరటికాయలు - మూడు, పెరుగు-ఒకటిన్నర కప్పు, చింతపండు- కొద్దిగ, పచ్చిమిర్చి-పది, కరివేపాకు-రెండు రెబ్బలు, ఉప్పు, నూనె-తగినంత, పోపుగింజలు - ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్క లుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చ, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑

# ఫ్రిజ్‌లో ప్రతీది పెట్టేస్తున్నారా !



**రిఫ్రిజిరేటర్‌లో ప్రతిదీ.. తోసేయకండి. సీజన్‌తో పనిలేకుండా అన్ని రకాల ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో పెట్టేస్తుంటారు కొందరు. అయితే అన్నింటిని రిఫ్రిజిరేటర్‌లో పెట్టాల్సిన అవసరం లేదని చెబుతూన్నరు నిపుణులు. ఐదురకాల ఆహారాలను రిఫ్రిజిరేటర్లో పెట్టాల్సిన అవసరం అసలు లేదు. అవేంటో చూండి.**

**ఫ్రిజ్‌లో పెట్టకూడని పదార్థాలు...**



- టొమాటోలను ఫ్రిడ్జ్‌లోపెట్టడడం వల్ల వాటిలోని సహజసిద్ధమైన రుచిపోతుంది. వాటిని బయట ఉంచితేనే తాజాగా రుచిగా ఉంటాయి.
- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు.
- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. అరటి పండ్లు త్వరగా పండిపోతాయని రిఫ్రిజిరేటర్‌లో పెడుతుంటారు. ఇది మంచిదికాదు. అరటిపంట్లను గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితేనే మంచిది.



- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజి రేటర్‌లో పెట్టాల్సిన అవసరంలేదు. మీరు తులసి లేదా రోజ్మేరీని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే, అవి త్వరగా ఎండిపోతాయి. మీరు ఈ మూలికలను ఒక చిన్న గ్లాసులో కొద్దిగా గది ఉష్ణోగ్రత నీటిలో ఉంచవచ్చు. లేదా వంటగదిలో స్యూకాంతి నుంచి దూరంగా ఉంచవచ్చు.



- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. కాఫీను, కాఫీ పౌడర్‌ను ఫ్రిజ్‌లో ఉంచకూడదు. ఒకవేళ ఉంచితే.. అది దాని చుట్టూ ఉన్న ఆహార పదార్థాల రుచిని తీసేసుకుంటుంది.
- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. పుచ్చకాయలను కట్ చేయకుంటే వాటిని బయటే ఉంచాలంటున్నారు నిపుణులు, వాటిని ముక్కలు చేసిన తర్వాతనే ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చని తెలిపారు.
- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. . బ్రెడ్ స్లైసులను రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే త్వరగా పాడైపోతాయి.
- . పీచ్, ప్లమ్, బ్లాక్‌బెర్రీ, ఆవకాడోలు రిఫ్రిజిరేటర్‌లోకంటే బయటే ఉంచాలి. ❑



# దైవం మానుషరూపం



**అఖిలాండ కోటి** బ్రహ్మాండ నాయకుడైన భగవంతుడి బిడ్డలుగా, మానవ జన్మ ఉంటుంది. పశుపక్షా కాయలకూ. వృక్ష జాలాని కీ లేనిమాట, మనుషులకు దైవం ఇచ్చాడు. అలాగే జ్ఞానసంపదతో మసలుకుంటూ, మంచీచెడుల వివక్షలను గ్రహించే శక్తి కూడా మానవులకే సాధ్యం. పుట్టుక అనేది కర్మాను సారంగా సంభవిస్తుంది కనుక నరులుగా, జన్మించిన వారందరు ఒకేలా ఉండరు.

కులమతాలు, భోగ భాగ్యాలు, సిరిసం పదలు, ధనికపేద వర్గాలు, మనుషులు సృష్టించుకున్న మార్గా లేకాని భగవంతుడికి అందరూ సమానులే. ఎవరూ కావాలని, ఫలానా చోట, గొప్పవారిగా, అగ్రకులాలలో అందరి కంటే వచ్చేవి కావు. పూర్వజన్మ ఫలాలుగానే అవి లభిస్తాయి. అంగ వైకల్యం మానసిక దౌర్బల్యాలు, పేద రికం మానవులకు శాపాలుగా కాకుండా. సాటి మనుషుల కరుణదయ, సహాయసహ కారాలు, మంచి గుణాలతో, వాటిని కనునురుగు కావించాలంటే, మనుషలతో మానవత్వం ఉంటేనే, దైవత్వం వారిలో చోటు చేసుకుని, మనిషే గోచరిస్తాడు. అన్ని జన్మలలో మానవజన్మ ఉత్తమం కనుక, తోటివారిని కూడా తమలాగే అనుకుని ఆదరాభిమానాలు, ప్రేమవంటి భావాలతో, సేవానిరతితో, మానవ జీవితం పునీతం కాగలదు. తానే అన్నిటా అధిపతిని అనుకుని, పక్కవారి పట్ల నిరాదరణ నిర్లక్ష్య ధోరణులతో, అహం కార స్వభావులైనవారికి దైవకృప లభించదు. వారెన్ని పూజలు చేసినా వ్యర్థమే. నరులను, పరాయిలుగా దూరంగా మసలే వారికి, పరమాత్ముడు కూడా దూరమే. దురదృష్టవ శాత్తు కలికాలంలో పరిస్థి తులన్నీ తారుమారయి మానవ మనుగడ అస్తవ్యస్తమై, మనుషుల మధ్య అగాధాలు పెరిగి కుటుంబ సౌఖ్యాల, సంఘ జీవనాలు స్వార్థంతో నిండిపోయి, ఒకరికి ఒకరు అకారణ వైరాలతో సంబంధ బాంధవ్యాలను విడనాడి, నిస్సార మైన నిత్యజీవితాలతో కాలం వెళ్ల దీస్తున్నారు. ఈ పరిణామాలు పరమాత్మకు రుచించవు. తన సంతానంగా, సుఖసంతోషాలతో సమిష్టిగా సమాజంలో వర్ధిల్లాలనుకునే భగవంతుడికి, ఈ విచ్ఛిన్న, విభిన్న, భయకర, మానవుల ధోరణులు, వారి నాశనాన్ని వారే కొనితెచ్చుకునే వారిలా కనిపిస్తారు. అందుకే అందరూ దుష్ట స్వభావాలకు స్వస్తి చెప్పి పరోపకారం ఇదం శరీరం అనుకుంటూ, స్వంత లాభాలు కొంతైనా మానుకుంటే, ప్రతీ మనిషీ దేవుడే అయి శాంతిగా ఆనందాన్ని అందుకుంటాడు. ❑

ఆధ్యాత్మికం

# చదువులో ఇబ్బంది పడుతుంటే ..

**బడి నుంచి పిల్లలు ఇంటికి రాగానే హోం వర్క్‌లు, పాఠాలు చదవడం వంటి బాధ్యతలు మొదలయ్యాయి. కొంత మంది పుస్తకం తీయమంటే ఏదో వంకతో తప్పించుకు తిరుగుతుంటారు. ఇలాంటి పిల్లల మనసులోని ఇబ్బందిని తెలుసుకొని పరిష్కరించక పోతే చదువులో వెనకబడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.**



కొంత మంది కొవిడ్ ప్రభావంతో పుస్తకాలు, పరీక్షలకు దూరమైన పిల్లలకు తిరిగి పాఠాలు చదవాలంటే కాస్తంత ఇబ్బంది ఉండటం సహజమే. అయితే వారి నిరాశక్తతను అమ్మానాన్న కనిపెట్టగలగాలి. వారిని పుస్తకాల వైపు మళ్లించే ప్రయత్నం చేయాలి. చదువుకోండి అని చెప్పి ఇంకేదో పని చేసుకోకుండా.. పిల్లలతోపాటు కూర్చోవాలి. పాఠాలను పైకి చదువుతూ, వారితో చెప్పించాలి. పెద్దవాళ్ల ఉత్సాహాన్ని చూసి చిన్నారులు పాఠ్యాంశాలపై ఆసక్తిని తెచ్చుకుంటారు. సమయానికి హోం వర్క్ పూర్తిచేస్తే చిన్న చిన్న కానుకలు అందించడం, లేదా ఓ గంట ఆటలకు అనుమతించడం వంటివన్నీ చిన్నారుల్లో చదువుకోవాలనే ఆలోచనను తెస్తాయి.

**తరగతిలో...** కొందరు పిల్లలకు తరగతిలోనే సమస్య ఉంటుంది. పాఠాలు అర్థం కాకపోవడం లేదా తోటివారి వేగంతో సమానంగా పాఠ్యాంశాలను అనుసరించ లేకపోవడం కారణాలు కావొచ్చు. పిల్లల్లో చదువుపట్ల అనాసక్తి పెరుగుతున్నప్పుడు వారి ఉపాధ్యాయులను కలిసి మాట్లాడాలి. పిల్లల ప్రవర్తన, వారు తరగతిలో ఏకాగ్రతగా ఉంటూన్నరా లేదా వంటివన్నీ తెలుసుకోవాలి. అప్పుడే సరైన కారణాన్ని కనిపెట్టి, పరిష్కారాన్ని అందించవచ్చు. చదవడం, రాయడంలో సమస్య ఉందని తెలిస్తే ఇంటివద్ద సాధన చేయించాలి. వారితోపాటు కలిసి పాఠాలు చదవడం, రాయడానికి ఆసక్తిని పెంచేలా చేయడం వంటివి పిల్లలను తిరిగి చదువువైపు అడుగులేసేలా చేస్తాయి.

**వేరే మార్గంలో...** హోంవర్క్ చేయాలంటే కొందరు చిన్నారులకు కాసేపైనా ఒకచోట కూర్చోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు కోపాన్ని ప్రదర్శించ కూడదు. చదువు మాన్పించేస్తా అంటూ బెదిరింపు మాటలతో బాధపెట్ట కూడదు. ముందు వారిలో ఏకాగ్రత పెరిగేలా చేయడానికి కృషి చేయాలి. తోటపని చేయించడం, కథలు చదివి వినిపించడం వంటివి అలవరచాలి. రోజూ తమతో కలిసి చిన్న చిన్న వ్యాయామాలు చేయాలంటూ తల్లిదండ్రులు పిల్లలతో వర్కవుట్లు చేయాంచాలి. ఆడుతూ పాడుతూ చేసేవ్యాయా మాలను అలవాటు చేయాలి. వారి ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలి. సరదాగా మొదలు పెట్టినా.. ఇవన్నీ వారిలో క్రమేపీ ఏకాగ్రతను పెంచుతాయి. అలా చదువుకోవడానికి ఆసక్తినీ తెచ్చుకుంటారు. ❑

Government of India

# తెలంగాణ సమగ్రాభివృద్ధికి కట్టుబడిన మోదీ ప్రభుత్వం



## తెలంగాణాలో ₹8000 కోట్ల విలువ గల విద్యుత్తు, రైల్వేస్ మరియు ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులు జాతికి అంకితం, ప్రారంభోత్సవం మరియు శంకు స్థాపన

### జాతికి అంకితం

**ఎన్‌టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్**
యూనిట్-I (800 MW), సుమారు ఖర్చు : ₹6000 కోట్లు

- అత్యధిక సామర్థ్యం ~ 42 శాతంతో, అల్ట్రా-సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఆధారంగా పిట్‌హెడ్ ప్లాంట్. నిర్దిష్టమైన బొగ్గు వినియోగం మరియు $CO_2$ ఉద్గారాలు తగ్గింపు.
- 85% కేటాయింపుతో తెలంగాణా కోసం మొత్తం తక్కువ విద్యుత్తు వ్యయం.

**మనోహరాబాద్ - సిద్దిపేట కొత్త రైల్వే లైన్**
పొడవు : 76 కిమీ, సుమారు ఖర్చు : ₹1200 కోట్లు

- ప్రయాణికులు మరియు సరుకులు రెండిటి కోసం సురక్షితమైన, వేగవంతమైన మరియు చవకైన రవాణా విధానం ఏర్పాటు
- ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థికాభివృద్ధి, పర్యాటకం మరియు వ్యవసాయ-ఆర్థిక వ్యవస్థ పెంపుదల

**ధర్మాబాద్-మనోహరబాద్ మరియు మహబూబ్‌నగర్ - కర్నూలు మధ్య విద్యుద్దీకరణ**
పొడవు : 348 కిమీ, సుమారు ఖర్చు : ₹305 కోట్లు

- హైదరాబాద్ నుండి తిరుపతి, చెన్నై మరియు బెంగళూరు వంటి ముఖ్యమైన పట్టణాలకు ట్రాక్షన్ పవర్‌తో నిరంతరంగా రైల్ కనక్టివిటీ
- మెరుగుపరచబడిన సగటు వేగంతో పర్యావరణహితమైన రవాణా మార్గం.

### ప్రారంభోత్సవం

**సిద్ధిపేట - సికింద్రాబాద్ - సిద్ధిపేట రైలు సేవలు**

- రైలు కనక్టివిటీని శక్తివంతం చేయడం, ప్రజల అభిలాషలు నెరవేర్చడం
- రైలుతో మొదటిసారి మెదక్ మరియు సిద్ధిపేట జిల్లాలో కొత్త ప్రాంతాలను కలపడం

### శంకు స్థాపన

**తెలంగాణాలో 20 క్రిటికల్ కేర్ బ్లాక్స్**
50/100 పడకలు, సుమారు ఖర్చు : ₹516 కోట్లు

- పీఎం-ఏబీహెచ్ఐఎం ద్వారా ప్రజా ఆరోగ్య సదుపాయాలకు సంబంధించిన మౌళిక సదుపాయాల అభివృద్ధి
- జిల్లా స్థాయిలో రోగులకు క్రిటికల్ కేర్ సేవల లభ్యత

## శ్రీ నరేంద్ర మోదీ
**ప్రధాన మంత్రి**
గారి ద్వారా

**వీరి గౌరవ సమక్షంలో**

**డా. తమిళి సై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వేస్, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి

**శ్రీ ఆర్.కె. సింగ్**
కేంద్ర విద్యుత్తు, కొత్త మరియు పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి

**డా. మన్‌సుఖ్ మాండవియా**
కేంద్ర ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి

**శ్రీ జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

**మంగళవారం, 3 అక్టోబర్ 2023 మధ్యాహ్నం 1:00 గంటలకు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నిజామాబాద్, తెలంగాణ**





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Sy.No. 195-E, Edulapuram, Khammam- 507003. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2002/10685